


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 304 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ గురువారం 10 జూలై 2025 వెల : 5/-రూ॥
VOLUME : 11 ISSUE :304 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA THU 10 JULY 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## మంత్రులకు చంద్రబాబు వార్నింగ్



- మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి
- విపక్షాల తప్పుడు ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని ఆదేశం
- పనితీరు బాగోకపోతే కొత్తవారికి అవకాశం ఇస్తానని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**పనితీరు మెరుగుపరుచుకోకపోతే పదవులు ఉండవంటూ తన కేబినెట్ సహచరులకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టడంలో విఫలమైతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన మంత్రుల పనితీరుపై కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రస్తుత రాజకీయాలు కేవలం సబ్జెక్టు ఆధారంగా కాకుండా, ప్రచారాలపైనే ఎక్కువగా నడుస్తున్నాయని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రులు అన్ని విషయాలపై సకాలంలో స్పందించాలని గట్టిగా సూచించారు. “విపక్షాల తప్పుడు ప్రచారాలను ఎప్పటికప్పుడే తిప్పికొట్టకపోతే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుంది. మీరు సరిగా స్పందించకపోతే మీ స్థానంలో కొత్తవాళ్లు వస్తారు. ఇక మంత్రులు రోజులు లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది” అని ఆయన హెచ్చరించారు.వైసీపీ నాయకులు మహిళల పట్ల కూడా అసభ్యంగా మాట్లాడుతున్నారని, వారి నిజ స్వరూపాన్ని ప్రజల ముందు ఉంచాల్సిన బాధ్యత మంత్రులపై ఉందని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వానికి నష్టం కలిగించే ఏ చిన్న విషయాన్ని కూడా ఉపేక్షించవద్దని, ప్రజాక్షేత్రంలో వాస్తవాలను బలంగా వినిపించాలని ఆయన ఆదేశించారు.

## పోలీసులకు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన జగన్

- రైతుల పట్ల పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ జగన్
- ఎల్లకాలం ఇదే ప్రభుత్వం ఉండదని పోలీసులకు హెచ్చరిక
- రాబోయేది జగన్ ప్రభుత్వమనేది గుర్తుంచుకోవాలని వ్యాఖ్య

వివరాలు 2లో..



## రాజకీయాల నుంచి రిటైర్ అయ్యాక ఏం చేస్తానంటే?



- రాజకీయాల నుంచి వైదొలిగాక తన ప్రణాళిక చెప్పిన అమిత్ షా
- వేదాలు, ఉపనిషత్తులు చదువుతానన్న కేంద్ర మంత్రి
- ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెడతానని వెల్లడి
- రసాయన ఎరువులతో ఆరోగ్య సమస్యలని హెచ్చరిక
- హెూం శాఖ కన్నా సహకార శాఖే తనకు పెద్దదని వ్యాఖ్య

వివరాలు 2లో..

## పవన్ ను కలిసిన ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు



- జనసేన కార్యాలయంలో పవన్ ను కలిసిన మాధవ్
- మాధవ్ కు శుభాకాంక్షలు తెలిపిన పవన్
- కూటమి కార్యాచరణ, సమన్వయంపై కీలక చర్చలు

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు మాధవ్ భేటీ అయ్యారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయానికి మాధవ్ వెళ్లారు. ఈ సందర్భంగా మా ధవ్‌ను పవన్ శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీగానే కాకుండా, రెండు పార్టీల మధ్య రాజకీయ సమన్వయంపై చర్చించేందుకు వేదికగా నిలిచింది. ఈ సమావేశంలో ప్రధానంగా కూటమి ప్రభుత్వ కార్యాచరణ, ప్రభుత్వంలో భాగస్వామ్యం, భవిష్యత్ రాజకీయ

వివరాలు 2లో..

## రేషన్ బియ్యం అక్రమార్కులపై ఉక్కుపాదం: మంత్రి మనోహర్ కీలక ఆదేశాలు

- రాష్ట్రం నుంచి బియ్యం ఎగుమతులకు ఎలాంటి అభ్యంతరం లేదు
- రేషన్ బియ్యాన్ని కలిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- అక్రమార్కులపై పీడీ యాక్ట్, బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసులు నమోదు
- కాకినాడ, విశాఖ, నెల్లూరు పోర్టుల వద్ద 24/7 చెక్ పోస్టులతో నిఘా
- జాతీయ రహదారులపైనా తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశం
- విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ దాడులు పెంచాలని మంత్రి సూచన



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపనుంది. పేదల కోసం ఉద్దేశించిన సబ్సిడీ బియ్యాన్ని అక్రమంగా ఎగుమతి చేసే వారిపై పీడీ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ల కింద కఠిన కేసులు నమోదు చేయాలని

వివరాలు 2లో..

## చైనాతో కాదు, టిబెట్‌తోనే మాకు సరిహద్దు

అరుణాచల్ సీఎం పెమా ఖండు కీలక వ్యాఖ్యలు



- అరుణాచల్‌కు చైనాతో సరిహద్దు లేదన్న సీఎం పెమా ఖండు
- తమ సరిహద్దు టిబెట్‌తోనేనని వ్యాఖ్య
- టిబెట్‌ను చైనా బలవంతంగా ఆక్రమించుకుందని వెల్లడి

వివరాలు 2లో..

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్ట్

- ఐపీఎల్ టికెట్ల వివాదంలో హెచ్‌సీఏ అధ్యక్షుడు అరెస్ట్
- జగన్మోహనరావుతో పాటు మరొకరిని అదుపులోకి తీసుకున్న సీఐడీ
- గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలెత్తిన గొడవ
- విజిలెన్స్ నివేదిక ఆధారంగా సీఐడీ చర్యలు
- ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్లు నిర్ధారణ
- కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేయడంతో ముదిరిన వివాదం



**పెన్ పవర్ డెస్క్:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జగన్మోహనరావును సీఐడీ అధికారులు బుధవారం అరెస్ట్ చేశారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) ఫ్రాంచైజీతో టికెట్ల విషయంలో తలెత్తిన వివాదమే ఈ అరెస్టుకు దారితీసింది. ఆయనతో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు.గత ఐపీఎల్ సీజన్ సందర్భంగా హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం మధ్య టికెట్ల కేటాయింపుపై తీవ్ర విభేదాలు తలెత్తాయి. తమకు టికెట్లు కేటాయించలేదనే కారణంతో హెచ్‌సీఏ

వివరాలు 2లో..

## ముగ్గురు మూర్ఖులు జగన్ ను ఆపగలరా?

- కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్‌సీపీ నేత పేర్ని నాని తీవ్ర ఆగ్రహం
- జగన్ చిత్తూరు పర్యటనను అడ్డుకుంటున్నారని తీవ్ర ఆరోపణలు
- రైతుల కష్టాలు ప్రభుత్వానికి పట్టడం లేదని తీవ్ర విమర్శ



**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ పర్యట నల ను అడ్డుకోవ డానికి కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, కానీ “ముగ్గురు మూరు?లు కలిసి జగన్‌ను ఆపగల రా?” అని మాజీ మంత్రి పేర్ని నాని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. అరచే తిని అడ్డుపెట్టి సూర్యరశ్మిని ఆపడం ఎవరివల్లా

వివరాలు 2లో..

## ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు.. ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ కీలక భేటీ

- ఢిల్లీలో కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీతో సమావేశమైన డీకే శివకుమార్
- కర్ణాటక ముఖ్యమంత్రి మార్పుపై మళ్లీ ఊపందుకున్న ఊహాగానాలు
- ప్రియాంక గాంధీతో భేటీ అనంతరం మాట్లాడకుండా వెళ్లిన శివకుమార్
- త్వరలో అధిష్టానంతో సిద్ధరామయ్య కూడా భేటీ అయ్యే అవకాశం

**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటక రాజకీయాల్లో ము ఖ్యమంత్రి మార్పు అంశం మరోసారి చర్చనీ యాం శమైంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో సమావేశం కావడంతో

వివరాలు 2లో..



## వారిని కాల్చిపారేయండి షేక్ హసీనా ఆడియో లీక్.. బంగ్లాదేశ్‌లో కలకలం

- బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ఆడియో లీక్
- నిరసనకారులను కాల్చివేయాలని పోలీసులకు ఆదేశాలు
- గత ఏడాది రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నాటి ఘటన
- బీబీసీ పత్రాల ఆధారంగా వెలుగులోకి వచ్చిన ఉదంతం
- అల్లర్లలో 1400 మంది మృతి చెందారని ఐక్యరాజ్యసమితి అంచనా
- ప్రస్తుతం భారత్‌లో తలదాచుకుంటున్న షేక్ హసీనా



**పెన్ పవర్ డెస్క్:**బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు సంబంధించిన ఒక కీలకమైన ఆడియో లీక్ కావడంతో రాజకీయంగా పెను ప్రకం పనలు సృష్టిస్తోంది. ప్రభుత్వ ఉద్యోగాలలో రిజర్వేషన్లకు వ్యతిరేకం గా గత సంవత్సరం జరిగిన ఆందోళనల సమయంలో నిరసనకా రులపై కాల్పులు జరపాలని ఆమె స్వయంగా ఆదేశించినట్లు ఈ ఆడియోలో ఉంది. ఈ ఉదంతం ఇప్పుడు బంగ్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.బీబీసీకి చెందిన పత్రాలను ఉటంకిస్తూ పలు అంతర్జాతీయ మీడియా

వివరాలు 2లో..

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు



- శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకు యత్నిస్తున్నారన్న అచ్చెన్నాయుడు
- ఐదారు జిల్లాల నుంచి జనాలను తరలించడం ఎందుకని ప్రశ్న
- పథకం ప్రకారమే రోడ్లపై మామాడి పండ్లు పోశారని విమర్శ

**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ అధినేత జగన్ చేపడుతున్న పర్యటనలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలనే ఆలోచన జగన్‌కు లేదని, కేవలం రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేందుకే పక్కా ప్రణాళికతో యాత్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బుధవారం కేబినెట్ సమావేశం అనంతరం మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్‌తో కలిసి అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## మంత్రులూ ఇక రోజులు లెక్క పెట్టుకోండి.. చాలా టైం చూశా

మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక రోజులు లెక్కపెట్టుకోవాల్సిందేనని తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. మంత్రి పదవి చేపట్టి ఏడాది పూర్తయినప్పటికీ ఇంకా మంత్రుల పనితీరును మార్చుకోకుంటే ఎలా అని ప్రశ్నించారు. అసలు మంత్రులు ఏం చేస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉందని అసహనం వ్యక్తం చేశారు. విపక్షాలు చేస్తున్న విమర్శలకు సరైన కౌంటర్ ఇవ్వడంలో కూడా మంత్రులు విఫలమవుతున్నారని, వైసీపీ నేతలు మహిళ ఎమ్మెల్యేలను కించపర్చే విధంగా మాట్లాడినా స్పందించకుండా మౌనం పాటించడమేంటని కటువుగానే ప్రశ్నించారు. మీ స్థానంలో కొత్త వారు వస్తారని కూడా చంద్రబాబు హెచ్చరించారు.

**1995 నాటి సీఎంను చూస్తారని...**

ఇక తనలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారని, ఇప్పటి వరకూ పనితీరును మార్చుకుంటారేమోనని వెయిట్ చేశానని, కానీ కనీసం విపక్షాల విమర్శలకు సమాధానం చెప్పడంలో కానీ, ప్రభుత్వం ఏడాదిగా చేస్తున్న మంచి పనులను, సంక్షేమ కార్యక్రమాలను వివరించడంలో కానీ ఫెయిలయ్యారని మంత్రులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. గతంలో కాంగ్రెస్ తో పోరాటం అంటే సబ్జెక్ట్ పైనే ఉండేదని, ఇప్పుడు పూర్తిగా మారిపోయిందని, ప్రభుత్వం పై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎప్పటికప్పుడు కౌంటర్ ఇవ్వగలిగేతే మనగలుగుతామని గుర్తుంచుకోవాలని చంద్రబాబు సీరియస్ గానే వార్నింగ్ ఇచ్చినట్లుతెలిసింది. కొత్త వారిని మంత్రులుగా తీసుకు రావడం తనకు క్షణాల్లో పని అని, కానీ ఆ పరిస్థితి కొందరు తెచ్చుకునేలా ఉన్నారని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**వ్యవసాయశాఖపై...**

సరిగా తమకు అప్పగించిన శాఖలపై కనీసం సమీక్షలు నిర్వహించడం లేదని, కొందరు జిల్లాల పర్యటనలకు కూడా వెళ్లడం లేదని ఫైర్ అయ్యారు. విపక్ష నేత జగన్ మిర్చి, పొగాకు ఈరోజు మామిడి ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమయిందంటూ రోడ్డెక్కుతుంటే ఒక్కరూ మాట్లాడలేరా? ప్రభుత్వం రైతుల కోసం చేసిన పనిని ప్రజలకు వివరించలేరా? అని గట్టిగానే నిలదీసినట్లు తెలిసింది. వ్యవసాయ శాఖపైనే ఎక్కువగా విపక్షాలు విమర్శలు చేస్తున్నారని, ప్రతి ఒక్క మంత్రి సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. మంత్రులు పార్టీ కార్యకర్తలకు, నాయకులకు గౌరవం ఇవ్వాలని కూడా చంద్రబాబు అన్నారు. అలా చేయకుండా ఉంటే మంత్రులను కేబినెట్ నుంచి తొలగిస్తానని గట్టిగానే హెచ్చరికలు జారీ చేసినట్లు తెలిసింది.

# పోలీసులకు మరోసారి సీరియస్ వార్నింగ్ ఇచ్చిన జగన్

"ఎల్లకాలం ఇదే ప్రభుత్వం అధికారంలో ఉండదు. రేపు రాబోయేది జగన్ ప్రభుత్వం. ఈ విషయం గుర్తుంచుకోండి" అంటూ హెచ్చరికలు జారీ చేశారు. గిట్టుబాటు ధర లేక నష్టపోతున్న మామిడి రైతులను పరామర్శించేందుకు బుధవారం ఆయన చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా రైతుల పట్ల పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతుల తలలు పగలగొడతారా? 1,200 మందిని జైళ్లలో పెడతారా? అసలు రాష్ట్రంలో ఉంది పోలీసులా? రాక్షసులా?" అంటూ జగన్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. రైతులను రౌడీ షీటర్లలా పరిగణిస్తూ దురుసుగా ప్రవర్తించడం సరికాదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ ప్రలోభాలకు, ఇచ్చే లంచాలకు లొంగవద్దని పోలీసులకు హితవు పలికారు. "రేపు ఇదే చంద్రబాబు మిమ్మల్ని కూడా మోసం చేయొచ్చు. అప్పుడు మీ తరఫున పోరాటం చేయాల్సి వచ్చేది కూడా నేనే" అని జగన్ అన్నారు. కనీస మద్దతు ధర లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న మామిడి రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, వారి పక్షాన నిలబడతానని భరోసా ఇచ్చారు. జగన్ పర్యటనతో బంగారుపాళ్యంలో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది.

## రాజకీయాల నుంచి రిటైర్ అయ్యాక ఏం చేస్తానంటే?

రాజకీయ జీవితం నుంచి విరమణ పొందిన తర్వాత తాను ఏమి చేయాలనుకుంటున్నారో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. తన భవిష్యత్ ప్రణాళికలను వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ప్రజా జీవితానికి వీడ్కోలు పలికిన తర్వాత పూర్తి సమయం వేదాలు, ఉపనిషత్తుల అధ్యయనానికి కేటాయిస్తానని తెలిపారు. దీనితో పాటు ప్రకృతి వ్యవసాయంపై కూడా దృష్టి సారిస్తానని చెప్పారు. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలకు చెందిన సహకార సంఘాల మహిళలతో మాట్లాడుతూ ఆయన ఈ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రసాయన ఎరువులతో పండించే పంటల వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటోందని, అనేక రకాల అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి సేద్యం ద్వారా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని, అదే సమయంలో వ్యవసాయ ఉత్పాదకతను కూడా పెంచవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా సహకార శాఖ మంత్రిగా తన బాధ్యతల గురించి కూడా అమిత్ షా

మాట్లాడారు. తనకు హోం శాఖ అప్పగించినప్పుడు అందరూ అది కీలక శాఖ అన్నారని, కానీ సహకార శాఖ బాధ్యతలు స్వీకరించినప్పుడు హోం శాఖ కన్నా అదే పెద్ద శాఖ అని తాను భావించానని అన్నారు. దేశంలోని రైతులు, పేదలు, గ్రామాల సంక్షేమం కోసం ఈ శాఖ పనిచేస్తుండటమే దీనికి కారణమని ఆయన వివరించారు.

## చైనాతో కాదు, టిబెట్‌తోనే మాకు సరిహద్దు

అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండు, చైనాకు గట్టి షాకిచ్చేలా కీలక వ్యాఖ్యలు చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌కు చైనాతో అసలు సరిహద్దే లేదని, తమ రాష్ట్రానికి టిబెట్‌తో మాత్రమే సరిహద్దు ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదంపై కొత్త చర్చకు దారితీశాయి.

ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో పెమా ఖండు ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంటర్వ్యూలో భాగంగా, అరుణాచల్ ప్రదేశ్ చైనాతో 1200 కిలోమీటర్ల సరిహద్దును పంచుకుంటుందని విలేకరి ప్రస్తావించగా, సీఎం ఖండు వెంటనే కలగజేసుకున్నారు. "ఈ విషయంలో నేను మిమ్మల్ని సరిదిద్దాలి. మాకు చైనాతో కాదు, టిబెట్‌తో సరిహద్దు ఉంది" అని ఆయన వివరించారు. భారతదేశంలోని ఏ రాష్ట్రానికీ చైనాతో సరిహద్దు లేదని ఆయన అన్నారు. చారిత్రక అంశాలను ప్రస్తావిస్తూ, 1950లో చైనా టిబెట్‌ను బలవంతంగా ఆక్రమించుకుందని పెమా ఖండు గుర్తుచేశారు. "అధికారికంగా టిబెట్ ఇప్పుడు చైనా ఆధీనంలో ఉందని మాకు తెలుసు. కానీ వాస్తవానికి మా సరిహద్దు ఎప్పుడూ టిబెట్‌తోనే ఉండేది. అరుణాచల్ ప్రదేశ్ భూటాన్, మయన్మార్‌లతో పాటు టిబెట్‌తో అంతర్జాతీయ సరిహద్దులను పంచుకుంటోంది" అని ఆయన తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగంలోని దక్షిణ టిబెట్ (జాంగ్నాన్) అని చైనా చాలాకాలంగా వాదిస్తోంది. తమ మ్యాపుల్లో కూడా చూపిస్తూ వివాదాన్ని రాజేస్తోంది. అయితే, చైనా వాదనలను భారత్ ఎప్పటికప్పుడు తీవ్రంగా ఖండిస్తూ వస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమని తేల్చి చెబుతోంది. ఈ నేపథ్యంలో పెమా ఖండు చేసిన వ్యాఖ్యలు చైనా వాదనను మరింత బలహీనపరిచేలా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

## రేషన్ బియ్యం అక్రమార్కులపై ఉక్కుపాదం: మంత్రి మనోహర్ కీలక ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. అయితే, నిబంధనలు పాటిస్తూ చేసే చట్టబద్ధమైన బియ్యం ఎగుమతులకు తమ ప్రభుత్వం వ్యతిరేకం కాదని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ ఉన్నతాధికారులతో మంత్రి మనోహర్ ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎగుమతి చేసే బియ్యంలో ఎట్టి పరిస్థితుల్లోనూ పీడీఎస్ బియ్యం కలవకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తేల్చిచెప్పారు.

రేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు రాష్ట్రంలోని కీలకమైన కాకినాడ, విశాఖపట్నం, కృష్ణపట్నం (నెల్లూరు) పోర్టుల వద్ద 24/7 పనిచేసేలా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. అవసరాన్ని బట్టి మరిన్ని చెక్‌పోస్టులను పెంచాలని సూచించారు.

కాకినాడ పోర్టులో నియంత్రణ మెరుగ్గా ఉందని, ఇదే తరహా పటిష్టమైన నిఘాను విశాఖ, నెల్లూరు పోర్టుల వద్ద కూడా అమలు చేయాలన్నారు. జాతీయ రహదారులపై కూడా అనుమానం ఉన్నచోట తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేసి నిఘా ముమ్మరం చేయాలని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమ రవాణాపై ఇప్పటికే కేసులు నమోదవుతున్నాయని అధికారులు మంత్రికి వివరించారు. కాకినాడ జిల్లాలో 85, విశాఖపట్నంలో 92, నెల్లూరు జిల్లాలో 62 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వీటిలో పోర్టు ప్రాంతాలకు సంబంధించిన కేసులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.

## హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు అరెస్ట్

- మొదటి పేజీ తరువాయి

అధికారులు సన్‌రైజర్స్‌కు చెందిన కార్పొరేట్ బాక్స్‌కు తాళం వేయడం వివాదాస్పదమైంది. హెచ్‌సీఏ వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం హైదరాబాద్ నుంచి తమ ఫ్రాంచైజీని తరలిస్తామని హెచ్చరించింది. ఈ క్రమంలోనే హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావుపై తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేసింది. విచారణ జరిపిన విజిలెన్స్ అధికారులు, జగన్మోహనరావు ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యంపై ఒత్తిడి తెచ్చినట్లు తమ నివేదికలో నిర్ధారించారు. ఆ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేసిన సీఐడీ, తాజాగా జగన్మోహనరావును అరెస్ట్ చేసి విచారణ చేపట్టింది.

## ముగ్గురు మూర్ఖులు జగన్ ను ఆపగలరా?

- మొదటి పేజీ తరువాయి

కాదని, అలాగే జగన్‌ను కూడా ఎవరూ నిలువరించలేరని ఆయన వ్యాఖ్యానించారు. జగన్ చిత్తూరు పర్యటన ఖరారవ్వగానే ప్రభుత్వం భయపడిపోయిందని పేర్ని నాని ఎద్దేవా చేశారు. "జగన్ వస్తున్నారని తెలిసి మార్కెట్ యార్డును మూసివేయించారు. పంట కొనే వ్యాపారులను, రైతులను రావొద్దని అడ్డుకున్నారు. ఇది ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనం" అని ఆయన అన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర కష్టాల్లో ఉంటే, వారి గోడు వినే నాథుడే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

"164 సీట్లు గెలిచామని జబ్బలు చరుచుకుంటున్న కూటమి నేతలు, ప్రజల సొమ్ముతో హెలికాప్టర్లలో తిరుగుతూ సోకులు చేసుకుంటున్నారు. కానీ ధాన్యం, పెసలు, మినుముల రైతులకు గిట్టుబాటు ధర దొరక్క అల్లాడుతుంటే పట్టించుకోవడం లేదు. ఇది రాష్ట్రానికి పట్టిన దరిద్రం" అని నాని విమర్శించారు. మామిడి రైతులను పరామర్శించేందుకు జగన్ వస్తానని చెప్పేంతవరకు ప్రభుత్వానికి స్పృహే లేదని అన్నారు. తాము 3.5 లక్షల టన్నుల మామిడి కొన్నామని, సబ్సిడీ ఇచ్చామని ప్రభుత్వం చెబుతున్న మాటలన్నీ అబద్ధాలని, ఒక్క రైతుకైనా లబ్ధి చేకూరినట్లు నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. మీకు నిజంగా చేతనైతే మామిడికి గిట్టుబాటు ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

## వారిని కాల్చిపారేయండి షేక్ హసీనా ఆడియో లీక్.. బంగ్లాదేశ్‌లో కలకలం

- మొదటి పేజీ తరువాయి

సంస్థలు ఈ వార్తను ప్రచురించాయి. దీని ప్రకారం, గత సంవత్సరం జులై 18న ఢాకాలోని తన అధికార నివాసం 'గణభబన్' నుంచి ఒక ఉన్నత పోలీస్ అధికారికి హసీనా ఫోన్‌లో ఈ ఆదేశాలు జారీ చేశారు. "నిరసనకారులను అణచివేయడానికి ప్రాణాంతక ఆయుధాలు వాడండి. వాళ్లు ఎక్కడ కనిపిస్తే అక్కడ కాల్చేయండి" అని ఆమె ఆదేశించారు. ఈ ఆదేశాలు జారీ అయిన కొద్ది గంటలకే పోలీసులు నిరసనకారులపై బలప్రయోగం చేసినట్లు బీబీసీ నివేదిక వెల్లడించింది. కాగా, బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనలు హింసాత్మకంగా మారి తీవ్ర అల్లర్లకు దారితీశాయి. ఈ ఘర్షణల్లో సుమారు 1,400 మంది మరణించినట్లు ఐక్యరాజ్యసమితి అంచనా వేసింది. ఈ నిరసనలు తీవ్రరూపం దాల్చడంతో హసీనా ప్రభుత్వం కుప్పకూలింది. అనంతరం ఆమె దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ప్రస్తుతం మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం హసీనాను తిరిగి దేశానికి రప్పించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఆమెపై బంగ్లాదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదయ్యాయి. కోర్టు ధిక్కరణ కేసులో అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ ఆమెకు ఆరు నెలల జైలు శిక్ష విధించడం కూడా గమనార్హం.

## పవన్ ను కలిసిన ఏపీ బీజేపీ నూతన అధ్యక్షుడు

- మొదటి పేజీ తరువాయి

వ్యూహాలపై ఇరువురు నేతలు చర్చించారు. ముఖ్యంగా, మిత్రపక్షాలైన జనసేన, టీడీపీ, బీజేపీల మధ్య మరింత సమన్వయం పెంచుకోవడమే లక్ష్యంగా వీరి మధ్య చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

కాగా, అంతకుముందు విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాధవ్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించారు. ఈ పదవికి ఆయన ఒక్కరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. గతంలో బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, శాసనమండలిలో బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసిన మాధవ్‌కు ఆర్‌ఎస్‌ఎస్, బీజేవైఎంలో పనిచేసిన సుదీర్ఘ అనుభవం ఉంది.

## పక్కా ప్రణాళికతోనే జగన్ పర్యటనలు చేస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

జగన్ పర్యటనలు సినిమా సెట్టింగుల్లా ఉన్నాయని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. "పరామర్శకు వెళ్తే రైతులను కలిసి మాట్లాడాలి కానీ, ఐదారు జిల్లాల నుంచి జనాన్ని తరలించడం ఎందుకు? ముందుగా వేసుకున్న పథకం ప్రకారమే రోడ్లపై మామిడి పండ్లను పోశారు. ఇది క్రిమినల్ మైండ్‌తో చేసే పని" అని మండిపడ్డారు. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి చర్యలతో సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నించారు.

తోతాపురి మామిడి రైతుల సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించిందని అచ్చెన్నాయుడు తెలిపారు. ఈసారి 7 లక్షల మెట్రిక్ టన్నుల బంపర్ క్రాప్ రావడం, పల్ప్ పరిశ్రమల వద్ద గతేడాది నిల్వలు ఉండటంతో ధర పడిపోయిందన్నారు. ఈ నేపథ్యంలో, పరిశ్రమలతో మాట్లాడి కిలో మామిడిని రూ.8కి కొనేలా ఒప్పించామని, ప్రభుత్వం తరఫున కిలోకు రూ.4 చొప్పున సాయం అందిస్తున్నామని వివరించారు. ఇప్పటికే అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో కొనుగోళ్లు జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం రైతులను ఆదుకుంటున్న తర్వాత కూడా జగన్ పర్యటనలు చేయడం వెనుక దురుద్దేశం ఉందని అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలన్నదే ఆయన లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు.

## ముఖ్యమంత్రి మార్పు ఊహాగానాలు.. ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ కీలక భేటీ

- మొదటి పేజీ తరువాయి

ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరినట్లయింది. ముఖ్యమంత్రి పదవి విషయంలో గత కొంతకాలంగా కొనసాగుతున్న ఉత్కంఠ ఈ భేటీతో తారాస్థాయికి చేరింది.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కర్ణాటకలో ముఖ్యమంత్రి పదవిపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య ఒప్పందం జరిగిందనే ప్రచారం బలంగా ఉంది. దీని ప్రకారం, తొలి రెండున్నరేళ్లు సిద్ధరామయ్య, ఆ తర్వాత మిగిలిన కాలానికి డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ఒప్పందం ప్రకారమే త్వరలో డీకే ముఖ్యమంత్రి అవుతారని ఆయన వర్గం ఎమ్మెల్యేలు, మద్దతుదారులు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కావాలనే తన ఆశను శివకుమార్ కూడా దాచుకోవడం లేదు. ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ, "పదవిని ఆశించడంలో తప్పేముంది?" అంటూ తన మనసులోని మాటను పరోక్షంగా బయటపెట్టారు. అయితే, ప్రస్తుత ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాత్రం తాను ఐదేళ్ల పూర్తికాలం పదవిలో కొనసాగుతానని ధీమాగా చెబుతున్నారు. ఈ రాజకీయ పరిణామాల నేపథ్యంలో ప్రియాంక గాంధీతో డీకే శివకుమార్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడేందుకు నిరాకరించారు. త్వరలోనే ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా కాంగ్రెస్ అధిష్టానంతో సమావేశమయ్యే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

## జనసేనలో చేరుతున్నారనే వార్తలపై వైసీపీ నేత జక్కంపూడి క్లారిటీ

తమ కుటుంబం జనసేన పార్టీలో చేరుతోందంటూ జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని రాజానగరం మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత జక్కంపూడి రాజా స్పష్టం చేశారు. తాము జగన్ వెంటే నడుస్తామని తేల్చిచెప్పారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ పదవిలో ఉండి కూడా బాధ్యతలు నిర్వర్తించకుండా సినిమాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. పదవిలో లేకపోయినా తాము నిత్యం ప్రజల మధ్యే ఉంటున్నామని అన్నారు. "ఎన్నికల ముందు ఒక మహిళకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేసిన పవన్, ఇప్పుడు రాష్ట్రంలో ఎంతోమంది మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా ఎందుకు మౌనంగా ఉన్నారు?" అని ఆయన నిలదీశారు. కొందరు జనసేన సైకో ఫ్యాన్స్ తమపై పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, రాజకీయంగా గుర్తింపు కోసమే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. సినిమాలు, రాజకీయాలు వేర్వేరని, తమ కుటుంబానికి మెగాస్టార్ చిరంజీవిపై ఎనలేని అభిమానం ఉందని జక్కంపూడి రాజా స్పష్టం చేశారు. తమ తమ్ముడి వివాహానికి ఆహ్వానించేందుకు వెళ్లినప్పుడు, జక్కంపూడి కుటుంబం రాజకీయాల్లో ఉండాలని చిరంజీవి ఆకాంక్షించారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఇదే సమావేశంలో, ఆంధ్ర పేపర్ మిల్లు కార్మికుల సమస్యలను కూడా ఆయన ప్రస్తావించారు. జులై 14వ తేదీలోగా కార్మికుల డిమాండ్లు పరిష్కరించకపోతే, తాను గానీ, తన తల్లి గానీ ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఎన్నికల ముందు హామీలిచ్చిన మంత్రి కందుల దుర్గేశ్, ఎంపీ పురందేశ్వరి, ఇతర ఎమ్మెల్యేలు ఇప్పుడు ముఖం చాటేశారని ఆయన ఆరోపించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూ॥ గోదావరి । ప॥ గోదావరి । ఏలూరు

# బాలికల రక్షణ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ



- జగ్గంపేట సిఐ, వై.ఆర్.కె.శ్రీనివాస్

**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 9 :** బాలికల రక్షణ పట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా, డ్రగ్స్ వద్దన్నదే ప్రభుత్వం నినాదం అని జగ్గంపేట సిఐ వైఆర్కె శ్రీనివాస్ అన్నారు. జిల్లా ఎస్పీ, జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు బుధవారం కిర్లంపూడి మండలం బూరుగుపూడి, సోమవరం,సింహాద్రిపురం, వీరవరం, పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు, ఈగల్ క్లబ్ సభ్యులు, సిబ్బందితో మాట్లాడారు. విద్యా సంస్థలకు 100 మీటర్ల లోపు పొగాకు ఉత్పత్తులను అమ్మడం గాని, వాడకం గాని నిషేధమన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పాఠశాలలోనూ, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఈగల క్లబ్బులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్,బాలికల రక్షణ, భద్రత విషయాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితో ఫోటో ఆయా పాఠశాలల, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

# పంట పొలాల్లో మృతికి బీజం...!





ఎపిసోడ్-1

- "పంట పొలాల్లో మృతికి బీజం.. కోడి వ్యర్థాలతో కలుషితమైన చెరువులు!"
- పంటలకు పుట్టిన నేల.. వ్యర్థాల నరకంగా! ఈ పరిస్థితి ఎవరి భద్రతా లోపం?
- ప్రజల ప్రాణాలు పోతుంటేనూ నిబంధనలు ఎందుకు పక్కన పెట్టారు?
- వ్యవసాయ భూములు ఇలా వ్యర్థాల కేంద్రాలుగా మారడాన్ని ఎందుకు నిరోధించలేకపోతున్నారు?

పెన్ పవర్ ప్రత్యేకం EXCLUSIVE

**స్టేట్ బ్యూరో పెన్ పవర్ దేవరాపల్లి/ తూర్పుగోదావరి జిల్లా, జూలై 8 :** తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి టోల్‌గేట్‌కి కూతవేటు దూరంలో హైవే పక్కనే ఓ మర్మరింత దాచిన చెరువు. అక్కడి చెరువుల్లో ఇప్పుడు నీరు కన్నా ఎక్కువగా కనిపించేది కోడి వ్యర్థాలు, వ్యర్థ మాంసం, అవశేషాలు.

ఎప్పటినుంచో పచ్చని పంటలు పండే పొలాల్లో ఒక రైతు ధన దాహానికి బానిసై పొలాన్ని చేపల చెరువుగా మార్చి పెట్టాడు. మొదటికి "సరే" అనుకున్నా నేడు అతని ధన దాహం ఊబిలో కూరుకుపోయింది పక్కన ఉన్న రైతుల జీవితం కూడా. వ్యతిరేక గ్రామాలు.. ప్రాణాల పైనే వ్యాపారం!

యదేచ్ఛగా కొందరు వ్యాపారులు కోడి వ్యర్థాలను చెరువుల్లో కలుపుతూ, అనుచితంగా ధనకాంక్షను ఆస్వాదిస్తున్నారు. ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. పక్క పట్టణాల నుంచి కూడా వ్యర్థాలు బోలెడన్ని చెరువులకు చేరుతున్నాయి.

సత్యమేంటంటే ఇదంతా అధికారులు చూస్తూనే ఉన్నారు! అయినా ఏమీ అనలేదు ఎందుకంటే పేపర్ మీదే వారి ప్రగల్భాలు... రియాల్టీలో వారు సత్య దూరం పక్క పంట పొలాల్లోకి వ్యర్థ జలాల ప్రవాహం! చెరువుల్లోని వ్యర్థ జలాలు ఇప్పుడు పక్కనున్న పంట పొలాల్లోకి ప్రవహిస్తున్నాయి. వారి పంటలకు ఈ నీరు ముప్పుగా మారుతోంది. భూమిలోకి రుగ్మతలు మురుగు నీటిలా చేరుతున్నాయి. పంటలు పండుతాయో లేదో అంతస్తరం ప్రశ్న. ఆ పంటలు తిన్నవారు ఏమవుతారోనని రైతులే భయపడిపోతున్నారు. అక్కడ రైతుల గుండెల్లో మాట.. "మా పొలం మా దేవుడు... కానీ ఇప్పుడు మా చేతిలో ఏముంది? వాసనతో ఊపిరి తీసుకోవడమే బాధ. భూమి బాగుందా, మట్టిలో విషం కలుస్తుందా? ఎవరికైనా పట్టాదా?" అంటూ కొందరు రైతులు ఆవేదనతో వ్యక్తం చేశారు.

ఎపిసోడ్ 2లో..
ఇంత జరుగుతున్న అధికారులు ఎందుకు స్పందించట్లేదు

# రాష్ట్రంలో ప్రజా రంజక పాలన నడుస్తుంది



**అమలాపురం/మల్కిపురం పెన్ పవర్, జులై 9 :** రాష్ట్రంలో ప్రజా రంజిక పాలన నడుస్తుందని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, ఉభయ గోదావరి జిల్లాల శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ అన్నారు. దిండి, విశ్వేశ్వరాయపురం గ్రామాలలో జరిగిన సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో హరీష్ మాధుర్, రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి బాటలో నడుస్తుందని, ఎన్నికల హామీ మేరకు ఇచ్చిన వాగ్దానాలు మాట తప్పకుండా ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేస్తుందని, రానున్న రోజుల్లో ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి ప్రజామన్నలను పొందడానికి ఎన్ డి ఏ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వంలో అధ్వానంగా మారిన రోడ్లన్నీ కొత్తగా పునర్ నిర్మించు కోవడం, ఒక వైపు పోలవరం, మరో వైపు అమరావతి అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో చిటికెల రామ్మోహన్ రావు, సెంట్రల్ డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, సర్పంచ్ పుదునూరి శీను రాజు, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, చాగంటి స్వామి, బోళ్ల వెంకటరమణ, చెల్లుబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# కాజులూరు మండలంలో సహకార సంఘాల సారధులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

## ప్రమాణస్వీకారానికి సిద్ధమవుతున్న కొత్త చైర్‌పర్సన్లు

**కాజులూరు, పెన్ పవర్, జూలై 9 :** కాజులూరు మండల పరిధిలోని పలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పిఎసిఎస్) త్రిసభ్య కమిటీలను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. గత 12 ఏళ్లుగా ఈ సంఘాలలో ఎన్నికలు జరగకపోవడంతో స్థానిక కూటమి నాయకులు, రైతు సంఘాలు, ప్రజాప్రతినిధులు దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ అభివృద్ధికి గ్రీన్ సిగ్నల్ లభించడంతో మండలవ్యాప్తంగా ఉత్సాహ వాతావరణం నెలకొంది.

ఈ నేపథ్యంలో ఆయా సొసైటీల చైర్‌పర్సన్లు త్వరలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ నియామకాల నేపథ్యంలో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నియమితులైన చైర్‌పర్సన్ల జాబితా క్రింది విధంగా ఉంది:

1. ఆర్యవటం–కోట తాతబ్బాయి
2. దుగ్గుదూరు–ఎలా తని బాబు
3. గొల్లపాలెం–అంగర కృష్ణ
4. జగన్నాథగిరి–కొండమురు సత్యనారాయణ
5. కాజులూరు–ఏళ్ల వెంకటరమణ
6. పెనుమల్ల–కొల్లు వెంకటేశ్వరరావు
7. కోలంక–బోండా వెంకట నరసింహనాయుడు
8. తణుకువాడ–పితాని సతీష్ కుమార్
9. మంజేరు–గండి ధనరాజు
10. పల్లిపాలెం–కాల నరసింహమూర్తి

ఈ నియామకాల నేపథ్యంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం గారి చొరవతో కూటమి నేతలకు ఈ గౌరవం లభించిందని అభిప్రాయపడ్డారు. ఈ నియామకాల ద్వారా సహకార రంగం మరింత బలోపేతమవుతుందన్న ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ నాయకులు చంద్రు వీర్రాజు చౌదరి, పెంకె అప్పారావు, దడాల నాగార్జున, మోకన వాడపల్లి, సలాది సాయి బాబు, మాజీ సర్పంచ్ వను వీరబ్రహ్మం, పేపకాయల బాబ్జి, డాక్టర్ బాబు, రెడ్డి శేషారావు, సలాది వీరబాబు, చోడిశెట్టి శ్రీను తదితరులు స్పందిస్తూ ు "కొత్తగా నియమితులైన చైర్‌పర్సన్లు, పాలకవర్గ సభ్యులు రైతులకు అండగా ఉండాలి, సహకార సంఘాలను అభివృద్ధి పథంలో నడిపించాలి" అని ఆకాంక్షించారు. త్వరలో చైర్‌పర్సన్లు ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో మండలంలో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమం రైతు సంక్షేమానికి కొత్త దిశగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# జిల్లా వ్యాప్తంగా మెగా పీటీఎం విజయవంతం చేయాలి

- కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ, పెన్ పవర్, జూలై 9 :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10న జిల్లావ్యాప్తంగా జరిగే మెగా పీటీఎం 2.0 (తల్లిదండ్రులు - ఉపాధ్యాయుల సమావేశం)ను ప్రతి ఒక్క తల్లిదండ్రి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.జిల్లాలో ఉన్న 1260 ప్రభుత్వ, 596 ప్రైవేటు, 20 ఎయిడెడ్ పాఠశాలలు కలిపి 1876 పాఠశాలల్లో సుమారు 2.78 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని, అలాగే 141 జూనియర్ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థల్లో మరో 45,344 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని వివరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్ టీచర్ అసోసియేషన్ల సమన్వయంతో మెగా పీటీఎం ఉత్సాహంగా నిర్వహించేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల విద్యాధికారులను పర్యవేక్షణ బాధ్యతలకు నియమించామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల విద్యా ప్రగతితో పాటు ఆరోగ్య పరిస్థితి వివరించడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో సమావేశమవు తారని చెప్పారు.పచ్చదనం ప్రోత్సాహం కోసం ప్రతి విద్యార్థి తల్లి పేరుతో ఒక మొక్క నాటే "ఏక్ పెడ్ మా కేనామ్" కార్యక్రమాన్ని కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం అందించిన యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ అవార్డులు

## ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్



**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** విజయవాడ తుమ్మల పల్లి కళాక్షేత్రం లో రెడ్ క్రాస్ సొసైటీ యాన్యువల్ జనరల్ మీటింగ్ జరిగింది. ఈ మీటింగ్‌కు ముఖ్య అతిధి గా రాష్ట్ర గవర్నర్ హాజరై నారు. ముక్కంటి ఆర్‌డిఓ కొత్తపేట, డా. బిఆర్ అంబెడ్కర్ కోనసీమ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్, ఇండియాన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ గవర్నర్ నాజిర్ చేతుల మీదుగా అవార్డు అందుకు న్నారు. ఈ కార్యక్రములో డా బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కోరుకొండ సత్యనారాయణ ( ఢిల్లీ నారాయణ ), వైస్ చైర్మన్ పిన్నమరాజు వెంకటపతిరాజు, ట్రెజరర్ ముదునూరి సతీష్ రాజు, రాజోలు, గన్నవరం సమన్వయకర్త జంపన బుజ్జి రాజు,జాయింట్ ట్రెజరర్ జల్లి సుజాత, జాయింట్ సెక్రటరీ బోనం రాజ, యం సి మెంబెర్ మధు రాజు, డాక్టర్ శర్మ, ఫీల్డ్ కోర్డినేటర్ రత్న ప్రసాద్ పాల్గొన్నారు.

# పలు శాఖకల అధికారులతో ఎస్పీ సమన్వయ సమావేశం




**అమలాపురం, పెన్ పవర్ జూలై 09 :** జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఆఫర్లి క్రైమ్ మీటింగ్ ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.కృష్ణారావు నిర్వహించారు. ఇందులో భాగంగా కోనసీమ జిల్లా పోలీసు యంత్రాంగం నేర పరిశోధన, ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు, బాధితులకు సత్వర న్యాయం వంటి ప్రధాన విషయాలలో సత్వర ఫలితాలను పొందుటకు, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్ల వారిని పోలీస్ డిపార్ట్మెంట్‌తో సమన్వయంగా పనిచేయడం కొరకు జిల్లాలోని వివిధ డిపార్ట్మెంట్ ల అధికారులతో సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీసు వారు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి వాటి పరిష్కారానికి గల మార్గాలపై దిశా నిర్దేశాలను ఏర్పరచుకోవడం జరిగింది. వీటిలో ముఖ్యంగా సరిహద్దు తగాదాలపై రెవెన్యూ అధికారుల తోనూ, రోడ్డు ప్రమాదాల నివారణపై జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారులతోనూ, బాలికలు, మహిళల భద్రతా విషయాలపై సోషల్ వెల్ఫేర్ వారితోనూ చర్చించి భవిష్యత్తులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి పాటించవలసిన విధివిధానాల గురించి చర్చించడం జరిగింది.వీటితోపాటు జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్, ఏపిపిలతో పోలీసు వారు కేసుల విషయాలలో కోర్టులో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, కేసులు త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు మేలు చేయుటకు, సత్వర న్యాయం జరుగుటకు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి.కృష్ణారావుతో పాటు అదనపు ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి.ప్రసాద్ , సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు, రెవిన్యూ డిపార్ట్మెంట్ నుంచి జిల్లా రెవెన్యూ అధికారి బి. రాజ కుమారి, జిల్లా రవాణా అధికారి డి.శ్రీనివాసరావు, డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ ఎన్.పార్థసారధి,డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ సలీం భాష, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కే.డి.వి. ప్రసాద్, జిల్లా సోషల్ వెల్ఫేర్ అండ్ ఎంపవర్మెంట్ ఆఫీసర్ పి.జ్యోతిలక్ష్మి దేవి, జిల్లా హైవే అథారిటీస్ నుండి ఏ.ఈ. ఎన్.వెంకటరమణ, డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ఎం.దుర్గారావు దొర, అడిషనల్ పీపీ ఎంవీఎస్ ప్రకాశరావు, రామచంద్రాపురం కే.రాధాకృష్ణ, రాజమండ్రి వారు హాజరవ్వగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల, ఎస్‌హెచ్‌ఓలు వర్చువల్‌గా హాజరై పాల్గొన్నారు.



# నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేసేవరకూ పోరాటం

- ఎఐటియుసి, సిఐటియుసి నేతల పిలుపు







**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9 :** కార్మిక హక్కులను హరిస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసేవరకూ కార్మిక వర్గం పోరాటం కొనసాగిస్తుందని ఎఐటియుసి, సిఐటియుసి నేతలు హెచ్చరించారు. ఎఐటియుసి, సిఐటియు అనుబంధ కార్మిక సంఘాల సభ్యులు సమ్మెలో పాల్గొని పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ బోర్డు ఎస్వీ రంగారావు సెంటర్‌లో బహిరంగ సభ జరిగింది. ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి.సోమసుందర్ మాట్లాడు తూ బ్రిటిష్ కాలంలోనే ఎఐటియుసి ఆధ్వర్యంలో పోరాడి సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం రద్దు చేయడం దారుణమన్నారు. కార్మికులను వెట్టి చాకిరీ చేయించే విధానాలు అమలు చేయడం దుర్మార్గమని సోమసుందర్ అన్నారు. పరిస్తితులను మరింతగా దిగజార్చే విధంగా లేబర్ కోడ్ లు ఉన్నాయని, వాటిని రద్దు చేసేవరకూ పోరాడతామని సోమసుందర్ అన్నారు. ఎఐటియుసి ఏరియా కమిటీ అధ్యక్షుడు ఓసూరి వీర్రాజు, ఏరియా కమిటీ కార్యదర్శి మందలపర్తి హరీష్ మాట్లాడుతూ లేబర్ కోడ్ లు పార్లమెంటులో ఆమోదం పొంది, లేబర్ కోడ్ లు అన్నీ యధాతథంగా అమలు జరిగితే కేజీఎఫ్ సినిమాలో వెట్టి కార్మికుల మాదిరి తయారవుతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ కార్మికులను కార్పొరేట్ కంపెనీల బానిసలుగా మార్చే ప్రయత్నాలను ప్రతిఘటించి పోరాడాలని పిలుపు ఇచ్చారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, భవననిర్మాణ కార్మికసంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పథకాలు వెంటనే అమలు చేయాలని కోరారు. జిల్లా రైతుసంఘం నాయకులు బండారు శ్రీనివాస్, ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అత్తిలి బాబీ, మానవ హక్కుల వేదిక నాయకులు మెరిపో జాన్ రాజు తదితరులు మాట్లాడారు. అనంతరం వందలాది మంది కార్మికులు పట్టణ ప్రధానవీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. ఎస్వీ రంగారావు సెంటర్ నుండి బయలుదేరిన ర్యాలీ గొల్లగూడెం, ఆర్టీసీ డిపో, తాలుకా ఆఫీసు కూడలి, ఎన్టీయార్ చౌక్ , ఓవర్ బ్రిడ్జి మీదుగా పోలీస్ ఐలాండ్ వరకూ కొనసాగింది. కార్మిక చట్టాలు అమలయ్యే వరకు పోరాటాలు చేయాలని సిఐటియు రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల కృష్ణ మూర్తి గ్రౌండ్లో సమ్మె చేశారు. భారీ బహిరంగ సభకు జవ్వాది శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సభకు స్థానిక యూనియన్‌ల సభ్యులు, మున్సిపల్ కార్మికులు, ఆశా,అంగన్వాడీ,మిడ్డేమిల్స్,3ఎఫ్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అనంతరం గ్రౌండ్ నుండి గొల్లగూడెం సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. లిఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర నాయకులు మంతెన సీతారాం హాజరై మాట్లాడుతూ పోరాటాలు ద్వారా అనేక చట్టాలు పోరాడి సాధించు కున్నామని,ఈ చట్టాలను మోడీ బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్ల రూపంలో తీసేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో 1862 లో హౌరాలో రైల్వే కార్మికులు 8 గంటలు పనిదినం కోసం సమ్మె చేసి విజయం సాధించారని గుర్తుచేశారు. కార్మికులు, రైతులు, ఉద్యోగులు, వ్యవసాయ కార్మికులు రోడ్లు పైకి వచ్చి భారాలు వేసినా, హక్కులు తీసేసినా పోరాటాలు చేసి ఫలితాలు సాధింస్తున్నారని ఆయన అన్నారు. సిఐటియు జిల్లా నాయకులు చింతకాయల బాబూరావు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడీ చేయడం ద్వారానే పెట్టుబడిదారులకు సంపద పెరుగుతుందని తెలిపారు. దేశంలో పరిపాలన చేస్తున్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు, చట్టాలు పై దాడి చేస్తుందని,ఈ విధానాలను వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను 4 కోడ్లు గా కుదించి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఉన్న విద్యుత్, విద్య వంటి వాటిని కేంద్రం స్వాధీనం చేసుకుని ప్రజలపై భారాలు వేస్తున్నార ని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని లేని పక్షంలో దశలవారీగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తగు బుద్ది చెబుతామని హెచ్చరించారు.

# మినీ ఫిషింగ్ హార్బర్‌పై సమీక్ష : కలెక్టర్ మహేష్ కుమార్





**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ పూర్తిస్థాయి నిర్వహణ కొరకు మౌలిక వసతులను కల్పించాలని, రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధ్యక్షతన మినీ ఫిషింగ్ హార్బర్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి హార్బర్లో పూర్తిస్థాయి వసతులు గూర్చి సమీక్షించారు.ఈ సందర్భంగా రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ రిటైర్డ్ ఐఏఎస్ వారు పలు సమస్యలను కమిటీ దృష్టికి తెచ్చారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ సుమారు రూ.30 కోట్ల అంచనా వ్యయం తో చేపట్టిన ఈ మినీ హార్బర్ ప్రాజెక్టు రూ.23 కోట్లు పనులు నిర్వహించి 2023లో అప్పగించడం జరిగిందని తెలిపారు.మిగిలిన రూ.7 కోట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా త్రాగునీరు అప్రోచ్ రోడ్లు మౌలిక సదుపాయా లు కల్పన జరగాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు. అప్పట్లో ఏడు కోట్లు నిధులు సకాలంలో వినియోగించని కారణంగా వేరే పనులకు వినియోగించారని ఆయన స్పష్టం చేశారు. జల వనరుల శాఖ ద్వారా టెండర్లు పిలిచి చేపట్టిన ఈ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయన్నారు. ప్రస్తుతం నిత్యం ఈ హార్బర్ నందు 70 పడవ లు చేపల ఉత్పత్తులను దిగు మతి చేస్తున్నాయన్నారు.దీనికి పూర్తిస్థాయిలో వసతులు కల్పించిన యెడల రోజువారి సుమారు 200 పడవలు రాకపోక లు సాగించి అధిక చేపల ఉత్పత్తి ఎగుమతి దిగుమతి లావాదేవీలు జరిగి మత్స్యకారుల జీవనోపాదులు మెరుగు పడతాయన్నారు. ప్రతిరోజు ఈ మినీ హార్బర్ నుండి సింగపూరు బెంగుళూరు గోవా హైదరాబాదు ముంబాయి,కేరళలకు చేపల ఉత్పత్తులు ఎగు మతి అవు తున్నాయన్నారు.

మినీ హార్బర్ కు వెళ్లే అప్రోచ్ మార్గం సుమారుగా 1.75 కిలోమీటర్లు మొక్కల తో ఉందని, ఉపాధి హామీ అనుసంధానంతో సుమారు రూ 20 లక్షల అంచనా వ్యయం తో రోడ్డు వేయించాలని కమిటీ సభ్యులు సూచించారు. మినీ హార్బర్ కు త్రాగునీటి వసతి కొరకు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించమన్నారు. విద్యుత్ సరఫరాకై రూ. 20 లక్షలు అంచనా వ్యయంతో ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు.ఈ యొక్క బేసిక్ వసతులు కల్పించిన ఎడల రోజువారి 200 బోట్లు మాస్ స్కేల్లో హర్బర్ కు చేరి మత్స్య సంపద లావాదేవీలను నిర్వహించేందుకు వెసులపాటు కలుగుతుందన్నారు.

చేపల వేటకు సంబంధించి మత్స్యకార పడవలకు రాయితీతో కూడిన పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయాల్సి ఉందని, మత్స్య ఉత్పత్తులు ఎగుమతికి ప్రధాన వనరు అయిన ఐస్ ఫ్యాక్టరీని స్థానికంగా స్థాపించాల్సి ఉందన్నారు.మిగిలిన ప్రాంతాల కంటే అంతర్వేది సమీపంలో సముద్రపు అలల తాకిడి తక్కువగా ఉండి మత్స్యకారులు గోదావరి వెంబడి రాక పోకలు చేపట్టి వేట సాగించేందుకు మంచి అవకాశం స్థానికంగా ఉందన్నారు.జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ మాట్లాడుతూ ఈ మినీ హార్బర్ కు పూర్తిస్థాయి వసతులు కల్పనకు కృషి చేయడం జరుగుతుందని, ముందుగా ఇప్పటివరకు నిర్వహించిన పనులపై పూర్తిగా విచారించి తదుపరి వసతులు కల్పన కొరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. మెకానైజ్డ్ మోటార్ పడవల బెర్తింగ్ చార్జీలు వచ్చే ఆదాయాన్ని బేరీజువేస్తూ, ఉపాధి హామీ అనుసంధానంతో అప్రోచ్ రోడ్డు, ఆర్డబ్ల్యూఎస్ ఏపీ ఈడీసీ ఎల్ సమన్వయంతో త్రాగునీరు విద్యుత్ సరఫరా మత్స్యశాఖ ఆయిల్ కంపెనీ సమన్వయంతో పెట్రోల్ బంకు, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా ఐస్ ఫ్యాక్టరీ నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటా మన్నారు. జిల్లాలో 62 ట్రాన్స్ పాండర్స్ మేకనైజ్డ్ బోట్లకు కమ్యూనికేషన్ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కమిటీ సభ్యులు అధికారులు వర్తకులు ఎగుమతి దారులతో మరల ఈనెల 23న సమీక్ష నిర్వహించి పూర్తిస్థాయిలో ఒక అవగాహన ఏర్పరచుకుని మొత్తం యాక్టివిటీపై అంచనా వేస్తూ అదే స్థాయిలో వసతులు కల్పనకు సమగ్ర ప్రతి పాదనలతో కార్యాచరణ రూపొందించడం జరుగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, ఆర్డీవో కే. మాధవి, మత్స్య శాఖ ఏడి వర్ధన్, అంతర్వేదిపాలెం సర్పంచ్ శ్రీనివాస్, బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తిరాజు డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూనవరంలో సుపరిపాలన ముందడుగు



**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఉప్పలగుప్తం మండలం, కూనవరం గ్రామంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్పిటిసి అధికారి జయవెంకటలక్ష్మి బాబ్జీ, ఆకుల అచ్యుత రామమూర్తి, మాజీ జెడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, ఉప్పలగుప్తం మండల టిడిపి అధ్యక్షులు అరిగేలా నానాజీ, మండల ప్రధాన కార్యదర్శి పందు వెంకటేశ్వరరావు, వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ, ఆకుల బుజ్జి, ఆకుల వెంకటరమణ, రవణం మధు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమిల్లిలో సుపరిపాలన ముందడుగు



**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** మండలం లోని నల్లమిల్లి గ్రామంలో జరిగిన సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, మాజీ జడ్పిటిసి అధికారి జయ వెంకటలక్ష్మి బాబ్జి, మండల టిడిపి అధ్యక్షులు చొల్లంగి సాయిబాబు, దేవరపల్లి వీరేష్ కుమార్, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, గోకరకొండ వాసు, విప్పర్తి రమణ, పాల్గొన్నారు.

## బిజెపి అధ్యక్షుని ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరైన మండల నాయకులు



**గోకవరం, పెన్ పవర్, జూలై 09 :** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా నియమితులైన పివిఎన్ మాధవ్ పదవీ ప్రమాణస్వీకార కార్యక్రమానికి మండలం బిజెపి నాయకులు హాజరైనట్లు జిల్లా ప్రధానకార్యదర్శి మట్టా మంగరాజు తెలిపారు.విజయవాడలోని రాష్ట్ర బిజెపి కార్యాలయంలో ముఖ్య అతిథులు మాజీ అధ్యక్షులు పురంధేశ్వరి, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి మధుకర్,ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు,రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి విచ్చేసిన నాయకులు కార్యకర్తల ఆనందోత్సాహాలు హర్షాతిరేకాల మధ్య ఘనంగా నూతన అధ్యక్షుని ప్రమాణస్వీకారోత్సవం జరిగిందని ఆయన తెలిపారు. కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు బిక్కిన విశ్వేశ్వరరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, ఉపాధ్యక్షులు కామినేని జయశ్రీ, ఏపీ బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు సత్తి వెంకటరెడ్డి, ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి గోకవరం మండల నాయకులు కోన వెంకట సురేష్, ముక్క శ్రీను, ఉంగరాల ఆది విష్ణు, నామాల సురేంద్ర, రేలంగి అప్పారావులు నూతన అధ్యక్షుడు మాధవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన చెప్పారు.

## సమస్యల పరిష్కారానికి స్కీమ్ వర్కర్ల ర్యాలీ



**కాజులూరు, పెన్ పవర్, జూలై 9 :** కాకినాడ జిల్లా కాజులూరు మండలంలోని కాజులూరులో స్కీమ్ వర్కర్లు, ఆశ వర్కర్లు, ఉపాధి కూలీలు, కౌలు రైతులు తమ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కాజులూరు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద నుంచి ఎంపీడీవో ఆఫీసు వరకు నినాదాలతో ర్యాలీ సాగింది. ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన సభలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజబాబు మాట్లాడుతూ ం "కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టింది. లాభదాయక సంస్థలను చౌకగా అమ్మేసి, విశాఖ ఉక్కు ప్లాంట్‌ను కూడా విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు," అని విమర్శించారు.అలాగే, "దేశంలో లక్షలాది యువతులు, యువకులు ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేక ప్రైవేట్ కంపెనీల్లో తక్కువ జీతాలకు పనిచేస్తున్నారు. మరోవైపు దేశం రూ.170 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిపోయింది. చిన్నచిన్న స్కీమ్ వర్కర్లు తక్కువ జీతాలతో, అధిక పనిభారంతో బాధపడుతున్నారు. పెరిగిన ధరలు, పని ఒత్తిడితో వారి ఆరోగ్యం దెబ్బతింటోంది. అయినప్పటికీ రాష్ట్ర రాజకీయ పార్టీలు స్పందించడం లేద" అన్నారు.కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరగ బడాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కాజులూరు ఎంపీడీవో జె. రాంబాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్.దుర్గాదేవి, జి. లోవకుమారి,ఎస్. అమ్మాజీ, ఎస్. సూర్యకుమారి,బీర సత్యా,అనంతలక్ష్మి, భక్తుల శేషరత్నం,పంపన సీతారామ రాజు, దంగేటి శ్రీను పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు కాపాడాలి.. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

### - నినదించిన శ్రామిక వర్గం - సిఐటియు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ఎటపాక పెన్ పవర్ జూలై 09 :** పది గంటల పని విధానాన్ని ఉపసంహరించుకోవాలి.. ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలి. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. రవాణా రంగ కార్మికుల పట్ల శాపంగా మారిన బిఎన్ఎస్ చట్టాన్ని రద్దు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి. నిర్మాణ రంగ కార్మికుల సమ్మె చట్టం 1996ను, వలస కార్మికుల సంక్షేమ చట్టం 1970 నీ పటిష్టంగా అమలు చేయాలి. ఎల్ఐసి పాలసీపై జిఎస్టి ని రద్దు చేయాలి. ఎల్ఐసి ఏజెంట్లకు భద్రత కల్పించాలి.






వంటి పలు డిమాండ్లు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో ఎటపాక వై టిసి నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ సుబ్బారావు గారికి అందించారు. ఈ ర్యాలీలో అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, వీఆర్ఏలు, భవన నిర్మాణ కార్మికులు, పెయింటర్స్, ఆటో యూనియన్, పోస్టల్ యూనియన్, ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్లు భాగస్వాములు అయ్యాయి. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐవి, సిఐటియు మండల అధ్యక్షులు జీ హరనాథ్, సిఐటియు నాయకులు దేగల మాధవరావు, తోట శ్రీను, సిపిఎం నాయకులు పులుసు బాలకృష్ణ, ఆకిశెట్టి రాము, పొడియం రత్తమ్మ, సోయం వీరమ్మ, ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్య మనిషికి నిజమైన ఆస్తి

### ఉచిత నోటు పుస్తకాలు సామాగ్రి పంపిణీ



**సీతానగరం, పెన్ పవర్, జూలై 9 :** సీతానగరం మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల వన్ మునికూడలి పాఠశాలలో ఉచిత నోటు పుస్తకాల సామాగ్రి విద్యార్థులకు అందించడం జరిగింది. సదరు పాఠశాల యందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కొల్లి నాగేశ్వరరావు స్నేహితులు బిక్కవోలు మండలం బలభద్ర పురం గ్రామానికి చెందిన సర్పంచ్ బుంగ రామారావు విద్యార్థులకు 5000 రూపాయల విలువ గల నోటు పుస్తకాలను సమాజానికి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎన్. నాగమణి సమక్షంలో ఉచితంగా అందించారు, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యమే మనిషికి నిజమైన ఆస్తి అన్ని దానాలలోకి విద్య దానమే గొప్పది ప్రతి ఒక్కరు చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డోకు బుర్ర శేషగిరిరావు, రాజ్ కమల్, ఉపాధ్యాయులు కే.నాగేశ్వరరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### వందరోజుల పాలనపై ఇంటింటి ప్రచారం

**సీతానగరం, పెన్ పవర్, జూలై 9 :** రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ నిర్వహిస్తున్న 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని సీతానగరం మండలంలోని రాజానగరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి రుడా చైర్మన్ బొడ్డు అనంత వెంకటరమణ చౌదరి బుధవారం నాడు వంగలపూడి పురుషోత్తపట్నం రామచంద్రపురం సింగవరం గ్రామాల్లోసుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళ్లి ఏడాది పాలనలో చేసిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం అమలు చేసి ప్రతి ఇంట్లో తల్లిదండ్రులకు ధైర్యం కలిగించామన్నారు. రాష్ట్ర ప్రగతికి మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా మరోసారి ప్రతి ఇంటిలో టిడిపి కుటుంబ సభ్యులను, ప్రజలను కలుసుకునే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు.సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల సంతృప్తి స్థాయిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చి తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు.ఈ మేరకు ఇప్పటికే పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత ఇసుక, దీపం పథకం కింద ఏడాదికి ఉచితంగా మూడు సిలిండర్లు, అన్న క్యాంటీన్లుఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు.ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని.కూటమి పాలన



లోనే ప్రజల అభివృద్ధి సాధ్యం అన్నారు.ఈ ఏడాది కాలంలోరాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తూ ప్రభుత్వం పాలిస్తుందనిఅధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు తీస్తుందన్నారు. రాష్ట్రంలో పలు కంపెనీలను తీసుకువచ్చి నిరుద్యోగులకు వేలాది ఉద్యోగాలను కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూపకల్పన చేస్తున్నారన్నారు.ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి (నల్లిని), ఓబులు నేని కృష్ణ చైతన్య, సింగవరం గ్రామ సర్పంచ్ సంగన చిన పోశయ్య, గద్దె నాని, నీరుకొండ శివ, గారపాటి వంశీ,మండల సోషల్ మీడియా కన్వీనర్ పుక్కల శ్రీనివాస్, ఎస్.కె మీరా షరీఫ్ రాజు,వలవల రాజా, కాంద్రు శేఖర్, తదితరులు పాల్గొన్నారు,

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి



**జీలుగుమిల్లి, పెన్ పవర్, జూలై 9 :** ఏజెన్సీలో గ్రామాల అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పోలవరం ఎమ్మెల్యే సిరి బాలరాజు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డ మణుగు రవికుమార్ అన్నారు. బుధవారం కామయ్యపాలెంలో సిసి రోడ్డు ,కల్వర్టు నిర్మాణాలకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలహీన వర్గాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను అమలు చేస్తుందని అన్నారు. పింఛన్లు, దీపం పథకం, తల్లికి వందనం తోపాటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోడిక భోగేశ్వర రావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, ఎంపీటీసీ నాలి శ్రీను, కూటమి నాయకులు గూడపాటి అరుణ్ కుమార్, బండారు అనిల్, పద్దం వెంకటకృష్ణ, గుడెల్లి లక్ష్మీనారాయణ, చిరి శ్రీను, పానుగంటి శ్రీను, పేరు బోయిన నాగరాజు, సిరుబత్తుల స్వామి, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగ్గంపేటలో సార్వత్రిక సమ్మె విజయవంతం




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె బుధవారం జగ్గంపేటలో విజయవంతమైంది. భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్ టియు), టైల్స్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్ టియు అనుబంధం), సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్, అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) ఆధ్వర్యంలో జగ్గంపేటలోని ప్రభుత్వ కార్యాలయాలను మూయించి జగ్గంపేట బస్టాండ్ సెంటర్ నందు నిరసన ప్రదర్శన చేశారు. నిరసన కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు మరుకుర్తి యేసు, ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీ సభ్యులు గంటా బాలరాజు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో కార్మిక రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దు చేయడమే కాకుండా లేబర్ కోడ్ల రూపం కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్నది. కార్మికులు సంఘం పెట్టుకోవడానికి వీలు లేకుండా, కార్మికులకు సమ్మె చేసే అధికారం లేకుండా చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు జిల్లా కమిటీ సభ్యులు జి.వీరలక్ష్మి, సత్యవతి, వీరలక్ష్మి శాంతి, అన్నపూర్ణ, టైల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగేశ్వరరావు, గోవిందు, సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ నాయకులు సురేష్, రాంబాబు అజీజ్, అంజిబాబు, దాదా, రైతు కూలీ సంఘం నాయకులు వీరభద్రం, సంతూర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠాలు చెబుతూ ఉపాధ్యాయుని హఠాన్మరణం



**గోకవరం, పెన్ పవర్, జులై 09 :** విద్యార్థులకు పాఠాలు చెబుతూ బొమ్మగంటి నాగభూషణం (56) అనే ఉపాధ్యాయుడు హఠాన్మ రణం పాలయ్యారు.తోటి ఉపాధ్యా యులు తెలిపిన సమాచారం మేరకు మండలంలోని తంటికొండ హైస్కూల్ లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న నాగభూషణం క్లాసులో విద్యార్థులకు పాఠాలు చెబుతున్న సమయంలో హఠాత్తుగా కుప్పకూలిపోవడంతో వెంటనే తోటి ఉపాధ్యాయులు గోకవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.వైద్యులు పరీక్షించి నాగభూషణం అప్పటికే మృతిచెందినట్లు వెల్లడించారు.నాగభూషణం మృతితో బంధువులు కన్నీరుమున్నీరవగా సహచర ఉపాధ్యాయులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాజులూరు, పెన్ పవర్, జూలై 9 :** ఈ నెల 11వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుంది. 33/11 కే.వి. కాజులూరు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కే.వి. కాజులూరు ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో గల కాజులూరు, ఐతపూడి, తిప్పరాజుపాలెం, శీల, ఒంటితాడి గ్రామాల పరిశ్రమలు, ఆక్వా ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. అలాగే, 33/11 కే.వి. కుయ్యేరు సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కే.వి. దుగ్గుదుర్రు ఫీడర్ పరిధిలో గల దుగ్గుదురు, దుగ్గుదుర్రు పాటి, మేకలగరువు, ఉప్పుమిల్లి, చింతల్లంక, రేగుబడవ గ్రామాలకు కూడా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఇందుతో పాటు 11 కే.వి. ఇండస్ట్రియల్ ఫీడర్ 1 మరియు 2 పరిధిలో గల దుగ్గుదుర్రు, కుయ్యేరు, ఉప్పుమిల్లి, పల్లిపాలెం, మేకలగరువు గ్రామాల్లో గల పరిశ్రమలు, ఆక్వా ఏరియాలకూ విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఈ పనులు ట్రీ ట్రిమ్మింగ్ (చెట్ల కత్తిరింపు) లో భాగంగా జరుగుతున్నాయి. కావున వినియోగ దారులంతా సహకరించాలని కాకినాడ ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. ఉయయ భాస్కర్ కోరారు.

## హైకోర్టు ఆదేశాలు పాటించాలి

### తెలంగాణ ఆలయ అధికారులు ఆంధ్రా పోలీసులకు సమాచారం ఇవ్వాలి : ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా



**ఎటపాక, పెన్ పవర్, జూలై 09 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం లోని భద్రాచలం సీతారామస్వామి ఆలయ భూములుపై ఆంధ్రా హైకోర్టు భద్రాచలం దేవస్థానంకు అను కూలంగా తీర్పు ఇచ్చారని కోర్టు నిర్ణయాన్ని ప్రతీ ఒక్కరూ గౌరవించాలని చింతూరు ఏ ఎస్పీ పంకజ్ కుమార్ మీనా అన్నారు. ఎటపాక పోలీస్ స్టేషన్‌లో విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. భద్రాచలం దేవస్థానం అధికారులు ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతరమరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలోని ఆలయ భూముల్లో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడాని వెళ్లిన క్రమంలో స్థానికులుకు ,ఆలయ సిబ్బందితో తోపులాట జరిగింది. తెలంగాణాకు చెందిన దేవస్థానం అధికారులు ఆంధ్రా ప్రాంతంలోని ఎటపాక పోలీసులుకు సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఏపీలోని పోలీసులకు ముందస్తు సమాచారం ఇచ్చినట్లయితే తగిన బందోబస్తు ఏర్పాటు చేసేవాళ్ళమన్నారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులుతో మాట్లాడాము. పురుషోత్తపట్నం గ్రామస్తులు సమన్వయం పాటించాలని కోరారు. ఈ ఘటనపై భద్రాచలం దేవస్థానం అధికారులు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పిర్యాదు చేసారు. కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నాము అన్నారు.

## రైతులకు ఎరువులు, విత్తనాలు ఎం.ఆర్.పి రేట్లకే అమ్మాలి : ఏడిఏ శ్రీనివాస్



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 9 :** మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లకు మండల వ్యవసాయ అధికారిణి ఆధ్వర్యంలో కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు మాత్రమే రైతులకు అమ్మకాలు చేయవలెనని తెలిపారు. ఎరువులు ఈ పిఓఎస్ ద్వారా మాత్రమే అమ్మకాలు చేయవలెనని, రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలని పేర్కొన్నారు. ఎం.ఆర్.పి రేట్లకు మించి అమ్మకాలు చేపట్టినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పంచాయతీ పురోగతిపై శిక్షణ కార్యక్రమం



**వై.రామవరం, పెన్ పవర్, జూలై 9 :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో పంచాయతీ పురోగతిపై బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పేదరిక నిర్మూలన, ఆరోగ్యకరమైన గ్రామపంచాయతీ, బాలల స్నేహ పూర్వక గ్రామపంచాయతీ, నేటి సమృద్ధిగా లభ్యత, పచ్చదనం పరిశుభ్రత, స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, సామాజిక న్యాయం భద్రత, సూపర్ అన్న కలిగి ఉండడం, మహిళా స్నేహపూర్వక పంచాయతీగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారని తెలిపారు.

## బలుసులమ్మను దర్శించండి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9 :** తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని శుక్రవారం శాఖాంబరి అలంకరణలో ప్రజలు దర్శించుకుని, ఆశీస్సులు తీసుకోవాలని రాష్ట్ర విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. కమిటీ నెంబర్లు తలపెట్టిన దైవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు జాతరకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతరలో పాల్గొని ఆశీస్సులు పొందాలన్నారు. అదే రోజు జరిగే భారీ అన్న సమారాధనలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు. అమ్మవారి కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం అంజి, నీలం సురేష్, దాట్ల జగన్నాథరాజు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో

## కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన

### - నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి
### - పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యల పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం అన్యాయంగా తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని రాజ్యాంగంలో ఉన్న కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పది కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో విజయవంతంగా జరిగింది.

భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులు కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకొని సమ్మెలో భాగంగా ఆందోళన నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలని, పంచాయతీ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పుకు అనుగుణంగా కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

పిఎఫ్‌ఈఎస్‌ఐ చెల్లించాలని కార్మికులకు రాజ్యాంగ బద్ధమైన చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు ఆర్ రఘువులు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ తిరుపతిరావు మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎన్ వివి సత్యనారాయణ, వివిధ పంచాయతీల నుండి అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## కిర్లంపూడి సొసైటీ చైర్మన్‌గా కుర్ల చినబాబు

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి చినబాబు



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 9 :** కిర్లంపూడి సొసైటీ చైర్మన్ గా కుర్ల చినబాబు నియమితులైయ్యారు. దీంతో చినబాబు జగ్గం పేట జ్యోతుల నెహ్రూను బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. కిర్లంపూడి సొసైటీ సభ్యులుగా నియమితు లైనపాఠంశెట్టి వెంకటలక్ష్మి నాగేశ్వరరావు, గండే రాయుడు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చినబాబు మాట్లాడుతూ కిర్లంపూడి సొసైటీ చైర్మన్‌గా అవకాశం కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూకి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్‌కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని వారి సహకారంతో సొసైటీని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియజేశారు. సొసైటీ చైర్మన్‌గా నియమితులైన కుర్ల చినబాబుకి పలువురు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియ జేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, చదరం చంటి బాబు, తూము కుమార్, కాళ్ల వెంకటేష్, బొదిరెడ్ల సుబ్బారావు, మంచి కంటి శ్రీను, నంది బాలకృష్ణ, ఆదారి నానాజీ, మాదిరెడ్డి సూరిబాబు, ఎడ్ల మురళీకృష్ణ, చెప్పుల రాజేష్, కాళ్ళ మురళి, కరణం బూరయ్య, సాంబశివ, కందా సత్యానందం, ఇంటి తమాజీ పాల్గొన్నారు.



## 18 లక్షలు తో నిర్మిస్తున్న అంగన్వాడి భవన నిర్మాణం



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 9 :** మాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని మెట్ల కాలనీలో కాంక్రీట్ పనులను ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు బుధవారం పరిశీలించారు. నిర్మాణ పనులు మరింత నాణ్యత చేయాలని గుత్తేదారు పితాని ఈశ్వరరావుకు సూచించారు. దీనికి సంబంధించి పనుల వివరాలను అసిస్టెంట్ ఇంజనీర్ వి నాగేశ్వరావు ను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ వెంట నాయకులు నాగవరపు నాగరాజు పల్లి రమేష్ పల్ల శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు జి.షణ్ముఖ సంతోష్, ఎన్.దుర్గాప్రసాద్ అంగన్వాడి కార్యకర్త గంటా దుర్గాదేవి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు స్థాయిని మించి మాట్లాడడం మంచిది కాదు : వైసీపీ నేతలు కరుటూరి, రావుల



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** టీడీపీ నాయకులు స్థాయిని మించి మాట్లాడడం మంచిది కాదని ఎవరికి స్థాయికి తగ్గట్లు వాళ్ల నడుచుకోవాలని లేకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని వైసీపీ అఫిషియల్ ఫోక్ పర్సన్ జిల్లా అధికార ప్రతినిధి కరుటూరి శ్రీనివాస్, వైసీపీ జగ్గంపేట మండల అధ్యక్షుడు రావుల గణేష్ రాజా అన్నారు. బుధవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈనెల 6వతేదీన జగ్గంపేటలో జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో తమ యువనేత తోట రాంజీ మాట్లాడిన మాటలను కిర్లంపూడి మండల టీడీపీ నాయకులు కించపరిచినట్లు మాట్లాడడాన్ని ఖండించారు. క్లబ్ లకు ఎవరు వెళ్తారో, కోడి పందాలు ఎవరు నిర్వహిస్తారో ప్రజలకు తెలుసునని ఇసుక, మట్టి మాఫియాకు మీ నాయకుడు కేరాఫ్ అడ్రస్ అని విమర్శించారు. తోట రాంజీ పుట్టిన దగ్గర నుంచి రాజకీయంలో పెరిగారని తన తండ్రి, తల్లి కుటుంబం రాజకీయాల్లో ఉన్నారని గుర్తు చేశారు. ఇక నుంచైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకోవాలన్నారు. ప్రజలు మీ చేతికి అధికారం ఇచ్చారని వారి సమస్యలు పరిష్కరించే దిశగా మీ పాలన సాగాలని ప్రశాంత రాజకీయ వాతావరణంలో నడుద్దామన్నారు. తమ యువ నాయకుడు తోట రాంజీని విమర్శించే అంత స్థాయి మీకు లేదని ఆయనకు ఎవరూ సరిపోరని పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు కాపవరపు ప్రసాద్, రామకుర్తి మూర్తి, కరుటూరి వీర్రాజు, గుర్రం మహాలక్ష్మి, అబ్బు, సప్ప రఘునాథ్, కాపవరపు రమణ, వరుపుల సూరిబాబు, నకిరెడ్డి విష్ణు, మేడిశెట్టి సింహాచలం, నకిరెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి దేవస్థానంలో స్వచ్ఛ భారత్ సమావేశం

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 9 :** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలోని ప్రసిద్ధి వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలోబుధవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి తహశీల్దారు టి.రాజేశ్వరరావు అధ్యక్షత వహించగా, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర రావు నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ వాడపల్లిని ప్లాస్టిక్ రహిత గ్రామంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. ఆలయ పరిసరాల్లో వ్యాపారం చేస్తున్న వారితో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించారు. భవిష్యత్తులో ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధించేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. తహశీల్దారు రాజేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ అభియానాన్ని గ్రామస్థాయి వరకు విస్తరించాలని ఈ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు భాగస్వాములై పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు.



## వైసీపీ జిల్లా అధ్యక్షుడిని కలిసిన వైసీపీ శ్రేణులు



**అమలాపురం పెన్ పవర్ జూలై 9 :** డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గి రెడ్డి ని మర్యాద పూర్వాంగా కలిసిన డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పార్టీ సీనియర్ దళిత ముఖ్య నాయకులు అంబాజిపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ మాజీ డైరెక్టర్ చేట్ల రామారావు ఉప సర్పంచ్ ఉండ్రాజవరపు దుర్గారావు అమలాపురం పట్టణ పార్టీ సీనియర్ నాయకుడు నవుండ్రు రమేష్ కె.జగన్నాథపురం ఉప సర్పంచ్ ఆకుమర్తి దుర్గరావు గన్నవరం మండల పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షుడు కొండేటి సురేష్ టనానిఈ సోషల్ మీడియా ఏక్టివ్ పర్సన్ మంద దుర్గారావు తదితరులు పాల్గొన్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ పురోగతిపై సమీక్ష



**అమలాపురం జూలై 9 :** వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ లో పెండింగ్ లో ఉన్న అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేస్తూ ఆయా ప్రాజెక్టులు ముందుకు సాగేందుకు అధికారులు వ్యక్తిగత శ్రద్ధ హించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్, టీ.నిషాంతి, ఆర్డీవో మాధవి, భూ సేకరణ విభాగం, వివిధ శాఖల అధికారులతో కోటిపల్లి– నరసాపురం రైల్వే లైన్, జాతీయ రహదారి 216 జాతీయ రహదారి బైపాస్ రోడ్డు అంశాల పురోగతిపై సమీక్షించారు, భూసేక రణకు సంబంధించి ఎ లైన్మెంట్ మ్యాపులు రూప కల్పన,భూ నష్ట పరిహారాల చెల్లింపుకు నిధులు మంజూరు, చెల్లింపులు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో కలెక్టరేట్ భూ సేకరణ సెక్షన్ అధికారి ఏసుబాబు వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మలకపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 9 :** మండలంలోని మలకపల్లి రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమము నిర్వహించబడింది. ఈ కార్యక్రమములో ముఖ్య అతిథిగా కొవ్వూరు సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్.శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అర్హత కలిగి వివిధ కారణాల వలన ఇంకనూ పోర్టల్ నందు నమోదు కాని రైతులు ఈ నెల 13వ తేదీ లోపు రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రీవెన్స్ ద్వారా నమోదు చేసుకోవలసి నదిగా తెలిపినారు. వరికి ఎకరాకు 570 రూపాయలు, మినుముకు ఎకరాకు 300 రూపాయలు, అరటికి ఎకరాకు 3036 రూపాయలు ప్రీమియం చెల్లించిన యెడల ప్రకృతి వైపరీత్యాలు సంభవించి పంట దిగుబడి తగ్గినప్పుడు రైతులకు ఆర్థిక సహాయం అందునని తెలిపారు. ఎంపిక చేసిన పంటలకు పంట రుణం పొందిన సందర్భంలో సంబంధిత బ్యాంకు వారు ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి నేరుగా చెల్లిస్తారని అన్నారు. బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు ప్రీమియం చెల్లింపునకు సమీపంలోని కామన్ సర్వీస్ సెంటర్ నందు లేదా నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ ద్వారా నేరుగా వెబ్సైట్ లో లేదా మొబైల్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చునని సూచించారు. కనుక రైతులు అరటి ప్రీమియం చెల్లింపునకు ఈ నెల 15వ తేదీ లోపు, మినుము పంట ప్రీమియం చెల్లింపునకు 31వ తేదీ లోపు, వరి పంట ప్రీమియం చెల్లింపుకు 15వ తేదీ లోపు చెల్లించి పంటల బీమా పథకంలో నమోదు కావలసినదిగా కోరినారు. ఈ కార్యక్రమములో మండల వ్యవసాయాధికారి రుచిత, గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, ఇన్సూరెన్స్ కంపెనీ వారు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫసల్ బీమా యోజన పథకంపై రైతులకు అవగాహన



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 8 :** ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.ధర్మప్రసాద్ అన్నారు. వాకలగరువు. తొండవరం గ్రామాల్లో సర్పంచ్‌లు పేరాబత్తుల రామలింగరాజు (దొరబాబు), మద్దింశెట్టి సుబ్బారావు (దొరబాబు)ల అధ్యక్షతన పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ పంట నష్టాల వలన కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా యోజన అమలు చేస్తుందని, రైతులందరూ సద్వినియగోం చేసుకోవాలన్నారు. వరికి రూ.76లు చొప్పున మీ సేవా కేంద్రం నందు నమోదు చేయించుకోవాలన్నారు. ఆగస్టు 18వ తేదీ వరకు గడువు ఉందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.. అన్నదాత సుఖీభవ పథకం జాబితాలో అర్హులైన వారి పేర్లు లేని యెడల రైతు సేవ కేంద్రం, వ్యవసాయ, ఉద్యాన సహయకులను సంప్రదించాలన్నారు. అన్నదాత సుఖీభవ ఈ నెల 13వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఈఓ జి.శివమోహన్, పి.జాబేజ్శాస్త్రీ, హెచ్ఓ సతీష్, రైతులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి



**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 9 :** కార్మికుల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక సంఘ నాయకులు, మహిళలు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా. ,శానిటేషన్, వీఓఏలు, ఇతర కార్మికులు బుధవారం నిరసన వ్యక్తం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు జీవించే హక్కును కోల్పోయి కట్టు బానిసలవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ బి. చినబాబుకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బీర ఎస్తేరు రాణి, మట్టపర్తి వంకటలక్ష్మి, గోసంగి పాపాయమ్మ. దేవరపల్లి స్వరూపరాణి, వల్లూరి కరుణ, ఈతకోట మేరి ప్రమీల కుడుపూడి దుర్గలు పాల్గొన్నారు.

## ఆదర్శ భక్తుల విశ్వాసానికి జ్ఞాపకం

### - జగన్మోహిని కేశవ స్వామికి విరాళం







**ఆత్రేయపురం పెన్ పవర్ జులై 9 :** ఆత్రేయపురం మండలంలోని ర్యాలి గ్రామంలో, కాలగతికి ముందే ఆవిర్భవించిన జగన్మోహిని కేశవ గోపాల స్వామి ఆలయం భక్తుల నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం. బుధవారం జరిగిన విశిష్ట పూజా కార్యక్రమాలకు ఆలయ పరిసరాలు శుభ్రముగా, శాంతియుత వాతావరణంతో కళకళలాడాయి. స్వామివారి దర్శనార్థం స్థానికులు, ఇతర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది.అనకాపల్లి కి చెందిన దూరి శ్రీనివాస సుబ్రహ్మణ్య శాస్త్రి సతీమణి సునీత స్వామిని దర్శించుకొని ఆలయంలో ప్రతీరోజూ జరిగే నిత్య అన్నదాన కార్యక్రమానికి రూ. 25,000 విరాళం, హైదరాబాద్ మహానగరానికి చెందిన జి.జనార్దన్, కె.విశ్వనాధ శాస్త్రి, వి.శ్రీనివాస్కలిసి 10,116రూ, విరాళం సమర్పించడంతో వారి మనసులో ఉన్న నమ్మకాన్ని, భక్తిని స్వామివారి పాదాల వద్ద వ్యక్తీకరించారు. విరాళదాతలని ఆలయ అర్చకులు వాడపల్లి శేషాచార్యులు, ఆశీర్వదించగా, ఆలయ అధికారి ఏ.శ్రీనివాస్ స్వామివారి చిత్రపటం, ఆలయ చరిత్రను తెలిపే పుస్తకం శేష వస్త్రంతో ఘనంగ సత్కరించారు. ఆ క్షణం వారికి జీవితాంతం గుర్తుండిపోయేలా గుండెల్లో చెరగని ముద్ర వేసింది.

## కార్మికులు-రైతులు ఐక్యంగా బహిరంగ ప్రదర్శన

### ప్రజావ్యతిరేక విధానాలకు నిరసన



**పెనుమంట్ర, పెన్ పవర్, జూలై 09 :** కార్మిక వర్గం తో పాటు రైతాంగం నేడు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ మంగళవారం ఆచంట లో కార్మికులు, రైతులు కలిసికట్టుగా నిరసన చేపట్టారు.రామేశ్వర స్వామి సత్రం నుంచి మన్నె వారి వీధి, కాపులపాలెం, మదనగోపాల స్వామి దేవాలయం, కచేరి సెంటర్ వరకూ కార్మికులు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కచేరి సెంటర్ వద్ద మానవహారం ఏర్పాటు చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక సమ్మె సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ వైట్ల ఉషారాణి, బండి రంగారావు తెలిపారు. వ్యాపారస్తులు కూడా తమ తమ దుకాణాలను మూసివేసి సమ్మెకు మద్దతుగా నిలిచినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గోపాలన్ మాట్లాడుతూ కేంద్రంలోని మోదీ ప్రభుత్వం వ్యవసాయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. గిట్టుబాటు ధరలు లేవు, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కావడం లేదు. కార్పొరేట్లకే మద్దతు ఇస్తూ వ్యవసాయాన్ని వారి చేతుల్లోకి అప్పగిస్తోంది. బడ్జెట్లో రైతుల కోసం తగిన నిధులు కేటాయించకుండా, దోసి పెట్టు పాలన సాగిస్తోంది అని విమర్శించారు.అలాగే, భవన నిర్మాణ రంగ కార్మికులు, హమాలీలు, ఆశా, అంగన్వాడి, స్కీం వర్కర్లు పనిలో ఉన్నా ఉద్యోగ భద్రత లేక తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను త్రొక్కేస్తోందని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, కొత్తగా తేవబోయే లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌వివిఎన్ శర్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసిరెడ్డి కోటేశ్వరరావు, ప్రజా సంఘాల నేతలు పి. మోహన్ రావు, తలుపురి బుల్లబ్బాయి, కుసుమే జయరాజు, నెక్కంటి కృష్ణమూర్తి, మన్నె బ్రహ్మయ్య, చదలవాడ చంటిబాబు, ఉన్నమట్ల పద్మారావు, మైలే విజయలక్ష్మి, గుత్తుల శ్రీదేవి, నక్క శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగపరుచుకోవాలి

### - శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెడుతున్న పథకాలను రైతులు సద్వినియోగపరుచుకుని వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరు చుకోవాలని రాష్ట్ర విప్ తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గేదెల పరిశోధన స్థానం, వెంకట రామన్నగూడెం, పశ్చిమగోదావరి జిల్లా వారి ఆధ్వర్యంలో పశుగ్రాస వారోత్సవాల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ ఈతకోట భీమశంకర్ రావు పాల్గొన్నారు. ముందుగా మొక్కలు నాటి గోపూజ కార్యక్రమం రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధి చెందేందుకు అనేక పథకాలను రైతులకు అందిస్తుందని వారు ఈ పథకాలను సద్వినియోగపరుచుకుని పదిమందికి ఉపాధి కల్పించాలని కోరారు. అందుకు గాను గేదెల పరిశోధనా స్థానం అధికారులు చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రవేశపెడుతున్న ప్రతి గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా రాయితీపై రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్లు, పశువుల గొట్టం, అదేవిధంగా 10 సెంట్లు నుండి 50 సెంట్లు వరకు స్థలం ఉన్న రైతులకు పశువులు మేపు కునేందుకై సబ్సిడీ రుణాలు అందించ నున్నామని ఆయన తెలిపారు. నేడు పాడి పరిశ్రమ నష్టాల బాటలో పయనిస్తుందని పరిశ్రమను నడిపేందుకు రైతులు ఆసక్తి కోల్పోతున్నారని తద్వారా దిగుబడి కుంటుపడు తుందని అన్నారు. ఎప్పటికైనా ఒక ప్రభుత్వ ఉద్యోగానికి మించిన ఆదాయాన్ని చవి చూపించే పాడి పరిశ్రమను రైతులు ఆదరించాలని కోరారు.

రైతు అమ్మే పాలకు తగిన ధరను అందించే విషయంలో ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. పరిశోధనా శాల వైద్యులకు గ్రామంలో ఒక షెడ్డు ను అందుబాటులో ఉంచాలని తద్వారా వారు పశువులకు సూచించే దాన, పశుగ్రాసాలను వాడి పాల ఉత్పత్తిని పెంచుకోవాలని రైతులకు తెలిపారు. జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈతకోట తాతాజీ, పాలూరి వెంకటేశ్వరరావు, పైబోయిన రఘు, అడ్డగర్ల సురేష్, అడబాల నారాయణమూర్తి, రామిశెట్టి సురేష్, పైబోయిన వెంకట్రా మయ్య, అడబాల మురళి, పిడుగు రామ్మోహన్ బ్రదర్స్ మద్దాల నరసింహ, యంత్రపాటి రాజు, చాపల రమేష్, నలగంచి రాంబాబు, మలపాక చిట్టి శ్రీ రామ్ లక్ష్మణ్ బ్రదర్స్ బైనపాలెపు ముఖేష్ అయినం బాలకృష్ణ నారగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వై.రామవరంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం



**వై రామవరం, పెన్ పవర్ ,జూలై 9 :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వై.రామవరంలో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమ్మె విజయవంతం అయిందని మండల కార్యదర్శి కే శాంతి రాజు తెలిపారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా స్కీం వర్కర్లు పురవీధులలో నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ చేపట్టారన్నారు. ర్యాలీ అనంతరం వై రామవరం సెంటర్లో మానవహారం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేస్తూ డిమాండ్ చేశారు. మోదీ సర్కార్ కార్మికులకు నష్టం కలిగించే దుర్మార్గమైన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని కార్మికుల హక్కులపై తీవ్రమైన దాడి చేస్తుందని మోడీ తీసుకువచ్చిన నిర్ణయాలకు వ్యతిరేకంగా బుధవారం యావత్ కార్మిక వర్గం దేశవ్యాప్తంగా సమ్మెబాట పట్టారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికుల శ్రమను దోపిడీ చేస్తుందని అన్నారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని, ప్రమాద భీమా, ఈఎస్ఐ,పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి మల్లికార్జునరావు, సీఐటీయూ సీనియర్ నాయకురాలు కే.బుల్లమ్మ,అంగన్వాడి, ఆశ వర్కర్స్,మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు శానిటేషన్ కార్మికులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, వెలుగు వివోలు పాల్గొన్నారని తెలిపారు.




## పివిఎన్ మాధవ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడుగా బాధ్యతలు పట్ల హర్షం





**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 9 :** రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మండల కేంద్రమైన కిర్లంపూడిలో హర్షాతిరేఖాలు వ్యక్తం చేస్తున్నారు. పివిఎన్ మాధవ్ కుటుంబ సన్నిహితుడు, జగపతినగరం మాజీ ఉపసర్పంచ్ తోట గోపి త్రినాథ్ ఆధ్వర్యంలో బుధవారం స్వీట్లు పంచిపట్టి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోట గోపి త్రినాథ్ మాట్లాడుతూ పివిఎన్ మాధవ్, తండ్రి పివి చలపతిరావు వాజపేయి, ఎల్.కె.అద్వాని వంటి నాయకులతో కలసి బిజెపిలో పని చేయడమే కాకుండా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పనిచేశారన్నారు. ఆయన కుమారుడు మాజీ ఎమ్మెల్సీ,పివిఎన్ మాధవ్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేయడమే కాకుండా, కూటమి ప్రభుత్వంలో ఒక భాగస్వామి కావడం ఆయన కుటుంబంతో ఎంతో సన్నిహిత సంబంధం ఉన్న వ్యక్తిగా సంతోషం వ్యక్తం చేస్తున్నానన్నారు.

భవిష్యత్తులో పివిఎన్ మాధవ్ మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్వీట్ లు పంచిపట్టి సంతోషం వ్యక్తం చేశారు. జగపతినగరం మాజీ ఉపసర్పంచ్ తోట గోపి త్రినాథ్, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొడేల నల్లబ్బాయి, లోక్కోజు కోటి,పోతుల శివాజీ,పాలాట్ల వాసు,పాలాట్ల గోపాలరావు, చెన్నైకి చెందిన పాలాట్ల వెంకటేశ్వరరావు, ఏలూరి వీర వెంకట రామకృష్ణ, బండారు సత్యనారాయణ, పప్పు సోమరాజు, పలువురు మాధవ్ అభిమానులు పాల్గొన్నారు.

# కోయ భాష వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

### - గిరిజన సంఘం డిమాండ్



**చింతూరు, పెన్ పవర్, జూలై 9 :** గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాల్లో మాతృభాషలో విద్యాబోధన ద్వారా విద్యార్థుల డ్రాప్ అవుట్‌ను తగ్గిస్తూ సేవలందిస్తున్న కోయ భాష వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు సిసం సురేష్ డిమాండ్ చేశారు. చింతూరు ఐటీడీఏ ఏపీవోకు కోయ భాష వాలంటీర్ల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిసం సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాతృభాషా విద్యకు ప్రాధాన్యం ఇచ్చి భాషా వాలంటీర్లను కొనసాగించాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ఇతర ఐటీడీఏల పరిధిలో విధుల్లోకి తీసుకుంటూ ఉన్న పరిస్థితిలో, చింతూరు ఐటీడీఏ పరిధిలో మాత్రం పట్టించుకోకపోవడం బాధాకరం అని పేర్కొన్నారు. ప్రస్తుతం విధులు నిర్వర్తిస్తున్న వాలంటీర్లకు కేవలం రూ. 5000 గౌరవ వేతనం చెల్లించడం వల్ల జీవనాధారం కష్టంగా మారిందని పేర్కొంటూ, కనీస వేతనంగా రూ. 26,000 చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోయ భాష వాలంటీర్లు విద్యార్థులకు సాంస్కృతిక పాటలు, నృత్యాలు, ఆటలు నేర్పడంతో పాటు మాతృభాషపై అభిమానం పెంచే విధంగా విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. విద్యపై ఆసక్తిని పెంచడంలో వాలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు మడకం దారమ్మ, వెంకటేష్, ఎస్. కుమారి, సీతామహాలక్ష్మి, ఎం.కుమారి, రామారావు, కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొని యాచకుడికి గాయాలు

**ఎటపాక ,పెన్ పవర్, జూలై 09 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం చోడవరం ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని గాయాలైన ఘటన చోటుచేసుకుంది, అటుగా వస్తుంది గ్రామానికి చెందిన ముదిగొండ .వినయ్ కుమార్, ఎలక్ట్రీషన్ అనిల్ లు గమనించి ఆ వ్యక్తికి ఫస్ట్ ఎయిడ్ చేయించి అక్కడ నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు,చిరిగిన దుస్తులతో ఉన్న యాచకుడికి వినయ్ తన ఇంటి నుంచి దుస్తులు తెప్పించి యాచకుడికి తొడిగి మానవత్వాన్ని చాటుకున్నాడు, రోడ్డు ప్రమాదాలలో గాయాల పాలైన ఎంతోమంది వ్యక్తులకు సహాయం చేస్తూనే ఉన్నాడని ప్రజల మన్ననలను పొందుతున్నాడు.



## పటిష్టంగా కార్మిక చట్టాలను అమలు చేయాలి

### - 10 రంగాల కార్మిక సంఘాలు నిరసన వ్యక్తం చేశారు




**కూనవరం,పెన్ పవర్,జూలై 9 :** దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సుమారు 400 మందితో 10 రంగాల కార్మిక సంఘాలు కూనవరం నుండి టేకులబోరు వరకు ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.ర్యాలీ నిర్వహించిన అనంతరం సీఐటీయూ మండల కార్యదర్శి కొమరం పెంటయ్య,సీఐటీయూ జిల్లా నాయకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు.కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుపరచాలని అన్నారు. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల్లోనే స్కీమ్ వర్కర్ లను,అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.కార్మికులకు భరోసా ఉండేలా ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేసారు.ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటిఐ నాయకురాలు సున్నం రంగమ్మ,సిఐటియు నాయకులు పాయం సీతా రామయ్య, తాళ్లూరి శ్రీనివాసరావు,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మేకల నాగేశ్వరావు మడెం బాబు,రైతు సంఘం నాయకులు ఆవుల ఉపేంద్ర,మురళి,అంగన్వాడి ప్రాజెక్టు వర్కర్ అండ్ హెల్పర్ యూనియన్ లక్ష్మీ ప్రసన్న, లలిత,ఆశ వర్కర్లు సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్,రామకృష్ణ వీఆర్ఏల యూనియన్ నాయకులు కామేష్, వివో ఏ మనీ శానిటేషన్ నాయకులు దుర్గ మిడ్ డే మీల్స్ నాయకులు జ్యోతి, గ్రామపంచాయతీ సిబ్బంది శీను తదితర సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను కలిసిన పీఏసీఎస్ చైర్మన్లు



**మండపేట. పెన్ పవర్.జూలై 9 :** మాచవరం, పసలపూడి, మండపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్లుగా నియమితులైన మేడపాటి రవీంద్రరెడ్డి, సత్తి వెంకటకృష్ణారెడ్డి, కుక్కల రామారావులు బుధవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావును బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. టీడీపీ కార్యాలయంలో వున్న ఆయనను వారంతా కలిసి పుష్పగుచ్చాలు అందించి కృతజతలు తెలిపారు. తమపై వుంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వారందరినీ ఎమ్మెల్యే వేగుళ్ల దుశ్శాలువాతో సత్కరించారు. మాచవరం పీఏసీఎస్ సభులుగా తిపర్తి శ్రీరమేష్, మోర్త దావీదులు, పసలపూడి సభ్యులుగా అనసూరి శ్రీనివాసరావు, బుంగ పెద్దలు నియమితులయ్యారు. మండపేట పీఏసీఎస్ సభ్యులుగా పైడిమళ్ల డేవిడ్ రాజు, పడాల జన్నయ్య కాపు (పూస )లను ఎంపిక చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, రామచంద్రాపురం డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ నల్లమిల్లి సత్యనారాయణరెడ్డి, సబ్బెళ్ళ వెంకన్నబాబు, రిమ్మలపూడి సత్యనారాయణ, కొవ్వూరి ఆదిరెడ్డి, కోడి చిన్న అప్పారావు, గండి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం అంటూ మృతుల కుటుంబాలకు జిల్లా పోలీసుల చేయూత




**ఆలమూరు, పెన్ పవర్,జూలై 09 :** గత నెల 26న విధి నిర్వహణలో భాగంగా ఆలమూరు నుంచి హైదరాబాదు వెళుతున్న ఆలమూరు పోలీస్ స్టేషన్ ఎస్సై మద్దాల అశోక్, ఆత్రేయపురం కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందిన విషయం విదితమే. దీంతో ఇప్పటికే 2009 ఎస్ఐల బ్యాచ్ వారి కుటుంబాలకు తోడుగా మేము ఉన్నాము అంటూ సాయం అందించి ఆదర్శంగా నిలిచి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. దీంతో స్పందించిన డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన అన్నీ పోలీస్ స్టేషన్ ల సిబ్బంది, సబ్ ఇన్స్పెక్టర్ లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు అందరూ కలిసి ఎస్సై మద్దాల అశోక్ కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షలు, బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులకు రూ. 4 లక్షలు కలిపి మొత్తం రూ. 8 లక్షలు చెక్కులను, అదే విధముగా 2014 బ్యాచ్ కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్లు అదనముగా 68 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పి బి.కృష్ణారావు చేతుల మీదుగా బుధవారం అందజేశారు.

## సార్వత్రిక సమ్మె విజయవంతం




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9 :** దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేసింది. కార్మికులు, బ్యాంక్, గోదాం కార్మికులు తదితరులు ఈ సభలో పాల్గొన్నారు. అరుణ పతాకాలను చేబూని పట్నంలో ప్రధాన రహదారి గుండా ప్రదర్శనలు నిర్వహించారు. కోతి బొమ్మ సెంటర్లో, శేష మహల్ సెంటర్లో జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్ టి యు ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి మామిడి దానవరప్రసాద్ మాట్లాడారు. కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. కార్మిక వర్గం రక్తం చిందించి పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచుతూ కార్మికుల శ్రమ దోపిడీకి కార్పొరేటర్లకు మరింత లాభం చేకూర్చే విధంగా ప్రభుత్వాలు పనిచేస్తున్నాయన్నారు. తక్షణమే నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని దినాన్ని రక్షించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ స్కీం రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించాలని, కనీస వేతనం 26 వేలుగా ప్రకటించాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బ్యాంకింగ్ పరిశ్రమను, ప్రభుత్వ సంస్థలను పరిరక్షించాలని కోరుతూ బ్యాంకు ఉద్యోగులు సమ్మె నిర్వహించారు. సమ్మెలో పాల్గొనని బ్యాంకులను ఉద్యోగులు ధర్నా నిర్వహించి మూయించారు. దీంతో బ్యాంకింగ్ కార్యకలాపాలు స్తంభించాయి. ప్రైవేట్, సహకార బ్యాంకులు, గ్రామీణ బ్యాంకులో కూడా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉద్యోగులు బ్యాంకు ఉద్యోగుల కోఆర్డినేషన్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

### సీ.ఐ.టీ.యు గిరిజన సంఘం నాయకులు





**వి.ఆర్.పురం పెన్.పవర్.జూలై.9 :** కేంద్రంలో మూడవసారి అధికారంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మికు చట్టాలను రద్దు చేయాలని ఉద్దేశంతో ముందుకు వెళ్ళుతుందని కేంద్రంలో ఉన్న సుమారు 11 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సమ్మె పిలుపు నివ్వడం జరిగింది.వి ఆర్ పురం మండలంలోని భారీ ఎత్తున అన్ని రంగాల కార్మికులతో రేఖపల్లి జంక్షన్ వద్ద బుదవారం సభ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్మికుల సమ్మెకు ప్రజా సంఘాలు సిపిఎం గిరిజన సంఘం మహిళలు నాయకులు పాల్గొన్నారు.అనంతరం ఈ సభలో సిఐటియు మండల కార్యదర్శి సిఐటియు గిరిజన సంఘం నాయకులు సోయం చిన్నబాబు సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్.మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవసారి అధికారంలో వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను కాపాడుబోయే కార్మిక చట్టాలను రద్దు చేయాలని,ఉన్నది.కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోట్లు తీసుకొచ్చి కార్మికుల మీద వృద్ధాలనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నాయని కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయి.కార్మిక చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి.కార్మిక హక్కులు కాపాడుకోవాలి.కార్మికులకు కనీస వేతనం ఇరవై ఆరువేలు ఇవ్వాలి.స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి.అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగాలకు గుర్తించాలి.కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి.కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలను ఆపాలి.కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి.ప్రతి ఒక్క కార్మికులకు భీమా సౌకర్యాలు కల్పించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను అమలు చేయాలి. కూటమి ప్రభుత్వం పని గంటలు పెంచుతూ రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఉపసరించుకోవాలని.విశాఖ ఉక్కు సహ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరణ ఆపాలి.కొత్త లేబర్ కోడ్ సొమ్ములు ఆపాలని కార్మికులకు మెరుగైన సౌకర్యం కల్పించాలని, అన్ని రంగాలకు కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా రేఖపల్లి సెంటర్ వరకు ర్యాలీగా చేశారు. అనంతరం సమ్మె ముగింపు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకురాలు సున్నం రంగమ్మ,కార్యదర్శి రాజేశ్వరి, శానిటేషన్ వర్కర్స్,వరలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ , ఆశా వర్కర్స్ యూనియన్ నూతన,ముత్తమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్, లక్ష్మణరావు,గోపాల్ రావు, బొజ్జి, వెలుగు వివో ఏ యూనియన్, రాజేశ్వరరావు,సంఘీభావంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సోయం. చినబాబు,మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,గిరిజన సంఘం నాయకులు పూనెం ప్రదీప్ కుమార్,పులి బుజ్జి,సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ ఏకైక లక్ష్యం

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం బుధవారం గుర్రంపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే నెహ్రూ ఇంటింటికి తిరిగి ప్రజలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని సమస్యలను తక్షణమై పరిష్కారించాలని అధికారులకు అదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అర్థికసంక్షోభంలోకి నెట్టివేశాడని కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షోభంలో ఉన్న ఏపీని సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రతి ఇంట్లో వెలుగులు నింపేందుకు కూటమి ప్రభుత్వము కృషి చేస్తుందని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా తల్లికి వందనము అమలు చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పెన్షన్ ఇస్తున్నామని తెలిపారు. నిరుపేద లేని సమాజ స్థాపనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యం అని తెలిపారు. పి4 విధానాన్ని రాష్ట్రంలో ప్రవేశపెట్టి పేదలను ఆదుకునే దిశగా కూటమి ప్రభుత్వము పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, బస్వా చినబాబు, పడాల రాంబాబు, దాట్ల సూరిబాబు రాజు, పాలిశెట్టి సతీష్, పడాల బాలాజీ, పడాల ఈశ్వరరావు, షేక్ వల్లి, పోలం పద్దరాజు, పడాల విష్ణుమూర్తి, పడాల దుర్గ బాబు, పోంద్రు బాలనాగు, కూసుమంచి సత్యనారాయణ, కురందాసు భద్రరావు, కురుందాస్ వెంకన్న, తాతపూడి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం, పెన్ పవర్ జూలై 9 :** కోనసీమ తిరుమలగా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి చేపట్టిన పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. ముందుగా ఆలయ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న వకుళమాత అన్నదాన భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, పనుల నాణ్యతపై అధికారులతో చర్చించారు. అనంతరం దేవస్థాన అభివృద్ధికి సంబంధించి సమావేశాన్ని నిర్వహించి, అధికారులు పూర్తిగా కట్టుబడి పనిచేయాలని సూచించారు. భక్తుల రాకపోకలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ఆలయంలో సౌకర్యాలను మెరుగుపరచాలని ఎమ్మెల్యే సూచించారు.

ప్రత్యేకించి భక్తులకు తాగునీరు, రక్షణ, పార్కింగ్, శుభ్రత వంటి అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు, తహసీల్దార్, ఎంపీడీవో వెంకట రామన్, టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు, కుటుంబ నాయకులు, ఇతర శాఖల అధికారులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముల వారి భూములను తిరిగి అప్పగించాలి

### బీజేపీ సీనియర్ నాయకుడు నోముల రామారావు డిమాండ్



**చింతూరు, పెన్ పవర్, జూలై 9 :** భద్రాచల రాముల వారి ఆలయానికి విరాళంగా ఇచ్చిన 917 ఎకరాల భూమిని తిరిగి ఆలయానికి అప్పగించాలని బీజేపీ సీనియర్ నాయకుడు నోముల రామారావు డిమాండ్ చేశారు. 1949లో సోమరాజు పురుషోత్తం దాసు విరాళంగా ఇచ్చిన ఈ భూముల్లో ప్రస్తుతం 24.13 ఎకరాల విస్తీర్ణాన్ని అక్రమంగా ఆక్రమించినట్లు ఆయన ఆరోపించారు. పురుషోత్తం పట్టణంలో 309 ఇళ్లతో పాటు ఆదర్శనగర్ కాలనీకోసం 11 ఎకరాలు, తంబాకు బోర్డు మరియు స్కూలు కోసం మరో 12 ఎకరాలను అప్పటి ప్రభుత్వం విక్రయించిందని చెప్పారు. హిందూ ధర్మ చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వమే జీవోలు జారీ చేసి ఈ భూములను ఇతరులకు కట్టబెట్టిన విషయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఇక మిగిలి ఉన్న 800 ఎకరాల పైచిలుకు భూమిని గత ప్రభుత్వ ప్రజాప్రతినిధుల అనుమతితో అక్రమ నిర్మాణాలు జరిపారని ఆరోపించారు. ఈ అంశంపై బీజేపీ జాతీయ నాయకుడు సోము వీర్రాజు పర్యవేక్షణలో గవర్నర్‌కు నివేదిక సమర్పించామని తెలిపారు. ఈ భూవివాదంపై స్పందించిన దేవస్థానం ఈవోపై దాడులు జరగడాన్ని తీవ్రంగా ఖండించిన నోముల రామారావు, 1947 నుండి నివాసాలు ఉన్న పురుషోత్తంపట్నం గ్రామంలోని 24 ఎకరాలను మినహాయించి మిగిలిన భూములపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రామాలయ పరిధిలో ఉన్న భూమిని భద్రాద్రి రామునికి తిరిగి అప్పగించి అక్కడ రాముడు స్మారక మ్యూజియం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చింతూరు మండల నాయకులు నామాల శ్రీనివాస రావు, తమ్మినేడి రామారావు, బట్ట సుప్రజా, బట్ట లక్ష్మణ్, షణ్ముఖం, కురసం సుబ్బారావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుని దుర్మరణం



**రావులపాలెం పెన్ పవర్ జూలై 9 :** రావులపాలెం మండలం గోపాలపురం గ్రామ పరిధిలోని అవంతి సి ఫుడ్ ఫ్యాక్టరీ ఎదురుగా జాతీయ రహదారి (ఎన్హెచ్-216)పై బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. కొత్తపేట మండలం గంటి చిన్నపేటకు చెందిన ఎడ్ల సుభాష్ 24సం, 24, గోపాలపురం వైపు తన గ్లామర్ మోటార్ సైకిల్ (ఏపీ 05 సీఆర్ 8543)పై వెళ్తుండగా, అదే సమయంలో వెనుక నుండి వచ్చిన లారీ (ఏపీ 07 టి ఎచ్ 1459) అతని బైక్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుభాష్ తలకు తీవ్ర గాయాలవడంతో సంఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ఈ ఘటనపై మృతుడి చిన్నాన్న ఎడ్ల రాజు ఇచ్చిన ఫిర్యాదు తో రావులపాలెం పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ ఎం. శేఖర్ బాబు తెలిపారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడిపినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.




## కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి



**కిర్లంపూడి,పెన్ పవర్,జూలై 9 :** దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన కిర్లంపూడిలో చేపట్టిన కార్మిక చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, యానిమినేటర్లు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా కార్యకర్తలు, వివిధ రంగాల కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.కార్మిక చట్టాలను పటిష్టంగా అమలుపరచాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల్లోనే స్కీమ్ వర్కర్ లను,అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.కార్మికులకు భరోసా ఉండేలా ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేసారు.ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ నాయకులు సూరిశెట్టి వీరబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏవివి రమణ, సిఐటియు నాయకులు టి జీవా, సిహెచ్ రత్నం,మురా శుభరత్నం, జి రత్నం, అనంతలక్ష్మి, హుస్సేను, ఎస్తేరురాణి,డి మేరీ, బివి రమణమ్మ,బంగారు రాణి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 25న అమలాపురంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పౌరాణిక నాటక ప్రదర్శన




**అంబాజీపేట, పెన్ పవర్, జులై 9 :** ఈ నెల 25న అమలాపురంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పౌరాణిక నాటక ప్రదర్శన కరపత్రాలను స్థానిక బస్టాండ్ దగ్గర డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద, ఆవిష్కరించారు. అభ్యుదయ ఆర్ట్స్ హైదరాబాద్ వారిచే బుద్ధునితో నా ప్రయాణం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనే పౌరాణిక నాటక ప్రదర్శన కిమ్స్ ఏసి ఆడిటోరియంలో సాయంత్రం ప్రదర్శించబడుతుందని అన్నారు. నాటకానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించిన బౌద్ధ భారతదేశాన్ని అంబేద్కర్ కలలను నిజం చేయుటకు బహుజన వాదులు, దమ్మ మహామాత్రలు, ప్రతి ఒక్కరూ ఈ నాటకాన్ని తిలకించి జయప్రదం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు రాంబోధి కాశి,జిల్లా ఉపాధ్యక్షులు పెట్టా వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు కోలా త్రిమూర్తులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ములపర్తి సత్యనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బీర సురేష్, పోలమూరు ప్రసాద్,కుసుమ సత్యనారాయణ, డాక్టర్ ఉప్పె సత్యనారాయణ, చింతపల్లి వెంకట కుమార్, సాధనాల బాలు, ఇసుకపట్ల శ్రీను, గోగి శ్రీరామ్మూర్తి, గోసంగి సత్యనారాయణ, ఇసుకుపట్ల శ్రీను, కుసుమ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగబాబును సత్కరించిన జనసేన నాయకులు




**అంబాజీపేట/ పి.గన్నవరం, పెన్ పవర్, జూలై 9 :** రాష్ట్ర అటవీ శాఖ ఐటి సలహాదారునిగా పెన్నమరెడ్డి నాగబాబు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జనసేన నాయకులు ఊడిమూడి ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నాగబాబుకు శ్రీ సీతారామ పట్టాభిషేకం బహుకరించి ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు నిర్వహిస్తూ రాష్ట్ర ప్రజలకు అంకితభావంతో సేవలందించాలని నల్లా శ్రీధర్ గారు అన్నారు .ఈ కార్యక్రమంలో అంబాజీపేట మండల జనసేన నాయకులు సుంకర బాలాజీ, నల్లా పెద్దకాపు, నల్లా నాగమౌళి, కుంపట్ల రవికుమార్, పితాని రామకృష్ణ, బచ్చు చినబాబు, పెన్నమరెడ్డి త్రిమూర్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు అభివృద్ధి చెందాలి

### - ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 9 :** నూతన కమిటీల ఆధ్వర్యంలో సొసైటీలు అభివృద్ధి చెందాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట సొసైటీ చైర్మన్ గా బుర్రి సత్యనారాయణ (సత్తిబాబు) నియమితులయ్యారు. జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను చైర్మన్ బుర్రి సత్యనారాయణ, జగ్గంపేట సొసైటీ త్రిసభ్య కమిటీ డైరెక్టర్లుగా నియమితులైన నండ్ల చిరంజీవి, పాలిశెట్టి సతీష్(జనసేన) ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గంలో అతిపెద్ద సొసైటీ జగ్గంపేట సొసైటీ అని ఈ సొసైటీ వారి సహకారంతో మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు సొసైటీ ద్వారా లభించే రాయితీలు అందిస్తూ వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటానని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, మారిశెట్టి భద్రం, దేవరపల్లి మూర్తి, పైడిపాల సూరిబాబు, బస్వా చినబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, వేములకొండ జోగారావు, గుమ్మల అనంతలక్ష్మి, కానవరెడ్డి రామకృష్ణ, తిరుమలరాజు మురళి రాజు, కె కృష్ణంరాజు, కలిదిండి రాజశేఖర్, కాపవరపు ప్రకాశం, పడాల రాంబాబు, బండారు చిన్నయ్య, కంచి కృష్ణార్జున, పదిలం రాంబాబు, పెందుర్తి ఆసియా తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు జనసేనలో చేరిక



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జులై 9 :** తాడేపల్లిగూడెం వైసిపి జడ్పీటీసీ ముత్యాల ఆంజనేయులు జనసేన పార్టీలో చేరారు. మంగళగిరి జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ తాడేపల్లిగూ డెం నియోజకవర్గ అభివృద్ధికి నిస్వార్థంగా కృషి చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ సేవలకు ఆకర్షితులమై జనసేన పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు.గత సంవత్సర కాలంగా తాడేపల్లిగూడెం పట్టణ అభివృద్ధికి కూటమి ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై వైసీపీని వీడి జనసేన పార్టీలో చేరానని తెలిపారు.

## పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన



**మండపేట, పెన్ పవర్,జూలై 9 :** క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని పీఎంపీ అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు అన్నారు. పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని గొల్లపుంత రోడ్డులో వున్న ఎపిఎస్ఎన్ ఫంక్షన్ హాలులో అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోన సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా అసోసియేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు హాజరై మాట్లాడారు. ప్రస్తుత కాలంలో క్యాన్సర్ ప్రమాదకరంగా మారిందన్నారు. దీనిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగివుండాలని అన్నారు. జాతీయ ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పీఎంపీల వల్లే ప్రాథమిక వైద్యం అందుతుందన్నారు. రాజమండ్రి డెల్టా హాస్పిటల్ ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రిమ్మలపూడి నిబిన్ మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు అధునాతన వైద్య విధానాలు, శస్త్రచికిత్స విధానాలను గురించి అవగాహన పొందాలని సూచించారు. సమావేశంలో పీఎంపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుమళ్ళ రాంబాబు, అసోసియేషన్ నాయకులు బల్లా శ్రీనివాసరావు, సూరంపూడి వీరభద్రరావు, మట్టా వీరబాబు, బల్లా వెంకటరమణ, కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు, మేడిశెట్టి రామకృష్ణ, పున్నం రాము, ఏడిద లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి
# రూ.26,000 కనీస వేతనం ఇవ్వాలి

### అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : సీఐటీయూ డిమాండ్





**చింతూరు, పెన్ పవర్, జూలై 9 :** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, అన్ని రంగాల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ చింతూరులో భారీగా కార్మికులు సమావేశమయ్యారు. దేశవ్యాప్తంగా 11 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెల్లో భాగంగా చింతూరు బస్టాండ్‌లో నిర్వహించిన ఈ సభకు యుటిఎఫ్, గిరిజన సంఘం, ఐద్వా, ఆశా వర్కర్లు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన కార్మికులు, శానిటేషన్, జిసిసి హమాలీలు, పంచాయతీ కార్మికులు తదితర విభాగాల కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పండా కృష్ణయ్య, గిరిజన సంఘం జిల్లా నాయకులు సిసం సురేష్, సీఐటీయూ మండల ప్రధాన కార్యదర్శి పొడియం లక్ష్మణ్ మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేయాలని చూస్తోందని, కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చిందని వారు విమర్శించారు. ఈ చర్యలు కార్మికుల జీవితాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మౌనంగా ఉండడం బాధాకరమని అన్నారు. కార్మికుల హక్కులు కాపాడుతూ, వారికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కీం వర్కర్లకు గౌరవ వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రస్తుతం ఉన్న కార్మికులకు కనీసం రూ.26,000 వేతనం చెల్లించకపోతే వారి జీవనం కష్టసాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర కేబినెట్ తీసుకున్న పని గంటలు పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే విశాఖ ఉక్కు సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని, భీమా, ఆరోగ్య సౌకర్యాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సభ అనంతరం కార్మికులు చింతూరు సెంటర్ వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి మొట్టుమ్ రాజయ్య, అధ్యక్షులు కారం నాగేశ్వరావు, కారం సుబ్బారావు, మహిళా సంఘం అధ్యక్షులు మడివి శ్రీదేవి, అంగన్వాడీ ప్రాజెక్ట్ కార్యదర్శి నూక రత్నం, ఆశా వర్కర్స్ జిల్లా అధ్యక్షులు రవ్వ వీరమ్మ, వివోఏ జిల్లా అధ్యక్షులు గొర్రె లక్ష్మయ్య, మధ్యాహ్న భోజన కార్మికులు పుష్ప, స్కూల్ శానిటైజర్ వర్కర్ నాయకులు సురేష్, సుజాత, ఫీల్డ్ అసిస్టెంట్ కుంజా రామరాజు, గ్రామ పంచాయతీకి చెందిన మడకం రాములమ్మ, జిసిసి హమాలి స్వామి, ఏరియా హాస్పిటల్ శానిటేషన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## 13 మంది కోడిపందాల రాయుళ్లు అరెస్ట్



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూలై 9 :** తాడేపల్లిగూడెం మండలం బంగారు గూడెం లో కోడిపందాలు వేస్తున్న 13 మందిని రూరల్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. వారి నుంచి రూ. 30,700, మూడు కోళ్లు, ఎనిమిది మోటార్ సైకిళ్ళు, ఐదు కోడి కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఎక్కడైనా పేకాట, కోడిపందాలు లాంటి సంఘ వ్యతిరేక క్రీడలు ఆడితే చర్యలు తప్పవని ఎస్ఐ ప్రసాద్ హెచ్చరించారు.

### ఎర్ర జెండాల జాతర

# రాజవొమ్మంగి ఉద్యమం జ్వలించింది

### - సార్వత్రిక సమ్మెలో భాగంగా మానవహారం, బహిరంగ సభ





**రాజవొమ్మంగి, పెన్ పవర్ జూలై 9 :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సార్వత్రిక సమ్మెకు రాజవొమ్మంగిలో విశేష స్పందన లభించింది. ఎర్ర జెండాలు చేతబట్టి కార్మికులు గ్రామ వీధుల్లో నినాదాలతో ఊదేస్తూ ర్యాలీ నిర్వహించారు. వామపక్ష ఉద్యమ శబ్దంతో రాజవొమ్మంగి వీధులన్నీ మార్మోగిపోయాయి. అల్లూరి జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన మానవహారంలో ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.రామరాజు, ప్రజాసంఘాల నేతలు టి. శ్రీను, కె.సూరిబాబు, కె.వెంకటలక్ష్మి, సింగిరెడ్డి అచ్చారావు తదితరులు పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, అంగన్వాడి, ఆశా, మిడ్డే మీల్స్, వివోఏలు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని రంగాల్లో కార్మిక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఐక్యవేదికగా ఉద్యమాలు మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి. ప్రసాద్, ఈ. శ్రీను, సిహెచ్. కుమారి, సత్యవతి, వరలక్ష్మి, ఏ. అమ్మిరాజు, చంద్రావతి, చంటమ్మ, చినతల్లి, పార్వతి, ఎస్. వీరబాబు, రాజు, మోహన్, నూకరాజు, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు ఆధ్వర్యంలో విజయవంతమైన సార్వత్రిక సమ్మె



**గంగవరం, పెన్ పవర్, జూలై 9 :** పాత కార్మిక చట్టాలు అమలు చేయాలని. కనీస వేతనం 26,000 చెల్లించాలనీ బుధవారం గంగవరం మండల కేంద్రంలో సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె, నిరసన చేపట్టారు. దేశవ్యాప్త కార్మిక సంఘాలు పిలుపు మేరకు సమ్మెలో భాగంగా స్కీమ్ వర్కర్లు సమ్మె చేపట్టారు. సిఐటియు ప్రధాన కార్యదర్శి కే రాణి మాట్లాడుతూ సమ్మె జయప్రదం చేయాలని పెద్ద ఎత్తున మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించమని తెలిపారు. కేంద్రంలో పాలకవర్గాన్ని మెడలు వంచి కార్మికులకు నష్టం కలిగే 4 లేబర్ కోడ్స్ రద్దు చేయించే విధంగా పోరాడుతామని. కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సేవా రంగాలు ప్రభుత్వ రంగాలు ప్రైవేటు వ్యక్తులకు కారు చౌకగా కట్టబడుతున్నారని ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఉండవని అన్నారు. దేశంలో కార్మిక వర్గం ఐక్యంగా పోరాడుతున్నారని. కార్మికులకు ఎటువంటి హక్కులు లేకుండా చేయాలని కుట్రతో చట్టాలు రద్దుచేసి దొడ్డిదారిన కరోనా సమయంలో పార్లమెంట్లో 4 లేబర్ కోడ్స్ బిల్లు తీసుకువచ్చిందని అన్నారు. దేశంలో కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని పోరాడుతుందని అన్నారు. 8 గంటల నుండి 10:00 గంటల వరకు పెంచడం పట్ల కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగంలో పనిచేసిన వారికి కనీస వేతనం 26,000 చెల్లించాలని. గిరిజన చట్టాలు హక్కుల్ని పక్కనపెట్టి ప్రైవేటుకరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. లాభాలు వస్తున్న బ్యాంకులు ప్రైవేటీకరణ చేయాలని కుట్రను అడ్డుకోవాలని పేద ప్రజలు కష్టజీవులు ఎంతో బ్యాంకులు మేలు చేస్తున్నాయని తెలిపారు. తొలిత సిఐటియు కార్యదర్శి రాణి ఆధ్వర్యంలో స్కీము వర్కర్లు తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేశారు . అనంతరం తాసిల్దార్ కార్యాలయం నుండి వైస్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు . ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్షురాలు నాగదేవి ఆశ యూనియన్ అధ్యక్షురాలు మంగా, సిఐటియు నాయకులు వెంకయ్యమ్మ, శిరీష, దేవి తదితరులు పాల్గొన్నారు



## రామాలయం టెంపుల్ ఈవో రమాదేవి గ్రామస్తులపై దౌర్జన్యాలను వెంటనే ఆపాలి



**ఎటపాక, పెన్ పవర్,జూలై 09 :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండల పరిధిలోని పురుషోత్తపట్నం గ్రామంలో ఉన్నటువంటి దేవాదాయ భూములను గత 80 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నా రైతుల పంట పొలాలపై నిర్మించుకుంటున్న గృహాలపై భద్రాచలం రామాలయం టెంపుల్ ఈవో రమాదేవి గత మూడు సంవత్సరాల నుంచి ఆమె ప్రవేట్ సైన్యంతో మా గ్రామ రైతులపై దాడులు చేయటం పరిపాటిగా మారింది, గత రెండు రోజుల క్రితం మంగళవారం నాడు రామాలయం సిబ్బంది 150 మంది సుమారుగా ప్రైవేటు వ్యక్తులను తీసుకొని వచ్చి పురుషోత్తపట్నం గ్రామంలో ఇల్లు నిర్మించుకుంటున్న కుటుంబంపై దాడి చేయి ంచి ఆ కుటుంబం పైనే కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి విలేకరుల సమావేశంలో ప్రశ్నించారు, పురుషోత్తపట్నం గ్రామంలో గత 40 సంవత్సరాల క్రితం నుంచే ఆ కుటుంబ సభ్యులు తాటాకు గుడిసె వేసుకొని జీవిస్తున్నారని రెండు సంవత్సరాల క్రితం అగ్ని ప్రమాదానికి ఇల్లు కాలిపోయిందని, అదే స్థానంలో రేకుల ఇల్లు నిర్మించుకోవడానికి పనులు మొదలు పెట్టారని అన్నారు, అటువంటి కుటుంబం పై 150 మందితో భద్రాచలం రామాలయం టెంపుల్ ఈవో రమాదేవి దాడి చేయించారని అన్నారు, వారు నిర్మించుకుంటున్న ఇల్లు గ్రామ కంఠంలో ఉందని తెలిపారు, ఇంటి యజమాని పుల్లమ్మపై ముందుగా రామాలయం టెంపుల్ ఈవో రమాదేవి వారితో వచ్చిన సిబ్బందితో బలవంతంగా లాగి కిందపడే విధంగా చేశారని అన్నారు, అలా పుల్లమ్మను లాగడంతో స్పృహ కోల్పోయి కిందపడడంతో రామాలయం టెంపుల్ ఈవో రమాదేవి భయంతో స్పృహ కోల్పోయి కింద పడ్డట్టు యాక్టింగ్ చేశారు, ఇలా జరిగినప్పుడు రామాయణం టెంపుల్ కు చెందిన వ్యక్తులు ఉన్నారని తెలిపారు, చట్టానికి వ్యతిరేకంగా చేపడితే సంబంధిత అధికారులకు తెలియజేయాలి కానీ ప్రైవేటు వ్యక్తులతో దౌర్జన్యాలు చేయడానికి తప్పు పట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కదం తొక్కిన కార్మిక ఉద్యమం



**అడ్డతీగల, పెన్ పవర్ ,జూలై09 :** స్థానిక మండల కేంద్రంలో వినాయక తాపీ పని వారి సమైక్య సంఘం భవనం నుండి కార్మికులందరూ ఓ ఉద్యమంల భారీ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండ కొడుతూ, తమ న్యాయమైన కోరికలు తీర్చాలంటూ నినాదాలు చేస్తూ అడ్డతీగల పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు నాయకులు బి. నిర్మల సిఐటియు మండల అధ్యక్షుడు గుల్లాల. సురేష్, బాబు ఆశా వర్కర్స్ నుండి పల్లాల. రంగామణి, కారు. గౌరీ, వివో ఏలు. బాలాజీ, కన్నబాబు,కోసూరు.శివ,కే. బాపనమ్మ,కృపామని, శానిటేషన్ వర్కర్స్ పలివెల.సత్తిబాబు, పలివెల. రాజు, మిడ్ డే మీల్స్ యాట్ల. చిన్నలమ్మ, మొల్ల.పాపయమ్మ, ఎస్. ఆర్ .జి .ఎస్ కోసూరి నాగమణి, బొగ్గుల. బాలు రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ నక్క పెంటా రావు, చాగంటి. ఆదినారాయణ, రైతు కూలీ సంఘం నుండి ఐ.రమణ అధిక సంఖ్యలో కార్మిక సంఘాలు కార్మికులు పాల్గొన్నారు.

## ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్




**కాకినాడ పెన్ పవర్ జూలై 9 :** కాకినాడలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో వచ్చే నెల ఆగస్టు 3 నుండి 20వ తేదీ వరకు కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో భారీ స్థాయిలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ రిక్రూట్మెంట్‌కు శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు గల 13 జిల్లాలు, యానం నుంచి మొత్తం 22,000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 15,000 మందికి పైగా అభ్యర్థులు ర్యాలీకి హాజరు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. 145 మంది ఆర్మీ సిబ్బంది ఈ రిక్రూట్మెంట్ లో పాల్గొంటారని, అభ్యర్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, షామియా నాలు వంటి వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు:ఆగస్టు 1 నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ పోటీలు కాకినాడ స్పోర్ట్స్ అథారిటీ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది పాల్గొననున్నారు. పోటీల విజయవంతం కోసం రెవిన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, దాతలు తమ వంతు సహాయం అందించాలని, అభ్యర్థులు, క్రీడాకారులకు అవసరమైన భోజన సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

## ఆగస్టు 3 నుంచి 20 వరకు ఆర్మీ రిక్రూట్మెంట్



**కాకినాడ పెన్ పవర్ జూలై 9 :** కాకినాడలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ విశాఖ పట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో వచ్చే నెల ఆగస్టు 3 నుండి 20వ తేదీ వరకు కాకినాడలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో భారీ స్థాయిలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ రిక్రూట్మెంట్‌కు శ్రీకాకుళం నుంచి కృష్ణా వరకు గల 13 జిల్లాలు, యానం నుంచి మొత్తం 22,000 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నా రని, వీరిలో 15,000 మందికి పైగా అభ్యర్థులు ర్యాలీకి హాజరు కానున్నట్లు కలెక్టర్ వివరించారు. 145 మంది ఆర్మీ సిబ్బంది ఈ రిక్రూట్మెంట్‌లో పాల్గొంటారని, అభ్యర్థులకు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, షామియా నాలు వంటి వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఏర్పాట్లు చేస్తున్నా మని తెలిపారు. కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపి యన్షిప్ పోటీలు:ఆగస్టు 1 నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు జరగనున్నా యని కలెక్టర్ తెలిపారు. ఈ పోటీలు కాకినాడ స్పోర్ట్స్ అథారిటీ మైదానం లోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది పాల్గొననున్నారు. పోటీల విజయవంతం కోసం రెవిన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖల అధికారులు ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, దాతలు తమ వంతు సహాయం అందించాలని, అభ్యర్థులు, క్రీడాకారులకు అవసరమైన భోజన సదుపాయాలు కల్పించేందుకు ముందుకు రావాలని కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

## కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి : కిర్లంపూడిలో సార్వత్రిక సమ్మె విజయవంతం

**కిర్లంపూడి,పెన్ పవర్,జూలై 9.** దేశవ్యాప్త కార్మిక సార్వత్రిక సమ్మెలో భాగంగా మండల కేంద్రమైన కిర్లంపూడిలో చేపట్టిన కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం అయ్యింది. సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది,యానిమినేటర్లు, భవన నిర్మాణ కార్మికులు, ఆశా కార్యకర్తలు, వివిధ రంగాల కార్మిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే కార్మికులకు నష్టదాయకమైన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలన్నారు.కార్మిక చట్టాలను పట్టిష్టంగా అమలుపరచాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల్లోనే స్కీమ్ వర్కర్లను,అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు.కార్మికులకు భరోసా ఉండేలా ప్రమాద భీమా కల్పించాలని డిమాండ్ చేసారు.ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ నాయకులు సూరిశెట్టి వీరబాబు, యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఏ వి వి రమణ, సిఐటియు నాయకులు టి జీవా, సిహెచ్ రత్నం,మురా శుభరత్నం, జి రత్నం, అనంతలక్ష్మి, హుస్సేను, ఎస్తేరురాణి,డి మేరీ, బి వి రమణమ్మ,బంగారు రాణి సిబ్బంది పాల్గొన్నారు.



# సైబర్ నేరాల నివారణపై అన్ని బ్యాంకుల మేనేజర్లతో సమావేశం -ఎస్పీ సతీష్ కుమార్






**పెన్ పవర్, గుంటూరు, జూలై.9.**

సైబర్ నేరాల నియంత్రణకు పోలీసు శాఖ మరియు బ్యాంకులు కలిసి సమన్వయంతో పనిచేయడం అవసరం. సాంకేతికత పెరుగుతున్న తరుణంలో సైబర్ మోసాల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజలకు ముందస్తు సమాచారం మరియు అవగాహన కల్పించడం ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.

**ప్రధానంగా చర్చించిన అంశాలు:**

బాధితులు 1930 నేషనల్ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయడం ద్వారా లేదా సమీపంలోని పోలీస్/బ్యాంకు అధికారులకు సమాచారం ఇవ్వడం ద్వారా తక్షణ సహాయం పొందవచ్చు. ఎన్.ఆర్.సి.బి పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసిన బాధితులకు ఎఫ్ ఐ ఆర్ అవసరం లేకుండా సహాయం చేయబడుతుంది -ఇది నేర నివారణ ప్రక్రియను వేగవంతం చేస్తుంది.

ఖాతాదారులు ఇతర రాష్ట్రాల్లో లేదా విదేశాల్లో ట్రాన్సాక్షన్‌లు జరిపే సమయంలో బ్యాంకులు వారిని ఒకసారి హెచ్చరించి ఆ లావాదేవీల నిజత్వాన్ని పరిశీలించాలి. డిజిటల్ అరెస్టులు, పెట్టుబడి మోసాలు, లోన్ యాప్ మోసాల గురించి ఖాతాదారులకు అవగాహన కల్పించాలి. ఈ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. మొబైల్ ఫోన్లు మరియు బ్యాంకింగ్ వ్యవస్థల ద్వారానే ఎక్కువ సైబర్ నేరాలు జరుగుతున్నందున, ఈ మార్గాల్లో వినియోగదారులను అప్రమత్తం చేయడం అత్యంత కీలకం. టెలీకాన్ఫరెన్స్, మెసేజ్‌లు, ఈమెయిల్స్ వంటి కమ్యూనికేషన్ చానల్స్ ద్వారా ఖాతాదారులకు సైబర్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

సైబర్ నేరాల బాధితులకు అండగా ఉండి, వాటి నివారణకు బ్యాంకుల భాగస్వామ్యంతో మేము కృషి చేస్తాము" అని ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ తరపు నుండి బ్యాంకు ఖాతాదారులకు, ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేందుకు ప్రత్యేక సూచనలతో కూడిన బ్రోచర్ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీలు జీ.వి.రమణమూర్తి (అడ్మిన్), కే.సుప్రజ (క్రైమ్స్), యూనియన్ బ్యాంక్ డీజీఎం జవహర్ , లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్ రెడ్డి , గుంటూరు జిల్లా ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా గారు,అన్ని బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీబిజేఏ సంఘీభావ ర్యాలీ




**పెన్ పవర్, గుంటూరు, జులై 9**

దేశవ్యాప్తంగా బుధవారం కార్మిక సంఘాల సమ్మె సందర్భంగా, రాష్ట్ర కమిటీ మేరకు గుంటూరులో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీబిజేఏ నాయకత్వంలో ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నుండి బీఆర్ స్టేడియం వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో జిల్లా యూనిట్లు పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 కార్మిక చట్టాలను వెంటనే పునరుద్ధరించాలని, జర్నలిస్టుల హక్కులను పరిరక్షించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్, ప్రధాన కార్యదర్శి సాయికుమార్. ఏపీబిజేఏ గుంటూరు జిల్లా అధ్యక్షుడు బి. సువర్ణబాబు, ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్,మహేష్,శామ్యూల్, సాయి,శివ,మురళీ,అవినాష్, రవి,శ్రీను తదితరులు పాల్గొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గంభీరంగా స్పందించాలని, రద్దు చేసిన చట్టాలను వెంటనే పునరుద్ధరించాలి" అని స్పష్టంగా హెచ్చరించారు.

## నల్లబోతుల శ్రీనివాసరావుని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అన్నా





**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి జూలై 9**

మార్కాపురం పట్టణంలోని సిమ్స్ హాస్పిటల్ లో అర్ధవీడు మండలం బొల్లుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నల్లబోతుల శ్రీనివాసరావు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ జరిగింది. గాయపడిన ఆయన హాస్పటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్సీపీ సమనవ్యకర్త అన్నా రాంబాబు శ్రీనివాసులు ని పరామర్శించారు.

## సుందరయ్య కాలనీ ప్రభుత్వ పాఠశాలకు వసతులు కల్పించండి -సయ్యద్ జావిద్ అన్వర్

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జి పెన్ పవర్ జూలై 9**

ప్రభుత్వ పాఠశాల అయితే మంజూరు చేశారు కానీ కనీస వసతులు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారని కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యుడు సయ్యద్ జావిద్ అన్వర్ పేర్కొన్నారు.మార్కాపురం పరిధిలోని పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ ఏర్పడి 20 ఏళ్లు అయినప్పటికీ అద్యరేకుల షెడ్డులో ప్రభుత్వ పాఠశాలను కొనసాగిస్తున్నారని అన్నారు.సుమారు 70 మంది ఉండే విద్యార్థులకు మరుగుదొడ్లు లేవు కూర్చోవడానికి సరైన గదులు లేవని తెలిపారు.వర్షం పడితే నిల్చడానికి స్థలం కూడా లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.



## సార్వత్రిక సమ్మె విజయవంతం





**పుల్లల చెరువు పెన్ పవర్ జూలై 9**

దేశవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పుల్లలచెరువు మండలంలో విజయవంతం. దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్మికులు ఆశా కార్మికులు మధ్యాహ్నం భోజన కార్మికులు పంచాయతీ కార్మికులు స్వచ్ఛభారత్ కార్మికులు 104 108 వాహనాలలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు కమ్యూనిటీ హెల్త్ ఆఫ్ సెంటర్ సిహెచ్సిలో పనిచేసే శానిటేషన్ కాంట్రాక్ట్ కార్మికులు ఏఎన్ఎం ల్యాబ్ టెక్నీషియన్ ఫార్మసిస్ట్ కాంట్రాక్ట్ కార్మికుల లు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ప్రదర్శన తహసీల్దార్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ లో మానవహారం నిర్మించడం జరిగింది. అనంతరం సిఐటియు నాయకులు బొజ్జ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, కాంట్రాక్ట్ కార్మికులు గౌరవేతనం కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలతో శ్రమదోపిడికి పాల్పడుతుందని అన్నారు.అన్ని రంగాల గౌరవేతనం కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు,కార్మికులకు అనేక రకాలుగా ఉపయోగకరంగా ఉన్న కార్మిక చట్టాలను మార్పులు చేసి లేబర్ కోడులను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని కార్మిక చట్టాల్లో మార్పు వల్ల కార్మికులకు తీవ్రమైనటువంటి పనిగంటలకు పెరగడం శ్రమ దోపిడీ పెరగడం కనీస వేతనాల అమలు కాకపోవడం జరుగుతుందని అన్నారు.వెంటనే లేబర్ కార్డులను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఆశ అంగన్వాడి రంగంలో యాప్ ల భారం పెరిగిందని ఎఫ్ఆర్ఎస్ వల్ల నెట్ సక్రమంగా అందుబాటులో ఉండకపోవడం వల్ల హాజరు సైతం నమోదు కావడం లేదని బాలింతలు గర్భిణీలు అంగన్వాడీ సెంట్రల్ కు హాజరయ్య పిల్లలకు ఎఫ్ ఆర్ ఎస్ నిర్వహించడం నమోదు చేయడం చాలా కష్టతరంగా మారిందని ఫీడింగ్ సైతం ఇవ్వలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు వెంటనే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని మాన్యువల్ గా హాజరు నమోదు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఆశా కార్మికులకు తమ విధులలో లేనటువంటి ఎన్సిడీసీ సర్వేను బలవంతంగా హెల్త్ ఆఫీసర్లు పనిచేయించడం జరుగుతుందని అన్నారు. ఆశ అంగన్వాడి కార్మికులకు టీఏడీఏలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## గుడ్లూరు, అమ్మవారిపాలెంలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**గుడ్లూరు, పెన్ పవర్, జులై 09:**

మండలం పరిధిలోని అమ్మవారిపాలెం మరియు మండల కేంద్రంలో ఉన్న గుడ్లూరు-1 రైతు భరోసా కేంద్రాలలో మండల వ్యవసాయ అధికారి బీ.రవి కుమార్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ శాఖ మరియు అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమంలో అన్నదాత సుఖీభవ పథకం గురించి వివరిస్తూ, పొలం కలిగి రెవెన్యూ రికార్డ్ లలో వివరములు సరిగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ పథకానికి అర్హులు అని ఎం.ఏ.ఓ తెలిపారు. ఆధార్, భూవివరాలకు లింక్ చేసుకొనివారు ఎవరైనా ఉన్నట్లయితే త్వరితగతిన స్థానిక వీ.ఆర్.ఓ లను సంప్రదించి చేయించుకోవాలని సూచించారు. ఈ పథకానికి సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ఈ నెల 13వ తేదీ లోపు మీ రైతుసేవాకేంద్రం నందలి గ్రామ వ్యవసాయ లేదా ఉద్యాన సహాయకులు సంప్రదించి మీ సమస్యను తెలియపరచి గ్రీవెన్స్ మాడ్యుల్లో అప్లోడ్ చేయించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో గ్రామ నాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులు సౌభాగ్యవతి, ఏ.ఎం.సీ నుండి రెప్రజెంటేటివ్ అనీల్ మరియు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## భారత పద్మ ప్రతిభ అవార్డును అందుకోనున్న మురళీమోహన్.






**భట్టిప్రోలు,పెన్ పవర్ జూలై 9**

మనం ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా జూలై11 న హైదరాబాదులో వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారిని అవార్డులతో సత్కరించనున్నారు. అందులో భాగంగా భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలసాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు గా పనిచేస్తున్న గుర్రం మురళీమోహన్ కు భారత పద్మ ప్రతిభ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. మురళీమోహన్ ఇటీవల ఓల్డ్ లైబ్రరీ ఫ్రెండ్స్ అసోసియేషన్ స్థాపించి గ్రంథాలయంలో నిరుద్యోగులకు చేసిన సేవలకు గుర్తింపుగా, విద్యార్థినీ, విద్యార్థులకు,రిసోర్స్ పర్సన్ గా, ఉపాధ్యాయులకు సిపిఎస్ ఉద్యోగులకు,చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డును ఎంపిక చేయడం జరిగిందని మురళీమోహన్ తెలిపారు.ఈనెల 11న హైదరాబాదులో జరిగే కార్యక్రమంలో మురళీమోహన్ అవార్డు అందుకోవటం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు కర్రా అరుణ కుమారి తెలిపారు. ఈ సందర్భంగా,నక్క వెంకటేశ్వర్లు,కే కుటుంబరావు,పంతగాని ఏస్టేట్ బాబు, శివరామకృష్ణ వెంకటస్వామి,శైలజ, ఆషా లత,పోతు రాజు,ఉపాధ్యాయులు తదితరులు మురళీమోహన్ ను అభినందించారు.

## కనిగిరి మున్సిపల్ కమిషనర్‌గా కృష్ణమోహన్ రెడ్డి

**కనిగిరి ఆర్సీఇంచార్జ్ పెన్ పవర్ జులై 9**

కనిగిరి మునిసిపల్ కమీషనర్ గా పిల్లి కృష్ణమోహన్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఈయన అమరావతిలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ గా పనిచేస్తూ బదిలీపై కనిగిరికి వచ్చారు. అనంతరం మునిసిపల్ మేనేజర్ ప్రసాద్, తదితర సిబ్బంది, పట్టణ ప్రముఖులు నూతన కమీషనర్ ను సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమీషనర్ కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పిల్లి కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా శాసనసభ్యులు ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

## పీఎంశ్రీ ద్వారా 855 ప్రభుత్వ పాఠశాలలు సంపూర్ణ అభివృద్ధి - సీమాట్ డైరెక్టర్ మస్తానయ్య



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 9**

పీఎంశ్రీ పథకంలో భాగంగా రాష్ట్రంలోని 855 పాఠశాలలను సంపూర్ణ అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర సీమాట్ డైరెక్టర్ వివిన్ మస్తానయ్య అన్నారు. బుధవారం కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించారు పీఎంశ్రీ మొదటి దశలో 662 పాఠశాలలు, రెండవ దశలో 193 పాఠశాలలను కోట్లాది రూపాయలు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు పిఎం శ్రీ ద్వారా గుణాత్మక బోధన అందుతుందన్నారు. స్మార్ట్ తరగతి గదులు, గ్రంథాలయ నిర్మాణం, సైన్స్ లాబరేటరీలు, నిర్మాణ సామాగ్రి సరఫరా ఆధునిక మౌలిక సదుపాయాల కల్పన, భౌతిక వనరుల కల్పనకు ప్రాధాన్యతిస్తున్నామన్నారు. నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలల సమగ్ర అభివృద్ధి కోసం పీఎంశ్రీ పథకాన్ని అమల్లోకి తీసుకురావడం జరిగిందన్నారు. కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మెగా పిటిఎం ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పరిశీలించారు. కార్యక్రమంలో కనిగిరి, సిఎస్ పురం, పిసి పల్లి మండల విద్యాశాఖధికారులు నారాయణరెడ్డి, రాజాల కొండారెడ్డి, సంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**:తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ**



**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

కోవూరు నియోజకవర్గ శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరుస్తూ, ఆమెపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని కందుకూరు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కందుకూరు పట్టణ తెలుగు మహిళ లు అన్నారు. ప్రజా ప్రతినిధులపై, ముఖ్యంగా మహిళా ప్రజా ప్రతినిధులపై ఈ విధమైన వ్యక్తిగత దూషణలు, అసభ్యకరమైన వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమైన చర్య ఇది రాజకీయ విలువలకు పూర్తి విరుద్ధం అని అన్నారు. రాజకీయ విభేదాలు ఉన్నప్పటికీ, చర్చలు ప్రజా సమస్యలు, అభివృద్ధిపైనే జరగాలి తప్ప, వ్యక్తుల వ్యక్తిగత జీవితాలపై నీచమైన వ్యాఖ్యలు చేయడం సమాజానికి ఏ మాత్రం శ్రేయస్కరం కాదు అని అన్నారు. ఈ వ్యాఖ్యలు కేవలం వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని మాత్రమే కాకుండా, సమస్త మహిళా లోకాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయి అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలకు చోటు లేదు. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు మరింత సంయమనం పాటించాలని, ప్రజా జీవితంలో గౌరవ మర్యాదలను కాపాడాలని మేము డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నాము అని అన్నారు.

## కరేడు రైతులతో ముఖాముఖి



**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

కరేడు భూముల సేకరణను వ్యతిరేకిస్తున్న రైతులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంటు పరిశీలకులు జంకె వెంకటరెడ్డి, కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జి,మాజీ శాసనసభ్యులు మధుసూదన్ యాదవ్ లతో ముఖాముఖిగా కలిసి కరేడు పరిసర ప్రాంత భూములను ఎట్టి పరిస్థితుల్లో ఏ ప్రాజెక్టుకు భూములు ఇచ్చేది లేదని జరుగుతున్న రైతు ఉద్యమానికి వైయస్సార్ పార్టీ పూర్తి మద్దతు ఇచ్చి సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. బుర్ర మధుసూదన్ యాదవ్ రైతులతో మాట్లాడుతూ మూడు పంటలు పండే భూములను అభివృద్ధి పేరుతో ప్రాజెక్టులకు కేటాయించడం సరైనది కాదని ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు తెలియజేసింది అని రైతులతో కలిసి మద్దతు తెలిపారు. గ్రామసభ లో కరేడు పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చి రైతుల అభిప్రాయానికి భిన్నంగా భూములు సేకరించరాదని తెలియజేశాము, మనపార్టీ శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు మద్దతు తెలియజేశారు. పార్టీ రాష్ట్ర కమిటీ తరపున మాజీ మంత్రి మేరుగ నాగార్జున సంపూర్ణ మద్దతు తెలియజేశారు. త్వరలోనే రైతు బృందాన్ని ప్రతిపక్ష నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తో కలిసి ఉద్యమానికి మద్దతు సేకరిస్తామని తెలిపారు. పరిశీలకులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులు వెంట రైతు బాంధవుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి నిలబడతారని అన్ని విధాలుగా రైతులకు రైతు ఉద్యమానికి మత్స్యకారులకు మద్దతుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిలబడి తోడుగా ఉంటుందని తెలియజేశారు.

## నేడు కరేడుకు సిపిఐ రామకృష్ణ రాక

**:కరేడు రైతులతో రామకృష్ణ ముఖాముఖిని జయప్రదం చేయండి :బి సురేష్ బాబు**

**కందుకూరు పెన్ పవర్, జూలై 9:**

తమ భూముల కోసం కరేడు రైతులు చేస్తున్న ఉద్యమ పోరాటానికి కలిసి నడిచేందుకు రైతుల పూర్తిస్థాయి సమస్యలను తెలుసుకునేందుకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ నేడు కరేడు గ్రామానికి రావడం జరుగుతుందని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు తెలిపారు. బుధవారం కరేడు పంచాయతీలోని అన్ని గ్రామాలలో ఆయన పర్యటించి కరేడు గ్రామ రైతుల సమస్య పరిష్కారానికి సిపిఐ రామకృష్ణ నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి హాజరు కావాలని ప్రజలకు వివరించారు. ఇండో సోలార్ వద్దు.. మా గ్రామాలే మాకు ముద్దు అన్న నినాదంతో ముందుకు సాగుతున్న రైతుల పక్షాన సిపిఐ నిలబడుతుందని ఆయన అన్నారు. కరేడు గ్రామంలో అధికారులు నిర్వహించిన గ్రామసభను ముక్తకంఠంతో తిప్పి కొట్టిన రైతుల ఉద్యమమే చరిత్రలో మరో మైలురాయిగా నిలిచిపోతుందని ఆయన అన్నారు. కరేడు గ్రామంలో సాయంత్రం నాలుగు గంటలకు సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రైతులతో జరిపే ముఖాముఖి కార్యక్రమానికి సిపిఐ శ్రేణులు కార్యకర్తలు సానుభూతిపరులతో పాటు కరేడు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమస్యలు పరిష్కరించుకునే విధంగా ఉద్యమ కార్యాచరణ రూపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బూసి సురేష్ బాబు వెంట సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు యర్రంశెట్టి ఆనందమోహన్ ఉన్నారు.



# బాబు పాలన ప్రజారంజక పాలన

### రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు -ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు

### కూటమి పాలనపై ప్రజల్లో సంతృప్తి - ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు





**కందుకూరు పెన్ పవర్, జూలై 9**

రాజకీయాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ఇస్తున్నామని బాబు పాలన ప్రచారంజక పాలన అని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.కందుకూరు పట్టణంలోని టెక్కలి పాలెం వెంకటనారాయణ బజార్ ప్రాంతాల్లో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సుపరిపాలలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి మీకు ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రాష్ట్రానికి ఏం చేశారు , భవిష్యత్తులో ఏమేమి చేస్తారో కూడా ప్రజలకు వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఏడాది కాలంలో ప్రభుత్వం ఎన్నో మంచి పనులు చేసిందన్నారు గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందన్నారు.సంక్షేమంలో సైతం దేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా పెన్షన్ ఇస్తున్నామని సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం కింద విద్యార్థులకు ఇప్పటికే నగదు జమ చేశామన్నారు దీపం టు పథకం కింద ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు. నిరుద్యోగుల కొరకు 16,347 ఉపాధ్యాయ పోస్టులను డిఎస్సీ ద్వారా భర్తీ చేస్తున్నామని, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామని ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు పెట్టుబడికి నగదు జమ చేస్తామన్నారు. గతంలో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రవ్యాప్తంగా మూసేసిన అన్నా క్యాంటీన్ పున ప్రారంభించి ఐదు రూపాయలకే పేదవాడి ఆకలి తీరుస్తున్నామని తెలిపారు.

ప్రజా సమస్యలపై గతంలో వైసిపి ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లిన పాపాన పోలేదన్నారు, కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు ప్రతి ఇల్లు తిరుగుతున్నారని తెలిపారు. ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసినా ప్రజలతో ఎలా మలుచుకోవాలో ఇప్పటికీ జగన్ కు తెలియదని జగన్ ఐదేళ్లలో చేసింది దాచుకోవడం దోచుకోవడం తప్ప ప్రజలకు సరైన సంక్షేమ పథకాలు అందించలేదని విమర్శించారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తుందని తెలిపారు. ముందుగా కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కి వార్డు నాయకులు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు చదలవాడ కొండయ్య, ముచ్చు శ్రీనివాసరావు, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, రవిచంద్ర, కల్లూరి శైలజ, మహర్షి శీను, వార్డు అధ్యక్షుడు నజీర్ భాష వార్డు నాయకులు షేక్ నజీర్, మూస, జియావుద్దీన్, షేక్ బాజీ, షేక్ కరిముల్లా, షేక్ మున్నా ,మురారిశెట్టి వెంకటసుబ్బారావు, తాత లక్ష్మీనారాయణ, కోట వెంకట నరసింహం, మురారిశెట్టి సుధీర్, ఇస్కాల మధు, దేసు రామ్మూర్తి, పాదర్తి నారాయణ, ఇమ్మడిశెట్టి సుబ్బరాయుడు, బీజేపురి శ్రీను, షేక్ రూబీ, అహ్మద్ బాషా, గౌస్ బాషా, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ భాష, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కనీసం వేతనం ఎక్కడ మోడి..?

### కార్మికుల జోలికి వచ్చావు.. నిన్ను గద్దె దింపటం ఖాయం

### నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలి





**కందుకూరు పెన్ పవర్, జూలై 9:**

కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, పని ప్రదేశాల్లో కార్మికులకు రక్షణ కల్పించాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని జూలై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కందుకూరు పట్టణంలో ఏఐటీయూసీ, సిఐటియు ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం నుండి పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేపట్టారు. ముందుగా పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మాలకొండయ్య మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం గత 11 ఏళ్లల్లో కార్మిక చట్టాలను నీరుగార్చిందని, సులభతర వాణిజ్యం నెపంతో కార్మికులకు వ్యతిరేకంగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మికులు బ్రిటిష్ కాలం నాటి చట్టాలను సైతం మార్పులకు చర్యలు ఆచరిస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును హరిస్తు 10 గంటలు పనికి పెంచారని అగ్రహం వ్యక్తం చేశారు. ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి, సెక్యూరిటీ, స్కీం కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మోడీకి మద్దతు తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎవరు అధికారంలో ఉంటే వారు వారి అధికారం నిలబెట్టుకోవాలన్న కోరికతో కార్మిక చట్టాలను, ప్రజా వ్యతిరేక విధానాలను మన రాష్ట్రంలో అమలు చేయటానికి మద్దతు తెలుపుతున్నారని వారు దుయ్యపట్టారు.ఎన్నికల హామీల్లో మాకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే మళ్లీ ఉద్యమ బాట పట్టి మా న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు ఎంత కాలమైనా పోరాటం చేస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే మురళి వై ఆనందమోహన్, ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాకుమాని రమణమ్మ, సిఐటియు జిల్లా నాయకులు గౌస్, సిఐటియు పట్టణ అధ్యక్షులు డిరామ్మూర్తి, ఏఐటీయూసీ నాయకులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి చేవూరి దుర్గాప్రసాద్, కత్తి విజయ్, పులి నాగేశ్వరరావు, రిటైర్డ్ వార్డెన్ సామాజికవేత్త బి వెంకటేశ్వర్లు, మెండా మహీంద్ర, జె రవి, కంకణాల బ్రహ్మయ్య, రమేష్, సిఐటియు నాయకులు టి వెంకట్రావు, బి.యం. రాయుడు, ఐద్వా జిల్లా నాయకులు ఎస్కే మున్వర్ సుల్తానా, ఐద్వా కందుకూరు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ, ఆశావర్కర్ల కు పని భారం తగ్గించాలి






**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 9**

అంగన్వాడీ వర్కర్స్, ఆశావర్కర్లకు పని భారం తగ్గించాలని సిఐటియు జిల్లా నాయకులు కుమార్ డిమాండ్ చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం స్థానిక వలేటివారిపాలెం లో సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీసవేతనాలు ఇవ్వాలని, అధిక ధరలు తగ్గించాలని, పని గంటలను తగ్గించాలని, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. సందర్భంగా స్థానిక తహసిల్దార్ ఆఫీస్ వద్ద నుండి ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జల్లా నాయకులు కుమార్ మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యజమానులకు అనుకూలంగా కార్మిక చట్టాలను సవరించడం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగమే పని గంటలను 8 నుండి 12 గంటలకు పెంచాయని, దీనికి మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిందని పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో అంగన్వాడీ లు, ఆశా వర్కర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వీరిని ప్రభుత్వం వెబ్సైట్లో ప్రభుత్వం ఉద్యోగులుగా చెప్పటం దారుణమైన పేర్కొన్నారు. ఫలితంగానే వీరికి సంక్షేమ పథకాలు ఒక్కటి కూడా వర్తించడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వ వెబ్సైట్లో వీరిని ప్రభుత్వ ఉద్యోగులు అనే దానిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉన్న హక్కులన్నీ యదా విధంగా అమలు చేయాలని కోరారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరలు పెరిగినప్పుడు వేతనాలను సవరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దువ్వూరి జాన్ , మండల అంగన్వాడీ యూనియన్ నాయకురాలు ఏం జయలక్ష్మి,సిఐటియు మండల నాయకురాలు పి. భారతి, అంగన్వాడి యూనియన్ మండల నాయకురాలు కే రాధ, ఎస్ అరుణ, కే చెంచులక్ష్మి, ఎస్ సంపూర్ణ, వరలక్ష్మి ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకులు ఎస్.కె నూర్జహాన్, జి ఆదిలక్ష్మి, ఎన్ కోటేశ్వరి, ఎల్ లక్ష్మీరాజ్యం, పద్మ, జి చంద్రకుమారి, మధ్యాహ్న భోజన కార్మికురాలు సుశీల, వీఆర్ఏల సంఘం మండల నాయకులు బ్రహ్మయ్య,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సతీష్, ఆదెమ్మ, తదితులు పాల్గొన్నారు.

## సబ్ జైలు తనిఖీ






**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జులై 9**

ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు మార్కాపురం లోని సబ్ జైలును అడిషనల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ యం. బాలాజీ తనిఖీ చేశారు .ఈ సందర్భంగా న్యాయమూర్తి విచారణ ఖైదీలను, కేసులలో శిక్షను అనుభవిస్తున్న ఖైదీలను, వారి కేసుల వివరములను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. తరువాత జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన మానవ జన్మ ను మంచిని,చెడును గ్రహించే విచక్షణ జ్ఞానం మనుషులు కలిగి ఉండాలన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సత్సంబంధాలు ఉండాలని, అవి కొరవడిన రోజు మానవ సంబంధాలు, కుటుంబ సంబంధాలు విచ్ఛిన్నమైనప్పుడు సమాజంలో శాంతి ఉండదన్నారు. మనుషులు ఆవేశంతో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి, నిగ్రహం నశించి నేరాలకు పాల్పడుతున్నారని, తద్వారా కుటుంబ సభ్యులను కోల్పోతున్నారని, ప్రతి ఒక్కరు చట్టాలను అతిక్రమించకూడదన్నారు. మత్తు పదార్థాలను వాడిన యువత ఆరోగ్యాన్ని నిర్వీర్యం చేసుకోవడమే కాక కుటుంబ సభ్యులకు దూరమవుతున్నారని తెలిపారు.ఇంద్రియ నిగ్రహం లేక నేరాలకు పాల్పడుతున్నారని చేసిన తప్పులకు పశ్చాతాపం చెంది, చెడు అలవాట్లను వీడి పటిష్టమైన కుటుంబ వ్యవస్థను ఏర్పరచు కోవాలన్నారు. బెయిలు ,అరెస్టు ఉచిత న్యాయ సహాయం గురించి అవగాహన కల్పించారు. విచారణ ఖైదీలకు అందుతున్న సదుపాయాల ను, వారికి అందుతున్న ఆహారము పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం నందు సబ్ జైల్ సూపరెండేంట్ ,కోర్ట్ సిబ్బంది ,జైలు సిబ్బంది. పాల్గొన్నారు.

## తల్లికి వందనం ద్వారా రూ.4.18 కోట్ల లబ్ది

**మండల విద్యాశాఖాధికారి కొండారెడ్డి**

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 9**

తల్లికి వందనం పథకం ద్వారా మండలంలోని 3216 మంది లబ్ధిదారులకు రూ.4.18 కోట్ల మేర లబ్ధి చేకూరినట్లు మండల విద్యాశాఖాధికారి రాజాల కొండారెడ్డి అన్నారు బుధవారం స్థానిక మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వడ్డే పాలెం పాఠశాలలను పరిశీలించి, మెగా తల్లిదండ్రుల సమావేశ ఏర్పాట్లను సమీక్షించారు ప్రభుత్వ నేరుగా డిబిటి విధానం ద్వారా తల్లుల ఖాతాలకు నిధులు జమ చేశారని, ఇంకా ఎవరికైనా జమ కాకున్నా కొత్తగా 1వ తరగతిలో చేరిన వారికి కూడా గురువారం జమ చేస్తున్నారని తెలిపారు మెగా పిటిఎం నాడు మండలంలో 2411 మొక్కలను విద్యార్థులతో నాటిస్తున్నామని వారిని గ్రీన్ అంబాజిడర్లుగా గుర్తించి గ్రీన్ పాస్పోర్టులు అందిస్తామని అన్నారు మండలంలోని అన్ని పాఠశాలల్లో మెగా పీటీఎం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసామని, సమావేశాన్ని హాజరయ్యే తల్లిదండ్రులు, అతిథులకు పాఠశాలలో మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు తెలిపారు ఎంఈఓ వెంట క్లస్టర్ ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నీసా బేగం, సి ఆర్ పి సతీష్ కుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.



# రాజస్థాన్ లో కుప్పకూలిన జాగ్వార్ యుద్ధ విమానం... ఏం జరిగింది?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్) కు చెందిన జాగ్వార్ యుద్ధ విమానం కూలిపోయిందని తెలుస్తోంది. రాజస్థాన్ లోని చురు జిల్లాకు చెందిన భానుడా గ్రామ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుందని తెలుస్తోంది. అయితే... ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ ఘటనలో ఒకరి మృతదేహాన్ని గుర్తించారని అంటున్నారు.అవును... రాజస్థాన్ లోని చురు జిల్లాలోని భానుడా గ్రామం సమీపంలో బుధవారం జాగ్వార్ ఫైటర్ జెట్ కూలిపోయిందని తెలుస్తోంది. ఈ ప్రమాదంలో వైమానిక దళ పైలట్ మరణించినట్లు జాతీయ మీడియాలో కథనాలొస్తున్నాయి. ఈ విమానం సూరత్ గఢ్ వైమానిక స్థావరం నుండి బయలుదేరిన తర్వాత ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది.ఈ సమయంలో సహాయక చర్యల నిమిత్తం పోలీసు బృందాలను ఘటనా స్థలానికి పంపినట్లు చెబుతున్నారు. ఈ సందర్భంగా స్పందించిన స్థానిక స్టేషన్ ఎస్.హెచ్.ఓ. కమలేష్... క్రాష్ సైట్ సమీపంలో మానవ అవశేషాలు కనుగొనబడ్డాడని.. అయితే ప్రాణనష్టానికి సంబంధించి ఐఏఎఫ్ నుండి అధికారిక ధృవీకరణ రావాల్సి ఉందని అన్నారు!కాగా... ఈ సంవత్సరం జాగ్వార్ విమానం కూలిపోవడం ఇది రెండవసారి అనే సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఈ ఏడాది ఏప్రిల్ లో గుజరాత్ లోని జామ్ నగర్ వైమానిక దళ స్టేషన్ సమీపంలోని శిక్షణా కార్యక్రమంలో ఐఏఎఫ్ జాగ్వార్ కూలిపోయింది. ఆ విమానం జామ్ నగర్ కు సుమారు 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న సువర్దా గ్రామం సమీపంలోని మైదానంలో కూలిపోయింది.ఠంఈ ప్రమాదంలో ఇద్దరు పైలట్లలో ఒకరు సురక్షితంగా బయటపడగలిగారు! ఇందులో భాగంగా.. పైలట్లలో ఒకరైన సిద్ధార్థ్ యాదవ్ తన కో-పైలట్ ను సకాలంలో బయటకు పంపించడంతో ఆయన స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. అయితే దురదృష్టవశాత్తు యాదవ్ సకాలంలో జెట్ నుండి బయటకు రాలేకపోయాడు.

# బీజేపీ ప్రెసిడెంట్ మాధవ్ ఫస్ట్ డిమాండ్ ఇదే..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ బీజేపీ అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి బీజేపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం లెనిన్ సెంటర్ లోని కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూల మాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాధవ్ ఆసక్తికరమైన డిమాండ్ చేశారు. బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన చేసిన ఈ డిమాండ్ పై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాల్సివుందని అంటున్నారు.పార్టీ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం లెనిన్ సెంటర్ కు వెళ్లిన మాధవ్.. విజయవాడ లెనిన్ సెంటర్ పేరును మార్చాలని కోరారు. మన దేశానికి ఎటువంటి సంబంధం లేని లెనిన్ పేరు ప్రముఖ కూడలికి పెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే మాధవ్ చేసిన డిమాండ్ పై ఆసక్తికర చర్చ జరుగుతోంది. విజయవాడలోని ప్రముఖ కూడళ్లలో లెనిన్ సెంటర్ ఒకటి. 1980ల్లో ఈ సెంటరులో లెనిన్ విగ్రహం పెట్టినప్పటి నుంచి ఆ పేరుతోనే పిలుస్తారు. పుస్తక ప్రియులకు, విద్యార్థులు, కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారికి ఈ సెంటర్ అతి ముఖ్యమైనది.విజయవాడ కార్పొరేషన్ లో కమ్యూనిస్టులు పాలించిన రోజుల్లో లెనిన్ విగ్రహం ఏర్పాటు చేశారు. దాదాపు 40 ఏళ్లుగా ఎంతో ప్రాచుర్యం పొందిన లెనిన్ సెంటర్ పేరు మార్చాలని ఇప్పటివరకు ఎలాంటి ప్రతిపాదన లేదు. రష్యన్ విప్లవకారుడు, కమ్యూనిస్టు రచయితగా లెనిన్ ప్రాముఖ్యత గడించారు. మన దేశంతో ఎటువంటి సంబంధాలు లేనప్పటికీ, లెనిన్ స్ఫూర్తిని గుర్తించడానికి ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. సుమారు 45 ఏళ్లుగా ఈ విగ్రహం నగరంలో అత్యంత ప్రజాదరణ పొందిన ల్యాండ్‌మార్క్‌లలో ఒకటిగా గుర్తింపు తెచ్చుకుంది. ఎత్తైన వేదికపై నిలబడి ఉన్న ఈ విగ్రహాన్ని స్వచ్ఛమైన నల్ల పాలరాయితో చెక్కారు. ప్రతి సంవత్సరం మే 1వ తేదీన, కార్మిక దినోత్సవాన్ని భారీగా నిర్వహిస్తారు. ఇక ఇంతటి గుర్తింపు ఉన్న కూడలిని విశ్వనాథ సత్యనారాయణ పేరుగా మార్చాలని బీజేపీ అధ్యక్షుడు మాధవ్ డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై ప్రభుత్వం, ప్రజల నుంచి ఎలాంటి రెస్పా వస్తుందనేది చూడాల్సివుంది.

# రమ్య మర్డర్ మిస్టరీ తేలింది.. లవ్ చేసి దూరం పెట్టిందని చంపేశాడు

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రేమించటం అంటే.. ప్రాణాలు తీయటమా అన్నట్లు కొందరి తీరు ఉంటోంది. తమను ప్రాణంగా ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నో చెప్పినా.. పెళ్లి వద్దకు విషయం వచ్చిన తర్వాత దూరం జరిగితే అందుకు కారణం సవాలచ్చ ఉండొచ్చు. స్వార్థమే తప్పించి ఇంకేమీ ఉండదని అనుకోవటమూ తప్పే. ప్రేమించిన అమ్మాయి పక్కాగా పెళ్లి చేసుకోవాలని.. లేదంటే ప్రాణాలు తీసినా తప్పే లేదన్నట్లుగా వ్యవహరించే సైకో ప్రేమికులు కొందరు ఉంటారు. ఇప్పుడు అలాంటి మైండ్ సెట్ తోనే సంగారెడ్డి జిల్లాకు చెందిన రమ్య అనే యువతిని దారుణంగా హత్య చేశారు.ఈ మర్డర్ మిస్టరీని పోలీసులు చేధించారు. ప్రేమించిన తర్వాత పెళ్లికి తల్లిదండ్రులు ఒప్పుకోని నేపథ్యంలో ప్రేమించినోడ్ని రమ్య పక్కన పెట్టిందని.. ఆ కోపంతో కక్ష కట్టిన ప్రవీణ్ కుమారు ఆమెను హత్య చేశాడు. అనంతరం ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేసినా.. బతికిపోయాడు. తనకు దక్కనిది ఇంకెవరికీ దక్కకూడదన్న ఉద్దేశంతోనే ఈ తరహా దారుణానికి పాల్పడినట్లుగా చెబుతున్నారు.మెదక్ జిల్లాకు చెందిన పాతికేళ్ల ప్రవీణ్ కుమార్.. బండ్లగూడలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదివే 23 ఏళ్ల రమ్యతో కొన్నేళ్లుగా ప్రేమ వ్యవహారం నడుస్తోంది. తన ప్రేమ విషయాన్ని రమ్య తల్లిదండ్రులకు ప్రవీణ్ కుమార్ చెప్పాడు. ఇద్దరం ఒకరినొకరం ఇష్టపడుతున్నామని.. పెళ్లి చేసుకుంటామని చెప్పగా.. అందుకు రమ్య తల్లిదండ్రులు ఒప్పుకోలేదు.ఇటీవల కాలంలో రమ్య తల్లిదండ్రులు ఆమెకు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. అప్పటి నుంచి రమ్య అతడ్ని దూరం పెడుతోంది. వారం రోజులుగా ప్రవీణ్ ఫోన్ చేస్తున్నా.. ఫోన్ కాల్ ఎత్తటం లేదు.దీంతో రగిలిపోయిన ప్రవీణ్.. తనకు దక్కనిది ఇంకెవరికీ దక్కకూడదన్నట్లుగా భావించి.. ఆమెను హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. సోమవారం ఉదయం రమ్య తల్లిదండ్రులకు ఆఫీసుకు వెళ్లిన తర్వాత.. ఆమె ఇంటి వెనుక వైపు నుంచి ఇంట్లోకి ప్రవేశించి.. ఆమెతో వాగ్వాదానికి దిగాడు.అనంతరం ఆవేశంతో ఆమెపై కత్తి దూసి.. గొంతు కోసి చంపాడు. తాను కూడా బతక్కూడదన్న ఉద్దేశంతో కత్తితో పొడుచుకున్నాడు. అయితే.. అతడి సూసైడ్‌అటెంప్ట ఫలించలేదు. ప్రస్తుతం ప్రవీణ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రేమ పగను.. ప్రతీకారాన్ని పెంచుతుందా? ఒకవేళ అదే నిజమైతే.. అది ప్రేమ ఎంత మాత్రం కాదు. ప్రేమ త్యాగాన్ని కోరుతుందన్న మాటకు భిన్నంగా ప్రతీకారంతో ప్రాణాలు తీస్తున్నది ప్రేమ ఎంత మాత్రం కాదు. ప్రేమించినోళ్లు తమకు దక్కకుంటే ప్రాణాలు తీయాలన్న మైండ్ సెట్ ఉన్నోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

# ఉగ్రవాది గురించి బుకాయించి పరువు తీసుకొన్న పాక్ మాజీ మహిళా మంత్రి!



**హైదరాబాద్ పెన్ పవర్:** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టి పాక్ లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసింది. ఈ సమయంలో సుమారు 100 మంది వరకూ ఉగ్రవాదులు మృతి చెందారు! ఈ సమయలో మురీద్కేలోని లష్కరే శిబిరంపై జరిగిన దాడిలో మృతి చెందిన వారికి నిర్వహించిన అంత్యక్రియల్లో అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నాడు. అయితే అతడు ఉగ్రవాది కాదని పాక్ వాదించింది. ఈ సమయంలో ప్రపంచానికి రెడ్ హ్యాండెడ్ గా దొరికిపోయింది! అవును... ఆపరేషన్ సిందుర్ కారణంగా మృతిచెందిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో... ఉగ్రమూకలతో పాక్ కు ఉన్న అనుబంధం మరింత అధికారికంగా వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాకిస్థాన్ మాజీ విదేశాంగ మంత్రి హీనా రబ్బానీ ఖర్ ఇటీవల ఓ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అంతర్జాతీయ ఉగ్రవాదిని 'సాధారణ వ్యక్తి' అంటూ వెనకేసుకొచ్చారు. ప్రపంచం ముందు పరువు పోగొట్టుకున్నారు! వివరాల్లోకి వెళ్తే... ఇటీవల హీనా రబ్బానీ ఇచ్చిన ఇంటర్వ్యూలో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టడంతో చనిపోయిన ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ నేతృత్వం వహించాడని.. అతడిని అంతర్జాతీయ టెర్రరిస్టుగా అమెరికా ప్రకటించిందనే విషయానికి సంబంధించిన ప్రశ్నను ఎదుర్కొన్నారు. దీనికి ఆమె చెప్పిన సమాధానంతో పరువు పోగొట్టుకున్నారు.

ఇందులో భాగంగా.. 'మీరు ఉగ్రవాది అంటూ ఆధారాల్లో చూపెడుతున్న వ్యక్తి.. మీరు అనుకొంటున్న ఉగ్రవాది కాదు. పాకిస్థాన్ లో లక్షల మంది అబ్దుల్ రవూఫ్ లు ఉన్నారు' అని ఆమె పేర్కొన్నారు. దీంతో ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు స్పందిస్తూ.. అంత్యక్రియల సందర్భంగా విడుదల చేసిన ఫోటో ఫేక్ అని చెప్పలేదని.. ఆ వ్యక్తి ఓ రాజకీయ పార్టీకి చెందినవాడని, అతడి నేషనల్ ఐడీ నెంబర్ ను కూడా విడుదల చేశారని గుర్తుచేశారు. ఇదే సమయంలో... అమెరికా ఉగ్ర జాబితాలో వెల్లడించిన ఐడీ, ఆ నేషనల్ ఐడీ ఒకటే అని సదరు జర్నలిస్టు హీనాకు వివరించారు. దీంతో... ఒక్కసారిగా షాకైన హీనా రబ్బాని.. సర్దిచెప్పుకొనేందుకు ప్రయత్నించారు. అప్పటికీ పాక్ ఐఎస్ఐ ప్రజాసంబంధాల విభాగం మాత్రం భారత్ చెబుతున్న రవూఫ్ అతడు కాదన్న విషయాన్ని వెల్లడించిందని హీనా చెప్పుకొచ్చారు. ఆమె ఎంత సమర్ధించుకున్నా.. ప్రపంచానికి అసలు వాస్తవం తెలుసనే విషయాన్ని మరిచారు!కాగా... భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ లో 9 ఉగ్రవాద శిబిరాలు, సుమారు 100 మంది ఉగ్రమూకలు మట్టుపెట్టబడిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో మరణించిన ఉగ్రవాదులకు అంత్యక్రియలు జరిగాయి. ఇందులో భాగంగా... లాహోర్ సమీపంలోని మురిద్కేలోని ఉగ్రవాద సంబంధిత ప్రదేశంలో జరిగిన అంత్యక్రియల్లో ప్రార్థనలకు లష్కరే తోయిబా ఉగ్రవాది హాఫీజ్ అబ్దుల్ రవూఫ్ నాయకత్వం వహించిన సంగతి తెలిసిందే.

ఇలా అతడు నాయకత్వం వహించిన ఉగ్రవాదుల అంత్యక్రియల కార్యక్రమంలో పాకిస్థాన్ ఆర్మీ సిబ్బంది, పోలీసులు కూడా పాల్గొన్నారు. దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు నెట్టింట వైరల్ గా మారాయి. అయితే... ఆ అంత్యక్రియల్లో పాల్గొన్న అబ్దుల్ రవూఫ్.. మీరనుకుంటున్న అబ్దుల్ రఫూవ్ కాదంటూ బుకాయించిన పాక్ నేత తాజాగా పరువు పోగొట్టుకున్నారు.

# పిఠాపురం వర్మకే...మిత్రుల సీట్లలో టీడీపీ మాస్టర్ ప్లాన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ మొత్తం 175 స్థానాల్లో పోటీ చేయగల క్యాడర్ ని కలిగి ఉంది. ఆ పార్టీది నాలుగు దశాబ్దాల పై దాటిన చరిత్ర. గ్రౌండ్ లెవెల్ లో టీడీపీకి మంచి బలం ఉంది. క్యాడర్ బేస్డ్ పార్టీగా ఇన్నేళ్ళలోనూ టీడీపీ పటిష్టంగా ఉంది. అటువంటి టీడీపీ పొత్తుల పేరుతో కొన్ని సీట్లు త్యాగం చేయడం అంటే కష్టమే. అయితే పై స్థాయిలో అధికారం దక్కాలీ అంటే కొన్ని ఇలాంటివి తప్పవు.అంత మాత్రం చేత పొత్తులో పోటీ చేసి మిత్రులు గెలిచిన సీట్లలో టీడీపీ వదులుకోవడం అన్నది ఉండదు కదా. పైగా బలమైన క్యాడర్ ఉన్న చోట టీడీపీ పార్టీని అలక్ష్యం చేసే ఆలోచనలో అసలే లేదని అంటున్నారు. రాజకీయాల్లో పొత్తులు అన్నవి వ్యూహాత్మకమైన ఎత్తుగడలు పార్టీకి అన్ని చోట్లా బలం ఉండాలి, బలగం ఉండాలి, రేపటి రోజున ఎక్కడ నుంచి ఎవరు పోటీ చేసినా క్యాడర్ నుంచి మంచి రియాక్షన్ రావాలి. అంతా సహకరించాలి అంటే తమ పార్టీని ఎలాంటి రాజీలూ పేచీలు లేకుండా డెవలప్ చేసుకోవాల్సిందే అన్నది టీడీపీ ఆలోచన.అందుకే మిత్రులు గెలిచిన సీట్లలో ఎలాంటి మొహమాటాలకు పోకుండా బలమైన వారిని సమర్ధులను ఎంపిక చేసుకుని మరీ ఆయా నియోజకవర్గాలకు ఇంచార్జిలుగా చేయడం మీద టీడీపీ దృష్టి సారించింది. ఇందులో భాగంగా పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ ఇంచార్జి బాధ్యతలను వర్మకే తిరిగి అప్పగించారు. ఆయన పార్టీ కోసం పాతికేళ్ళుగా కష్టపడుతూ వస్తున్నారు. గతంలో ఎమ్మెల్యేగా కూడా మంచి మెజారిటీతో గెలిచి వచ్చారు.ఈసారి పొత్తులో ఈ సీటు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి వెళ్ళిపోయింది. అయినా సరే పొత్తు ధర్మంలో భాగంగా పవన్ ని భారీ మెజారిటీతో గెలిపించే విషయంలో వర్మ చాలా కష్టపడ్డారు. ఇక వర్మకు ఎమ్మెల్సీ ఇస్తామని చెప్పారు. కానీ ఆ హామీ నెరవేరలేదు.



అయితే ఇటీవల కాలంలో చంద్రబాబు ఆయనను పిలిచి మాట్లాడారు అని అంటున్నారు. తగిన న్యాయం చేస్తామని చెప్పి మరీ ఇంచార్జి పదవిని ఆయనకే ఇచ్చారని అంటున్నారు. దాంతో పిఠాపురంలో టీడీపీ సైకిల్ ని పరుగులు పెట్టించే పనిలో వర్మ కచ్చితంగా ఉంటారు అనడంలో సందేహం లేదు. అక్కడ జనసేన పటిష్టం అవుదామని చూస్తోంది. ఎందుకంటే ఏకంగా పవన్ కళ్యాణ్ అక్కడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. పైగా ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. దాంతో ఇపుడు కాకపోతే మరెప్పుడు అన్నట్లుగా జనసేన దూకుడు చేస్తోంది. మరో వైపు టీడీపీ తన బలం కోల్పోకుండా వర్మ అన్ని విధాలుగా పరిశ్రమించి కాసుకొస్తున్నారు. ఒక దశలో జనసేన వర్సెస్ వర్మ అన్నట్లుగా కూడా పిఠాపురం పొలిటికల్ స్టోరీ సాగింది. అయినా సరే ఇపుడు ఏరి కోరి వర్మను ఇంచార్జిగా తిరిగి నియమించడం అంటే మిత్రుల విషయంలో రాజకీయం రాజకీయమే అన్నట్లుగా టీడీపీ స్టాండ్ ఉందని అంటున్నారు.

ఇక జనసేన 21, బీజేపీ 8 సీట్లలో గెలిచాయి. దాంతో ఈ 29 చోట్ల బలమైన నాయకులను ఇంచార్జిగా నియమిస్తున్నారు. ఇక్కడ క్యాడర్ కి జోష్ తెచ్చేలా ఉత్సాహవంతులైన ఇంచార్జిలను నియమించాలన్నది టీడీపీ ఆలోచన. ఆ విధగ్నా ఇదే వరసలో చూస్తే కాకినాడ రూరల్ నుంచి పిల్లి అనంతలక్ష్మి ఇంచార్జిగా ఉన్నారు. సహాయ సమన్వయకర్తగా కటకంశెట్టి బాబీ ఉన్నారు. పిల్లి అనంతలక్ష్మి మీద పార్టీలో అసంతృప్తి ఉండడంతో బాబీకే ఈ ఇంచార్జి పగ్గాలు అప్పగిస్తారు అని అంటున్నారు.అలాగే అనపర్తి అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జిగా బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్ కి బాధ్యతలు అప్పగించనున్నారు అంటున్నారు. అలాగే రాజోలు ఇంచార్జిగా గుబ్బల శ్రీనివాస్, విజయవాడ పశ్చిమకు ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తిరుపతికి సుగుణమ్మ, అవనిగడ్డకు బొబ్బా గోవర్ధనలను నియమిస్తారు అని అంటున్నారు. ఇంతే కాకుండా మిత్రులు ఉన్న మిగిలిన అసెంబ్లీ నియోజకవర్గాలలో కూడా బలమైన ఇంచార్జిలను నియమించాలని పార్టీ ఆలోచిస్తోందిట. మొత్తానికి మిత్రులకు విడిచిపెట్టిన సీట్లు వారు గెలిచిన చోట్ల కూడా సైకిల్ జోరు చేసేలా మాస్టర్ ప్లాన్ తో అధినాయకత్వం ఉందని అంటున్నారు.

# జగన్ ఈవెంట్ పాలిటిక్స్.. టీడీపీ ట్వీట్ల వార్



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి జగన్ బంగారుపాళ్యం పర్యటనపై టీడీపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. జగన్ పర్యటన సందర్భంగా వైసీపీ కార్యకర్తలు అత్యుత్సాహం చూపారని, మామిడి కాయలను నేలపై పారబోసి ట్రాక్టర్లతో తొక్కి వికృత చేష్టలకు పాల్పడ్డారని ధ్వజమెత్తింది. టీడీపీ అధికారిక ఎక్స్ ఖాతాలో వైసీపీ కార్యకర్తల వీడియోలు మామిడికాయలను రోడ్డుపై పారబోసి ట్రాక్టర్లతో తొక్కంచిన వీడియోలు, ఫొటోలను షేర్ చేసింది. ఈ సంఘటనపై వరుస ట్వీట్లతో టీడీపీ హోరెత్తించింది.

అంతేకాకుండా మాజీ సీఎం జగన్ పర్యటనను ఈవెంట్ పాలిటిక్స్ గా అభివర్ణించింది. మిర్చి రైతుల పరామర్శ పేరిట గుంటూరు మిర్చియార్డులో మిర్చి బస్తాలను మాయం చేశారని, పొగాకు రైతుల పరామర్శ పేరుతో పొగాకు బేళ్ల ధ్వంసం చేశారని, మామిడి రైతుల పరామర్శ పేరుతో మామిడి పంట నాశనం చేశారని మరో ట్వీట్ చేసింది. ఇక దొంగతనం.. ధ్వంసం.. నాశనం... ఇదే జగన్ మార్క్ పరామర్శ అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించింది.

ఇక బంగారుపాళ్యం పర్యటనపై మరో ట్వీట్ లో "మామిడి రైతుల పరామర్శ పేరిట చేపట్టిన ఈవెంట్ పాలిటిక్స్ లో వైసీపీ నేతల వికృత చర్యలు" అంటూ మామిడికాయలను రోడ్డుపై పారబోసిన వీడియోను షేర్ చేసింది. మార్కెట్ లో అమ్మాల్సిన మామిడి కాయలను తెచ్చి రోడ్డుపై కాన్వాయ్ ముందు పోసి డ్రామా అడుతున్నారని మండిపడింది. "జగన్ వచ్చిన సమయంలో రోడ్డుపై పంటను పారబోసి ఆ దృశ్యాల ద్వారా తప్పుడు ప్రచారం చేసేందుకు ఈవెంట్ ప్లానింగ్. తమను ఎవరూ పట్టించుకోలేదని అని జగన్ కు రైతులు చెప్పినట్లుగా చిత్రీకరించడానికి స్క్రిప్ట్ ప్రకారం రోడ్డుపై మామిడి పంట." అంటూ ఆ ట్వీట్ లో విమర్శలు గుప్పించింది.

ఇక మరో ఫొటోను షేర్ చేస్తూ కాన్వాయ్ కింద పడి చావడం ఎందుకు అనుకున్నారో ఏమో దరిదాపుల్లోకి ఎవరూ రావడం లేదంటూ జగన్ వాహనం వద్ద జనం లేని ఫొటోను షేర్ చేసింది టీడీపీ. అదేవిధంగా ముందుగా అనుకున్న స్క్రిప్ట ప్రకారం మామిడి కాయలను రోడ్డుపై పారబోశారంటూ మరో ట్వీట్ వదిలింది. "జగన్ మెప్పు కోసం మామిడి పంటను రోడ్డు మీద పారబోయాలని ఒక్కరోజు ముందే ప్లాన్ చేసిన వైసీపీ బ్యాచ్....అనుకున్న డ్రామా ప్రకారం పైశాచికంగా మామిడి పంట రోడ్డుమీద పారబోసిన పిల్ల సైకోలు" అంటూ ఆ ట్వీట్ లో ఘాటు వ్యాఖ్యలు చేసింది.

ఈ ట్వీట్ వార్ లోనే మరోసారి "రైతులు కష్టపడి పండించిన పంటని, ట్రాక్టర్ కి వైసీపీ జెండాలు కట్టుకుని, రోడ్డు పై పారబోస్తూ, వాటిని టైర్లతో తోక్కిస్తూ, కాళ్ళతో తొక్కుతూ, డ్యాన్సులు వేస్తున్నారు ఉన్మాదులు. ఈ ఉన్మాదుల వికృత చేష్టలు చూసి, జగన్ నవ్వుకుంటూ ఆనంద పడుతున్నాడు" అంటూ వ్యాఖ్యానించింది. టీడీపీ అధికారిక ఖాతాలో సుమారు పది ట్వీట్లు వేయడంతో జగన్ పర్యటనను ఆ పార్టీ ఎంతో సీరియస్ గా తీసుకుందని అర్థమవుతోందని అంటున్నారు విశ్లేషకులు. అయితే టీడీపీ వరుస ట్వీట్లతో విరుచుకుపడితే విపక్షం నుంచి కేవలం ఒక ట్వీట్ పై మాత్రమే స్పందన కనిపించింది. జగన్ పర్యటనలో జనం లేరన్న టీడీపీ ఫొటో ట్వీట్ ను జత చేస్తూ భారీ జనసమూహంతో జగన్ ఉన్న ఫొటోను పోస్టు చేసింది. టీడీపీ ఫేక్ ప్రచారాలు చేస్తోందని వైసీపీ కౌంటర్ ఇచ్చింది.

## ముల్డర్ బయపడ్డాడు.. తప్పు చేశాడు.. నేనైతే కొట్టేవాడిని:
# సఫారీ ఆల్ రౌండర్‌పై గేల్ విమర్శలు





**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికా ఆల్ రౌండర్ వియాన్ ముల్డర్ టెస్టుల్లో లారా సాధించిన 400 పరుగుల వ్యక్తిగత స్కోర్ ను బ్రేక్ చేసేందుకు సువర్ణావకాశం లభించినా వదులుకోవడం ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. బులవాయో వేదికగా క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ లో ముగిసిన రెండో టెస్టు రెండో రోజు 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఉన్నప్పుడు సౌతాఫ్రికా తమ ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. దీంతో ప్రపంచ క్రికెట్ మొత్తం ఒక్కసారిగా షాక్ కు గురైంది. లంచ్ తర్వాత రెండో సెషన్ లో ఈ సఫారీ కెప్టెన్ లారా రికార్డ్ బ్రేక్ చేస్తాడని క్రికెట్ అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూసిన వారికి నిరాశే మిగిలింది. ముల్డర్ నిర్ణయంపై వెస్టిండీస్ విధ్వంసకర వీరుడు క్రిస్ గేల్ విమర్శలు వ్యక్తం చేశాడు.

ఒక రేడియో కార్యక్రమంలో మాట్లాడుతూ.. గేల్ తన నిర్ణయం పట్ల నిరాశ వ్యక్తం చేశాడు. అలాంటి అవకాశం వచ్చినప్పుడు వదులుకోకూడదని ప్రశ్నించాడు. " నాకు 400 పరుగులు చేసే అవకాశం వస్తే.. నేను 400 పరుగులు చేసేవాడిని. ఇలాంటి అవకాశం ఎప్పుడో ఒకసారి మాత్రమే జరుగుతుంది. ముల్డర్ మళ్ళీ ఎప్పుడు ట్రిపుల్ సెంచరీ చేస్తారో తెలియదు. మీకు అవకాశం దొరికినప్పుడు మీరు భయపడకూడదు. రికార్డ్ బ్రియాన్ లారాతోనే ఉండాలని కోరుకుంటున్నానని చెప్పాడు. బహుశా అతను భయాందోళనకు గురై ఉండవచ్చు. ఆ పరిస్థితిలో ఏమి చేయాలో అతనికి తెలియలేదు. నేను చెప్పినట్లుగా, అతను భయపడ్డాడు. రికార్డ్ బ్రేక్ చేయకుండా తప్పు చేశాడు". అని గేల్ చెప్పుకొచ్చాడు.

ఈ మ్యాచ్ లో సౌతాఫ్రికా కెప్టెన్ ముల్డర్ కావడం విశేషం. కెప్టెన్ గా ముల్డర్ జట్టు విజయం తీసుకున్న ఈ నిర్ణయం అందరి మనసులను గెలుచుకుంది. లంచ్ తర్వాత 5-10 ఓవర్లు సౌతాఫ్రికా బ్యాటింగ్ చేసినా లారా రికార్డ్ ను ముల్డర్ బ్రేక్ చేసేవాడు. అయితే 34 పరుగుల దూరంలో ప్రపంచ రికార్డ్ ఉన్నప్పటికీ తాను నిస్వార్థంగా జట్టు కోసం ఇన్నింగ్స్ ను డిక్లేర్ చేశాడు. దీంతో 367 పరుగులతో ముల్డర్ నాటౌట్ గా తన ఇన్నింగ్స్ ను ముగించాడు. దీంతో లారా రికార్డ్ పదిలంగా మిగిలింది. ఈ మ్యాచ్ లో ఓవరాల్ గా ముల్డర్ 334 బంతుల్లో 44 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. ఈ నిర్ణయంపై కొంతమంది ప్రశంసించినా మరికొందరు నిరాశకు గురయ్యారు.

# కళ్లు చెదిరే రేంజ్‌కు పెరిగిన IPL బ్రాండ్ వాల్యూ..
# ముంబై, చెన్నైని వెనక్కి నెట్టి టాప్ ప్లేస్‌కు ఆర్సీబీ





**హైదరాబాద్ పెన్ పవర్:** క్యాచ్ రిచ్ లీగ్ ఐపీఎల్?కు ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్ ఉంటారు. క్రికెట్ ఆడే దేశాల్లో ఐపీఎల్ అంటే తెలియని వారు ఉండరంటే అతిశయోక్తి కాదు. ఇంత క్రేజ్ ఉన్న ఐపీఎల్ విలువ రోజురోజుకు మరింత పెరుగుతోంది. ఈ విషయాన్ని గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ హౌలిహాన్ వెల్లడించింది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ హౌలిహాన్ లోకే తాజా నివేదిక ప్రకారం.. ఈ ఏడాది ఐపీఎల్ వ్యాపార విలువ 12.9 శాతం పెరిగి 18.5 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ వాల్యూ 13.8% పెరిగి 3.9 బిలియన్ డాలర్లకు చేరుకుందని నివేదిక పేర్కొంది. My11circle, Angel One, RuPay, CEAT%Â£"- నాలుగు అసోసియేట్ స్పాన్సర్ స్లాట్‌లను విక్రయించడం బీసీసీఐ రూ.1,485 కోట్లు ఆర్జించిందని బ్యాంక్ హౌలిహాన్ వెల్లడించింది. టాటా గ్రూప్‌తో ఐపీఎల్ టైటిల్-స్పాన్సర్‌షిప్ హక్కులను 2028 వరకు రూ. 2,500 కోట్లకు ఒప్పందం చేసుకుంది.ఇక, ఐపీఎల్ ఫ్రాంచైజీల విషయానికొస్తే 2025 టోర్నీ విజేత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (RCB) 269 మిలియన్ డాలర్ల బ్రాండ్ వాల్యూతో అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. -ఆర్సీబీ బ్రాండ్ వాల్యూ గత సంవత్సరం 227 మిలియన్ డాలర్ల ఉంది. రెండవ స్థానంలో టోర్నీలో అత్యధిక టైటిల్స్ గెలిచిన ముంబై ఇండియన్స్ నిలిచింది. 2025లో ముంబై బ్రాండ్ విలువ 242 మిలియన్లకు పెరగగా.. 2024లో 204 మిలియన్లు ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ 235 మిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో మూడవ స్థానానికి పరిమితమైంది. 2025 ఐపీఎల్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ బ్రాండ్ విలువ ఈ ఏడాది గణనీయంగా పెరిగింది. 2024 కంటే పంజాబ్ బ్రాండ్ విలువ 39.6% పెరిగింది. వీక్షకుల సంఖ్య విషయానికి వస్తే IPL 2025 ఫైనల్‌ను జియో హాట్‌స్టార్‌లో 67.8 కోట్లకు పైగా వీక్షించారు. -ఇది 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్-పాకిస్తాన్ మ్యాచ్ కంటే ఎక్కువ వ్యూయర్ షిప్.

# నాలుగేళ్ల తర్వాత ప్లేయింగ్ 11లో ఆర్చర్.. లార్డ్స్ టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు ప్రకటన





**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియాతో లార్డ్స్ వేదికగా జరగబోయే మూడో టెస్టుకు ఇంగ్లాండ్ తమ ప్లేయింగ్ ఎలెవన్‌ను అధికారికంగా ప్రకటించింది. గురువారం (జూలై 10) ప్రారంభం కానున్న ఈ మ్యాచ్ కు ఒక రోజు ముందు ఇంగ్లాండ్ తమ తుది జట్టును వెల్లడించింది. రెండో టెస్టులో ఇంగ్లాండ్ తో బరిలోకి దిగిన జట్టులో ఒక మార్పు చేసింది. ఫాస్ట్ బౌలర్ జోష్ టంగ్ స్థానంలో ఆర్చర్ కు ఇంగ్లాండ్ తుది జట్టులో చోటు కల్పించింది. దీంతో నాలుగేళ్ల తర్వాత ఆర్చర్ టెస్ట్ క్రికెట్ లోకి అడుగుపెట్టబోతున్నాడు. బుధవారం (జూలై 9) ఇంగ్లాండ్ క్రికెట్ బోర్డు ప్రకటించిన ప్లేయింగ్ 11 లో 5 గురు బ్యాటర్లు.. ఒక వికెట్ కీపర్.. ఒక ఆల్ రౌండర్.. ముగ్గురు స్పెషలిస్ట్ సీమర్లు ఉన్నారు. ఇంగ్లాండ్ బ్యాటింగ్ ఆర్డర్ విషయానికి వస్తే ఓపెనర్లుగా బెన్ డకెట్, జాక్ క్రాలీ ఆడనున్నారు. మూడో స్థానంలో పోప్ బ్యాటింగ్ చేస్తాడు. సీనియర్ బ్యాటర్ జో రూట్, యువ సంచలనం హ్యారీ బ్రూక్ వరుసగా నాలుగు, ఐదు స్థానాల్లో బ్యాటింగ్ కు వస్తారు. కెప్టెన్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్ ఆరో స్థానంలో బరిలోకి దిగనున్నాడు. సూపర్ ఫామ్ లో ఉన్న వికెట్ కీపర్ బ్యాటర్ జెమీ స్మిత్ ఏడో స్థానంలో ఆడతాడు. సీనియర్ బౌలర్ క్రిస్ వోక్స్, ఆర్చర్,బ్రైడాన్ కార్సే ఫాస్ట్ బౌలింగ్ బాధ్యతలు పంచుకుంటారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ గా షోయబ్ బషీర్ కు తుది జట్టులో స్థానం దక్కింది. యువ బ్యాటర్ బెథెల్‌తో పాటు, సామ్ కుక్, జామీ ఓవర్టన్ లకు రెండో టెస్టులోనూ బెంచ్ కు పరిమితమయ్యారు. గస్ అట్కిన్సన్ ఇంకా గాయం నుంచి కోలుకోలేదు. నాలుగో టెస్ట్ సమయానికి పూర్తి ఫిట్ నెస్ సాధించే అవకాశాలు ఉన్నాయి.

**నాలుగేళ్ళ తర్వాత ఆర్చర్ రీ ఎంట్రీ..**

ఆర్చర్ తన చివరి టెస్ట్ మ్యాచ్ ను 2021 ఫిబ్రవరిలో ఆడాడు. ఆ తర్వాత మోచేయికి శస్త్రచికిత్స చేపించుకొని సుదీర్ఘ ఫార్మాట్ కు దూరమయ్యాడు. ఈ క్రమంలో 2023 లో జరిగిన యాషెస్ తో భారత్ వేదికగా జరిగిన వన్డే వరల్డ్ కప్ కు దూరమయ్యాడు. జూలై 2న ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్‌తో ఇంగ్లాండ్ రెండో టెస్ట్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ లో ఆర్చర్ బరిలోకి దిగడం ఖాయంగా కనిపిస్తుంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ జట్టులో అనుభవం లేని ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. ఆర్చర్ జట్టులోకి వస్తే ఇంగ్లాండ్ బౌలింగ్ సమస్యలు తీరినట్టే.

# వ్యాయామం లేకుండానే వెయిట్ తగ్గిన నటి!



జెనీలియా డిసౌజా తన సాంప్రదాయ ర్యాంప్ ప్రదర్శనతో తల తిప్పింది

సెలబ్రిటీలు ఫిట్ నెస్ విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉంటారు. ఫిట్ నెస్...రూపాన్ని కోల్పోతే సినిమాలతో మెప్పించే పరిస్థితి ఉండదు. ఈ విషయంలో సెలబ్రిటీలంతా జాగ్రత్తగా మరొకరు ఉండరన్నది అతి శయోక్తి కాదు. ఇలా ఎంత చేసినా ఒక్కోసారి అనుకోని సమస్యలు ఎదురవుతుంటాయి. అయినా ఆ పరిస్థి తుల్లోకి పూర్తి గా వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటారు. మహమ్మారి క్యాన్సర్ నే జయించిన సెలబ్రి టీలు ఎంతో మంది. ఈ విషయంలో సెలబ్రిటీలు ఎంతో మందికి ఇన్ స్పిరేషన్ అని చెప్పాలి.

ఈ నేపథ్యంలో మహమ్మారి నుంచి బయడ పడిన సెలబ్రిటీలు క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు కూడా చేస్తుంటారు. ఎన్ జీవోలతో కలసి సమాజంలో తమ వంతు బాధ్యతగా పని చేస్తుంటారు. తాజాగా విద్యా బాలన్ కూడా అధిక బరువుతో తానెంత బాధపడిందన్న విషయాన్ని రివీల్ చేసింది. అది బరువు కాదు.. అధిక వాపు తో తీవ్రమైన అనారోగ్య బారి నుంచి తానెలా బయడ పడిందన్నది నలుగురుకి షేర్ చేసింది. కెరీర్ ఆరంభం నుంచే అధిక బరువుతో ఉండేదాన్ని. ఈ క్రమంలో చాలా విమర్శలు ఎదుర్కున్నా. సన్న బటడానికి ఎన్నో ప్రయత్నాలు చేసా. శరీరంలో కొవ్వు పేరుకుపోయిందని చేయాల్సినవన్నీ చేసా. కానీ ఏం లాభం లేదు. కానీ జిమ్ కు వెళ్లడం మానేసిన తర్వాత బరువు తగ్గాను. నా శరీరంలో ఉంది బరువు కాదు. వాపు అని గుర్తించా. దీనికి శాశ్వత పరిష్కారం కోసం ఈ ఏడాది మొదట్లో చెన్నైకి చెందిన %-%అముర' అనే న్యూట్రిషనల్ గ్రూప్‌ను సంప్రదించాను. తను శరీరంలో పేరుకుపోయింది కొవ్వు కాదని, అది కేవలం ఇన్ఫ్లమేషన్( అంటే శరీరంలో ఉండే ఒకరకమైన వాపు) అని తెలిపారు.వారు నాకోసం ఇన్ఫ్లమేషన్‌ను తొలగించే ప్రత్యేకమైన డైట్‌ను సూచిం చారు. అది నాకు మంచి ఫలితా న్నిచ్చింది. చాలా వరకూ బరువు తగ్గిపోయాను. అధిక భారం శరీరానికి చాలా అసౌకర్యానికి గురి చేస్తుంది. ఇప్పుడు ఎంతో విశాలంగా అనిపిస్తుంది. స్నేహితులంతా స్లిమ్ గా ఉన్నావ్ అంటున్నారు. శరీరమంతా ఎంతో తేలికగా ఉంది. కానీ ఆ డైట్ మొదలు పెట్టిన తర్వాత ఎలాంటి వ్యాయామాలు చేయకూడదు అనే కండీషన్ మర్చిపోకూడదు. ఆ డైట్ కి-వ్యాయామానికి సెట్ కాదు. దీంతో జిమ్ మానేసి ఇంట్లో తింటూనే బరువు తగ్గాను%-% అని తెలిపింది.



ఎరుపు రంగులో అదితి బుధతోకి స్టైసీ స్టిల్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com